నవశక్తి

Vol. 2, no. 4

(Jan. 4, 1939)

బెజవాడ, 1939

Navaśakti

Vol. 2, no. 4

(Jan. 4, 1939)

Bejavāḍa, 1939

Record no. 682

కాంగ్రెసులో కమ్యూనిష్టులుండరాదా?

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

సంపుటం 2 } బుధవారం 4-1-39 బెజవాడ {సంచిక 4



రాజాజీ, జమీందారీ కమిటీ రిపోర్టు తీవ్రంగా వుందంటాడే గాని, రైతులను మాడ్చే జమీందారీ విధానంలోని క్రౌర్యాన్ని గుర్తించడు.

పార్టీ కార్యదర్శి నామినేషన్ రద్దు.

నేను ప్రస్తుతకాంగ్రెసు మహాసభ ప్రతినిధుల ఎన్నికలలో నెల్లూరుజిల్లా కోస్తాకు నియోజక వర్గానికి నామినేషను దాఖలుచేసాను. ఎన్నిక ఉద్యోగి అయిన జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు నేను కమ్యూనిస్టు భావాలను వ్యాప్తిచేస్తున్నాననియు, కమ్యూనిస్టుననియు, నా నామినేషను రోసివేసారు. ప్రస్తుతపు సమయంలో నేను రాజకీయ దమనకాండ కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శిని మాత్రమే సూచించగలను.

నేను ప్రస్తుతము అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యుడను, జిల్లాకాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుడను, ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శిగా వున్నాను.

ఎన్నిక ఉద్యోగి చేసినపై నేను రాష్ట్రకార్యనిర్వాహకసంఘానికి అప్పీలుచేశాను. కమ్యూనిస్టుపార్టీ బాహిరపరచబడిన నిషేధింపబడినదనియు, నేను దానిలో సభ్యుడను గాననియు, అయినా మార్క్సు ఏంగెల్సు, లెనిన్ సూత్రాల నమ్ముతాను. కమ్యూనిస్టు భావాలను వరిగిస్తున్నానని అప్పీలులో తెలియజేసాను.

రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కొందరు నా అప్పీలును కమ్యూనిస్టునను కారణంపై నిరాకరించు అక్కర్లేదని సభలో చెప్పినందున, నానామినేషనే ఉపసంహరించుకోమని కోరారు. ఆటువలెనే నేను నిరాకరించాను. రాష్ట్రసంఘము, నా అప్పీలు కొట్టివేసింది.

నేను అఖిలభారత కార్యనిర్వాహకసంఘానికి, కమ్యూనిస్టుభావాలు గలవారికి కాంగ్రెసులో చోటు లేదనుట కేవలం అప్పీలు చేస్తున్నాను. కమ్యూనిస్టుభావాలు గలవారిని కాంగ్రెసునుండి వెడల గొట్టుట, సామ్రాజ్య వ్యతిరేకశక్తులలో ఐక్యతను కాంగ్రెసు నోర్వలేదనుటయే. ఇది మన జాతీయోద్యమంలో మితవాదులు తీవ్రవాదుల మధ్యఉగ్రస్థాయిని ఏర్పరచుటయే. 1935 ఫెడరల్ స్కీముకు వ్యతిరేకంగాను ప్రజాప్రభుత్వం పై పట్టుకొని సాగించవలసిన పోరాటానికి విఘాతము కల్పించుటయే అని ప్రజలు అంగీకరింతురు.

తాలూకా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సభ్యులందరు కాంగ్రెసుయొక్క నైజంనిజ కార్యక్రమాన్ని యింకా తీవ్రంగా కొనసాగించి, మితవాదులను, అవమానంను కాంగ్రెసునుండి బహిష్కారం చేయుట అనవాశం లేకుండా చెయ్యాలని కోరుచున్నాను.

(సం.) పుచ్చలపల్లి సుందరయ్య.

* * *

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ మీటింగు నోటీసు.

కృష్ణాజిల్లా కాం. సో. పార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశము ది 9—1—1939 వ తేదీ ఉదయం 9 గంటలకు నైజు సంఘ ఆఫీసు బెజవాడలో జరుగును కాన కార్యనిర్వాహక వర్గ సభ్యులందరును రాగోర్తాను.

ఇట్లు

బెజవాడ } వెల్లంకి విశ్వేశ్వరరావు.
1-1-39 } ప్రధాన కార్యదర్శి.
కృ. జి. కాం. సో. పార్టీ.

* * *

గుంటూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి.

గుంటూరుజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యదర్శి గుంటూరులో జనవరి మూడు, ఎనిమిది తారీఖులలో జరుగు జిల్లా సభలలో పార్టీ సభ్యులు యావన్మంది తప్పక హాజరు కావలెను. ఈ సమావేశమును జరుపు నిశ్చిత తేదీ మున్ముందు తెలియజేయబడును. పార్టీ శాఖ లన్నీ జనవరి 12 వ తేదీలోపుగా పార్టీ నివేదికలను జిల్లాపార్టీ ఆఫీసుకు అంపవలెను. జనవరి 1? వ తేదీనజిల్లా పార్టీసభ్యుల ఏర్పాటు మీటింగు జరుగను. సూచించిన కార్యనిర్వాహక వర్గాన్ని యెన్నుకొనడం, జనవరి నెలాఖరున జరుగబోవు రాష్ట్రపార్టీ కాన్ఫరెన్సుకు ప్రతినిధులను యెన్నుకొనడం, కాంగ్రెసు, రైతు, కూలి, విద్యార్థి మొదలగు రంగాలలోని భావి కార్యక్రమమునుగూర్చి, జమీందారీ కెనడాజిల్లా విశదమైన ఆందోళన కార్యక్రమాన్ని నిర్ణయించుట మొదలగునవి యీ సమావేశంయొక్క ముఖ్య ఉద్దేశాలు.

తెనాలి } పోలేపెద్ది నరసింహమూర్తి
23-12-38 } కార్యదర్శి
జిల్లా కాం. సో. పార్టీ.

* * *

తెనాలి తాలూకా సోషలిస్టు పార్టీ సభ్యుల సమావేశము

పై సమావేశము తెనాలి పట్టణ సోషలిస్టు పార్టీ ఆఫీసులో 22-12-38 న మధ్యాహ్నము 2 గం॥లకు ముక్తేవి మాధవరావుగారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది తీర్మానములు చేసెను.

1. పశ్చిమ కృష్ణా కాంగ్రెస్ సంఘము వారికి చేరిన 35 వేల సాధారణ కాంగ్రెస్ సభ్యుల అర్హతను సరియైన కారణములేకనే రాష్ట్ర కాంగ్రెస్ సంఘమువారు తొలగించుట అక్రమమనియు. సామ్రాజ్య వ్యతిరేక శక్తు లన్నియు ఏకమై ఫెడరేషన్‌ను ప్రతిఘటించ వలసిన యీ సమయములో ఇట్టి చర్యలు స్వాతంత్ర్య పోరాటమునకు చేటు నష్టమునియు రాష్ట్ర కాం. సం. వారిని ఈసభవారు హెచ్చరించు చున్నారు.

2. సంస్థానాధిపతుల దౌర్జన్యాలను ఖండిస్తూ సంస్థాన ప్రజాప్రభుత్వములోటి కాంగ్రెస్ సంఘాలలోటి ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచు కొని తద్వారా భారత స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరచవలసినదిగా అఖిలభారత కాంగ్రెస్ సంఘమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

3. (ఎ) ప్రకాశం కమిటీ రిపోర్టును బల పరుచుచూ. ఆం. రా. రైతు సంఘము వారు సూచించిన సూచనలతో వెంటనే చట్టంగావించ వలసినదిగా మద్రాసు మంత్రివర్గము వారిని ఈ సభవారు కోరుచున్నారు.

(బి) యీ రిపోర్టును బలపరచుచూ తాలూకాలో ఆందోళన సాగించుటకు పార్టీ సభ్యు లందరు తీవ్రముగా కృషిచేయవలెను.

(సి) రిపోర్టును బలపరుస్తూ రైతులలో తీవ్ర ఆందోళన సాగించవలసినదిగా గ్రామ కాంగ్రెస్ సంఘాలను సభ్యులుకలిసి పంప వలసినదిగా తా. కాం సంఘంవారిని యీ సభ వారు కోరుచున్నారు.

4. ఆయకట్టులో చేర్చని లోటులు వర్షాధారములను వెంటనే ఆయకట్టులో చేర్చవలసి నదిగా మద్రాసు మంత్రివర్గంవారిని యీ సభ వారు కోరుచున్నారు.

5. గ్రంధాలయాలకు ఇచ్చు గ్రాంటులను తాలూకాలవారీగా గాక జిల్లాలో వాటి సంఖ్యను బట్టిగాని, ఆవిధేయు వరిని బట్టిగాని నిర్ధరించ వలసినదిగా గుంటూరు జిల్లాబోర్డు వారిని ఈ సభవారు కోరుచున్నారు.

6. తాగిళ్లమూడి, బాపట్ల. చినపాలెం లంకల్లలో జరుగుచున్న వెంటనే నెలకు ఇద్దరు "నవశక్తి" పంపాలని పత్రికనుఉంచవలెనని ఎడిటర్ ఈ సభవారు తీర్మానించు చున్నారు.

* * *

కృష్ణాజిల్లా విద్యార్థి సంఘము 23 తారీఖున

పామర్రులో శాస్త్రిగన్తి రాజగోపాలరావుగారి యధ్యక్షతను జరిగిన కార్యవర్గ అర్జెంటు సమావేశమునందు గావించిన తీర్మానములు.

(1) బెజవాడలో డిపెన్షన్లు లేకుండుట కొరకు, ఇతర అర్జెంటు సాధారణ కోర్కెల కొరకూ సమ్మెలుచేసి విజయము గాంచిన. మునిసిపల్ హిందూ హైస్కూల్లోని విద్యార్థులను యీ సమావేశమువారు అభినందించు చున్నారు.

(2) బెజవాడలోని సమ్మెలను పురస్కరించుకొని జిల్లాలోని హెడ్‌మాష్టర్లందరికీ డి. ఇ. ఓ. గారు పంపిన ఇన్సిటిట్యూటు గల సర్క్యులరు మీద యీ సమావేశంవారు తమ తీవ్ర అసంతృప్తిని వెల్లడిస్తున్నారు.

(3) మద్రాసు గవర్నమెంటువారు 782 జి. ఓ. ప్రకారం డిసెప్షన్ల విషయములు హెడ్ మాష్టర్లగార్లకే సర్వాధికారములు యుండు నగా యీమధ్యలో డి. ఇ. ఓ. గారు అనవుసర ముగా జోక్యము కల్పించుకొని పంపిన సర్క్యులరును విద్యార్థులను అ న వు స ర ము గా సర్కులరు గడుంగునట్లు చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు వెంటనే యీ సర్క్యులరును ఉపసంహరించుకొనేటట్లుచేసి విద్యార్థుల యభి వృద్ధికి ఆటంకమైన డిపెన్షన్ల పద్ధతిని లేకుండా చేయకపోతే అనవసరంగా క్లిష్టపరిస్థితులు కల్పించినవారగుదురు. కావున ప్రభుత్వమువారిని యీపద్ధతిని లేకుండా చేయవలసినదిగా యీ సమావేశమువారు కోరుచున్నారు.

(4) సమ్మెలనుగూర్చి యీ సర్క్యులరు మలో నున్న సూచనలు చాల యసహ్యముగా నున్నవి. సమ్మెలువచ్చుటకు గల అధికారులు న్యాయాన్యాయములాలోచించి ముగింపుచేయటాన్ని తీవ్రంగా ప్రయత్నించకుండానే యీవిధంగా సమ్మెలను గురించి తీవ్రంగాభ్రాయడం అసంద ర్భంగాను, అనాలోచితంగాను ఉన్నదని యీ సభవా రభిప్రాయపడుచున్నారు. సమ్మెలు కేవ లం అ సం తృ ప్తి ని వెల్లడించటానికేనని గుర్తించి యుక్తమైనా సౌకర్యాలు గలిగించి సమ్మెలురాకుండా చేయటాన్ని అర్థంటు ఇన్స్పెక్టర్లు పంపి డి. ఇ ఓ. గారు అర్జంటుగా ప్రయత్నించాల్సిందని యీ సమావేశమువారు కోరుచున్నారు.

(5) సర్క్యులరులో లైబ్రరీలవిషయాన్ని గురించి విద్యార్థులకోర్కెను సరిగా అవగాహన చేసుకోకుండా డి. ఇ. ఓ. గా రసంధర్భముగా వ్రాసారు విద్యార్థులు తాము ఫీజు కట్టుటానికి ప్రతిఫలంగా తమతమ యుక్తమైన గ్రంథాలు, పత్రికలూ కోరటం డి. ఇ. ఓ. గారి కాశ్చర్య ముగా నున్నది. హైస్కూల్సులోని లైబ్రరీల పరిస్థితులు చాల అధ్వాన్నంగా వున్నవి. వీటిని సరిచేసి విద్యార్థుల విజ్ఞానాభివృద్ధిని తోడ్పడే టట్లు చేయాలని విద్యార్థులకోర్కె. కాబట్టి డి. ఇ. ఓ. గారు హైస్కూల్సులోని పరిస్థితులు పరిశీలించి విద్యార్థుల కోర్కెలను నెరవేర్చుటా నికి ప్రయత్నించాల్సినదిగా యీసమావేశము వారు కోరుచున్నారు.

(6) డిటెన్షన్ల పద్ధతి విద్యార్థుల యభి వృద్ధికి ఆటంకంగా ఉన్నది. ఈ పద్ధతి మన రాజధానిలోతప్ప యింకెక్కడాలేదు. కాబట్టి మన రాష్ట్రంలోకూడా లేకుండా చేయుటానికి రాష్ట్ర కాంగ్రెసువారిని కోరుచున్నారు.

(7) ఆంధ్ర యూనివర్సిటీ వారు విద్యా ర్థుల క్రమ శిక్షణనుగురించి చేసిన నిబంధనలు పౌరసత్వహక్కులను భంగకరం, కాన ఆ నిబంధనలు వారి అభివృద్ధికి, సామాన్య పౌర సత్వహక్కులను భంగకరం, కాన ఆ నిబంధ నలు లిరిగి ఆలోచించి రద్దుచేయవలసినదిగా యీ సమావేశంవారు సెనేటువారిని, ప్రభుత్వం కోరుచున్నారు. ఈ రెస్ట్రిక్షన్లు రద్దుపరచేటం మన ఆందోళన చేయాల్సినదిగా. జిల్లాలోని అన్నివిద్యార్థి సంఘములవారిని హెచ్చరించుచు యీ సమావేశంవారు తీర్మానించుచున్నారు. ఆందోళన విద్యార్థిసంఘాలద్వారాను, పౌరుల సభలద్వారాను, స్థానిక కాంగ్రెసు సంఘాల ద్వారాను తీవ్రంగా జరిపించవలసిందని యీ సమావేశమువారు కోరుచు, ఆ మా విద్యార్థి సంఘాలను హెచ్చరించుచున్నారు.

(8) డిటెన్షన్లపద్ధతినివ్యతిరేకించేటందుకు జిల్లావిద్యార్థులందరు సభ్యులుగాని జిల్లాసంఘం వారి కార్యక్రమం ప్రకారంచేస్తూ అందు వల్ల వచ్చే అధికార ప్రయోగ చర్యలను తీవ్ర ముగా ప్రతిఘటించడానికి కూడా సంసిద్ధంగా ఉండాల్సి యీ సమావేశంవారు విద్యార్థి సోద రుల నడిగిరి కోరుచున్నారు.

ఇట్లు.
పి. సత్యనారాయణ,
సెక్రటరీ, కృష్ణాజిల్లా విద్యార్థిసంఘం.

* * *

విద్యార్థి సమితి సభ.

వెంకటగిరి నుండి వి. రామనాథం గారిట్లు వ్రాయుచున్నారు.

ది 28-12-38 తేదీ ఉదయం 9-30 గంట లకు వి. రాధాకృష్ణయ్య బి. ఏ. గారి అధ్యక్ష తను విద్యార్థి సమితి మహాసభ నాటకశాలలో సమావేశమయింది. అధ్యక్షులు విద్యార్థి సం ఘాల ఆవశ్యకతను గురించియు, అఖిలభారత విద్యార్థి ఫెడరేషను గురించియు ఉపన్యసించిరి. కాంమ్రేడ్ ఇ. జాన్, టి. ఈశ్వరదాసు, వి. సుబ్రహ్మణ్యంగార్లు విద్యార్థి సంఘాల లాభాలను గురించి చెప్పి విద్యార్థులందరూ సమితిలో సభ్యులుగా చేరాలని ఉపన్యసించారు. పిదప అధ్యక్షులకు వందనాలతో సభ ముగిసింది.

* * *

తాలూకా కాంగ్రెసు సంఘం చింతలపూడి.

కార్యనిర్వాహక వర్గ సమావేశము.

ది 7-1-39 తేదీ శనివారం ఉదయం గం॥ 8 లకు తాలూకా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సమావేశము ధర్మాజీగూడెమున కో-ఆప రేటివు యూనియన్ కార్యాలయమందు జరు గును. కార్యనిర్వాహక సభ్యులెల్లరు తప్పక రా గోరెదను.

చర్చ నీయాంశములు.

1. ఎస్టేటు లాండు రివిన్యూ చట్టము అమలులోకి వచ్చేవరకు, ప్రకాశంగారి రిపో ర్టును బలపరచుటకు చేయవలసిన ఏర్పాటులను గూర్చి.

2. జమా ఖర్చులు.

3. పంచాయితీ బోర్డులలో గ్రామ కాంగ్రెస్ సంఘములు పాల్గొనుటనుగూర్చి ఇతర విషయ ములు.

ఇట్లు.
పులిపాటి శ్రీరాములు,
చింతలపూడి, } అధ్యక్షుడు.
31—12—38. } తాలూకా కాంగ్రెస్‌సంఘం.

గమనించండి

మనరాజకీయాలు

యుద్ధానికి సన్నాహం.

భారత సైనిక రక్షణను గురించి సలహాలిచ్చుటకు బ్రిటీషు ప్రభుత్వంచే నియమింపబడిన చాట్‌ఫీల్డు కమిటీ వారు, డిఫెన్సు డిపార్టుమెంటులో ఒక భారతీయ ఉద్యోగిని నియమింపాలనీ; 30 కోట్ల రూపాయలు అప్పు తెచ్చి జబ్బల్‌పురంలోని ఆయుధ ఫ్యాక్టరీని వృద్ధి చేయాలనీ; సమీప ప్రాచ్య దేశాలలో బ్రిటీషు సైన్యాలను ఎక్కువ చేయాలనీ; సైన్యంలో ఇంకొక భారత విమాన దళాన్ని ఏర్పాటు చేయాలనీ సూచించినట్లు తెలుస్తోంది. అంటే, రాబోయే ప్రపంచ సంగ్రామంలో ఇండియాను తన సామ్రాజ్యంలో భద్రంగా వుంచుకోడానికి ప్రభుత్వం సర్వ సన్నాహాలూ చేస్తున్నదన్న మాట. చాట్‌ఫీల్డు కమిటీవారి సిఫార్సుల్ని కాంగ్రెసు నాయకులు దృష్టిలో ఉంచుకోవాలి.

కాన్ఫరెన్సుల వారం

ఇంకొక వైపు, భారత జాతీయ విద్రోహులు బ్రిటీషు సామ్రాజ్య వాదులకు తోడ్పడటానికి ఏవిధంగా పోటీ పడుతున్నారో యీ వారం జరిగిన అఖిల భారత కాన్ఫరెన్సుల చర్యలు గమనిస్తే స్పష్టం అవుతుంది.

పాట్నాలో సమావేశమైన ముస్లిమ్‌లీగ్ కాంగ్రెసుపై అక్కసు వెడల గ్రక్కుతూంది. ఈ నాయకుల మహాభిమానం పాలస్టయినులో అరబ్బు సోదరుల స్వాతంత్ర్య పోరాటాన్ని అగ్నిగోళాలతో అణచివేస్తున్న బ్రిటిషు సామ్రాజ్యంపై అంతగా లంఘించుటలేదు. భారత దేశములో ప్రజాసామాన్య మందరియొక్క (అందు ముస్లిములూ వున్నారు) దుస్థితికి కారణమైన బ్రిటనును ద్వేషించదు. స్వదేశ సంస్థానాలలో కాంగ్రెసు జోక్యం కలుగజేసికొనపోవుట రాజనీతి కాదని సోషలిస్టులంటూంటే, హైదరాబాదులో కాంగ్రెసువారు జోక్యం కల్గించుకోవడం ఇస్లాం ప్రభుత్వానికి వ్యతిరేకమనీ, సంస్థానాలలో ముస్లిముల రక్షణకై తాము సంసిద్ధులమనీ ముస్లిమ్‌లీగ్ తీర్మానించింది. ఫెడరల్ శాసన సభలలో హిందూమెజారిటీ సంపాదించడానికి సంస్థాన ప్రజా ఉద్యమాన్ని కాంగ్రెసు రెచ్చగొట్టుతూందట! మరొక తీర్మానం ఫెడరేషనుకు వ్యతిరేకంగా చేసినా, అవసరమైన మార్పులు సూచించడానికి జిన్నాకు అధికారం యిచ్చారు. కాని, ఫెడరేషనును అమలుపెట్టడానికి లీగ్ సిద్ధమవుతుందని పై జాతీయప్రతికూలదృక్పథము రుజువు చేస్తోంది.

ఇక నాగపూర్‌లో సావర్కారు అధ్యక్షతను సమావేశమయిన హిందూ మహాసభ ఇంకో అడుగు ముందుకు వేసింది. బహిరంగంగా ఫెడరేషను అంగీకరించాలంటూంది. కాంగ్రెసు హిందూ సంస్థానాలలో ఆందోళన సాగించుతోందని ఆక్షేపించుతూంది. తానేమో హైదరాబాదు ఉద్యమాన్ని స్వయంగా ప్రోత్సహించుతూంది. హిందూ మహాసభకు హిందూ రాజులపై ముద్దు. ముస్లిమ్ లీగ్‌కు మహమ్మదీయ నవాబు లున్న సంస్థాన ప్రభుత్వాలపై ఆప్యాయత. రెంటికీ ఆ యా సంస్థానాలలోని ప్రజాసామాన్యం, హిందువు లయినా, ముస్లిములైనా సరే, పౌరులుగా అనుభవించే కష్టాలను గురించి లక్ష్యమే లేదు. బ్రిటీషు ప్రభుత్వం భారత ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా అంటగట్ట జూస్తున్న ఫెడరేషన్ కౌగలించుకోడానికి యీవిధంగా పోటీపడుతున్నారు. హిందూ ముస్లిము ప్రజల కష్టనివారణ ఈ మత సంస్థల ఆశయం గాదు. సామ్రాజ్యవాదాన్ని సేవించుటే అంతరంగిక ఆశయం. దాన్ని నెరవేర్చడానికే ప్రజలలోని మూఢమతనమ్మకాలను రెచ్చగొట్టుతారు. అవసరమైనప్పుడు పంజాబు ప్రభుత్వంలో సర్. సికందర్, రాజా నరేంద్రనాధ్‌ల వలె బ్రిటిషుసామ్రాజ్య వాదులకు కలసి జంటగా జోహారు లిస్తారు. రానున్న యుద్ధంలో బ్రిటన్‌కు సాయపడటానికే, ఫెడరేషను అమలు జరుపడానికే హిందూ, ముస్లిమ్ నాయకుల ఈ మతివెడలిన ఉద్రేకోపన్యాసాలు! కాంగ్రెసుమంత్రులు అధికారంలో ఉన్న యు. పి., సి. పి. బీహార్ రాష్ట్రాలలో మహమ్మదీయులకు తీరని అపకారం జరుగుతూన్నదట! తన్నివారణార్థము ప్రత్యక్షపోరాటానికికూడా ముస్లిమ్‌లీగ్ సిద్ధం అవుతుందట!

క్రిస్టియన్ల మహాసభ.

అఖిల భారత క్రిష్టియన్ల మహాసభ మద్రాసులో డా॥ హెచ్. సి. ముఖర్జీ గారి అధ్యక్షతను సమావేశమయి కాంగ్రెసు పరిపాలనను కొనియాడినది. కాంగ్రెసులోని అతివాదకక్ష కమ్యూనిజంవైపు మ్రొగ్గుతూందని నిరసించింది. క్రిష్టియన్లు కాంగ్రెసులో చేరాలనీ ఫెడరేషను అంగీకరించి బ్రిటనుతో చేతులు కలపాలని తీర్మానించింది.

కాంగ్రెసుకు నేడు వున్న ప్రతిష్ట బ్రిటిషు ప్రభుత్వముతో స్వరాజ్యం కొరకు పోరాడుటవల్ల వచ్చింది. కాని క్రిష్టియన్ మహాసభ ఇచ్చిన పొగడ్త సామ్రాజ్య ప్రభుత్వాన్ని కొనసాగించినందుకు. కొనసాగించుటకు. ఇట్టి పొగడ్తలకు కాంగ్రెసు ఎంత దూరముగా వుంటే అంత యెక్కువ ప్రతిష్ట వస్తుంది.

లిబరల్ మహాసభ.

బొంబాయిలో వి. యస్. సప్రూ గారి అధ్యక్షతను నేషనల్ లిబరల్ ఫెడరేషను సమావేశమైంది. ఫెడరల్ రాజ్యాంగవిధానంలో ఉన్న లోట్లు చూపారు. మార్పులు కావాలన్నారు. కాని ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా వ్యతిరేకించడానికి కార్యక్రమం వేయకపోగా అట్టి ప్రయత్నాలనే నిరసించుతూ తీర్మానించారు.

ఒకసంస్థ గౌరవం, దానిఆశయాలు, అదికోరే హక్కులపై ఆధారపడి వుంటుంది. మితవాదులు ఏమి వరాలు కోరినా, ఇచ్చువారి దాక్షిణ్యంపై భారం వేయుటే గాని, అవి సంపాదించడానికి ప్రత్యక్ష కార్యక్రమమేమీ ఇవ్వలేకపోవుట వల్ల, లిబరల్ పార్టీ భారత రాజకీయాల్లో స్థానమే గోల్పోయింది. లిబరల్ మహా సభ వారు ప్రత్యక్ష కార్యాచరణను నిరసించుట ఫెడరల్‌రాజ్యాంగాన్ని అమలువరచడానికేనని ప్రజలంతా గుర్తించాలి.

జస్టిస్‌పార్టీ మహాసభ.

మద్రాసులో సమావేశమయిన జస్టిస్ (బ్రాహ్మణేతర) మహాసభ కాంగ్రెసు మంత్రివర్గం, హిందీనిర్బంధము, వీటిని ఖండిస్తూ బ్రాహ్మణద్వేషం వెడలగ్రక్కుటతోపాటు తీర్మానించింది. విచిత్ర మేమిటంటే ఈ సభ కొన్ని అతివాద తీర్మానాలుకూడా చేసింది. ఈ పార్టీ ఆశయమైన డొమినియన్ స్టేటస్‌ను వదలి, స్వాతంత్ర్యమని చెప్పింది. బొంబాయి కార్మికతగాదాలచట్టాన్ని నిరసించింది, భూమిశిస్తు మూడవ వంతు తగ్గాలని తీర్మానించింది.

కాని యివి జూచి ఎవరూ దగాపడరు. ఈ పార్టీ పరిపాలన సాగించిన 17 యేళ్ళలో కూలీలకు, రైతులకు చేసిన మేలు ఏదీ లేదు. ఇప్పుడు పరిపాలనలో వున్న కాంగ్రెసుపైగల ద్వేషములో కొన్ని ఘాటయిన తీర్మానాలు చేసిందే కాని అసలు హృదయ పరివర్తనవల్ల కాదు. ఏమంటే రైతుల మేలుకోరు పీరు జమీన్ రైతుల సమస్యను పరిష్కరింప నెంచిన ప్రకాశం కమిటీ నివేదికను నిరసించింది! జస్టిస్ జమీందారుల మీద గల ద్వేషములో యీరిపోర్టు ప్రకటించబడిందని అభిప్రాయమిచ్చింది. కాని జమీందారుల హితముగోరే పార్టీ, సంపూర్ణ స్వాతంత్ర్యం కోరడం హుళక్కి. రైతులు, కూలీల క్షేమం ఆశించడం కుట్ర. వీరి దారికి తే సామ్రాజ్యవాదుల సేవించుటే దాని ఎదురుబొదుగు లేని గమ్యస్థానం.

బోసు కార్యక్రమం

ఇన్ని జాతీయ వ్యతిరేక శక్తులకు సమాధానంగా, కాంగ్రెసు అధ్యక్షుడు 1935 ఫెడరేషనుకు వ్యతిరేక కార్యక్రమాన్ని త్రిపురా కాంగ్రెసు ముందు పెట్టబోతున్నాడు. ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని నిరాకరించుతూ సంపూర్ణ స్వాతంత్ర్యం ఒకనిర్ణీతకాలంలో ఇవ్వాలనీ, లేనిచో శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా తన లక్ష్యం పొందుతుందని బ్రిటనుకు త్రిపురా కాంగ్రెసులో హెచ్చరిక చేస్తూ తీర్మానాన్ని ప్రతిపాదిస్తాడట. రాష్ట్రాలలోను, కేంద్రప్రభుత్వంలో అధికారం ప్రజలకు లభించాలి, సైన్యంపైనా, విదేశ వ్యవహారాలు, సివిల్ సర్వీసులపైన పెత్తనం ప్రజలచే ఎన్నుకోబడిన శాసన సభ హస్తగతం చేయాలి. అంతర్జాతీయ రంగములో బ్రిటను చిక్కులలో మునిగి వున్న యిపుడే కాంగ్రెస్ స్వాతంత్ర్యపోరాట నినాదం యివ్వాలి. ఇదే త్రిపురాకు బోసు సూచించు కార్యక్రమం.

పోరాటంలో తమకు అపజయం కలుగుతుందని స్థిరమైనప్పుడే గాని సామ్రాజ్యవాదులు యీ కోర్కెలు యివ్వరు. అంటే, పోరాటానికి మనం సిద్ధపడాలి. ఇదివరకు మనం అవలంబించిన సత్యాగ్రహ విధానముతోనే మనకు జయం సిద్ధించదు. అఖిల భారత కార్మికుల రాజకీయ జనరల్ స్ట్రయికు, రయితు లందరిచేత పన్నుల నిరాకరణం, పై కార్యక్రమానికి జోడుచేస్తేనే, జయం సాధ్యమవుతుంది. అందుకొరకు నేటినుండి తమకనీసహక్కుల కొరకు కార్మిక కర్షకులు సాగించుతున్న స్థానిక పోరాటాలకు కాంగ్రెసు సంపూర్ణ సహకార, సహాయాలు చెయ్యాలి.

4—1—39 బుధవారం

కాంగ్రెసులో కమ్యూనిస్టులుండ రాదా?

కమ్యూనిజం! కమ్యూనిజం!! కమ్యూనిజం!!! నేడు మన రాజకీయ రంగం మీద మాట మాటికీ ప్రతిధ్వనిస్తూన్న శబ్దం యిదే. గడ్డ కట్టిన సామ్రాజ్య వాదులు మొదలుకొని అరితేరిన గాంధీ వాదుల వరకూ కమ్యూనిజం అంటే ఒక పెనుభూతం అని ప్రచారం చేస్తున్నారు. అసలు దీని అర్థం ఏమిటో, కమ్యూనిస్టుల కార్యక్రమం ఏమిటో, ప్రజల్లో స్వేచ్ఛగా తెలియజెప్పడానికి వీల్లేకుండా కమ్యూనిస్టు పార్టీని బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. కాంగ్రెసు ప్రభుత్వాలు, యీ పార్టీపై నిషేధాన్ని యితర సంస్థలతోబాటు తొలగింపుటకు కెట్టి ప్రయత్నం చేయక పోగా, మన మదరాసురాష్ట్రంలో మాదిరి, కమ్యూనిస్టుపార్టీపై దుష్ప్రచారంకూడా ప్రారంభించారు.

ఇండియాలో బ్రిటిష్‌వారి పెత్తనానికి ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ సూదకత్తి వంటిదని గ్రహించే, ఆ పార్టీని ప్రభుత్వం నిషేధించింది. పర ప్రభుత్వం ఉండగా కమ్యూనిస్టు సమాజాన్ని స్థాపించడం అసాధ్యం. కనుక, మొదట దేశంలో నుంచి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పోవాలి అని కోరుతారు కమ్యూనిస్టులు. అందుకై జాతీయ పోరాటంలో తీవ్రంగా పాల్గొంటారు. రైతుల్లో రైతులూ—కూలీలలో కూలీలు, అయి, వారి నిత్య పోరాటాలలో పాల్గొంటూ, జాతీయోద్యమంలోకి వారిని తీసుకు వస్తారు. ఎప్పుడైతే ప్రజాసామాన్యంలో కమ్యూనిస్టుల పలుకుబడి వృద్ధి చెంది, జాతీయోద్యమము వారు సూచించు పద్ధతులపై నడుస్తుందో అప్పుడే బ్రిటిష్ ప్రభుత్వం అస్తమిస్తుందని తెలుసు ప్రభుత్వానికి. కనుకనే, కలకత్తాలో యీ మధ్య సమావేశమైన ఎసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు మహాసభలో హార్ట్మన్ అనే యూరపియన్ సభ్యుడు ఉపన్యసిస్తూ, దేశంలో నానాటికి వ్యాపించి పోతూన్న "పాడు" కమ్యూనిస్టు ప్రచారాన్ని అణచవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఆవిధంగా తీర్మానం కూడా ఒకటి ఆమోదించబడింది. యూరపియన్ల చేతులలో కీలుబొమ్మగా ఉన్న బెంగాల్ ప్రభుత్వం, తన పరిపాలనా నివేదికలో రాజకీయ ఖయిదీల విడుదల ఉద్యమము సహితం కమ్యూనిస్టులదేనని ప్రకటించింది.

విదేశ పరిపాలకుల కుడి భుజంగా ఉన్న సంస్థానాధీశ్వరులు, జమీందార్లు, ముస్లింలీగ్—సహజంగా కమ్యూనిజం యెడల విరోధ భావాన్ని కలిగియున్నారు. కమలాదేవి చటోపాధ్యాయ ఆ మధ్య తిరువాన్కూరు సంస్థానం వెళ్ళినప్పుడు, "ఆమె కమ్యూనిస్టు కాబట్టి తిరువాన్కూరు సరిహద్దులు దాటి రాకూడద"ని నిషేధాజ్ఞ యిచ్చారు తిరువాన్కూరు ప్రభుత్వం. కాంగ్రెసు సంస్థ కమ్యూనిజం వైపుకి దారి తీస్తోందని ఒగ్గోలు పెట్టారు జమీందార్లు అఖిల భారత జమీందార్ల సభలో. సోషలిస్టులు, కమ్యూనిస్టులు నాస్తికులు కాబట్టి ముస్లిం ప్రజలెవరూ వారి మాటలు వినవద్దని జిన్నా (ముస్లింలీగ్ నాయకుడు) హెచ్చరించాడు.

బ్రిటిష్ సామ్రాజ్య వాదులు ఇండియాలో పెత్తనం వహించి యుండడమువల్ల స్వదేశీ పరిశ్రమలు, స్వదేశీ వ్యాపారము వృద్ధి చెందవు. కనుకనే దేశీయ పెట్టుబడిదారులూ, వ్యాపారస్థులూ విదేశ ప్రభుత్వానికి ఎదురుగా నిలబడి పోరాటం సాగిస్తున్నారు. కాని, యీ పోరాటములో తమ అధికారానికే భంగం కలిగేటట్లు ప్రజాశక్తులు అంతకంతకు విజృంభిస్తే, వాటిని అణచడానికి పూనుకుంటారు. కాన్పూరు మిల్లులలో సమ్మె జరిగే రోజుల్లో, కార్మికోద్యమానికి నాయకత్వం వహిస్తూన్న కమ్యూనిస్టుల్ని నిర్బంధ శాసనాలతో అణచివేయవలసిందని కాంగ్రెసు మంత్రులపై ఒత్తిడి తీసుకొచ్చారు. బొంబాయి రాజధానిలో కార్మికుల మధ్య కమ్యూనిస్టులకున్న పలుకుబడిని ధ్వంసము చేయడానికి, కార్మికోద్యమాన్ని విప్లవ పంథా నుంచి తప్పించడానికి, బొంబాయి మిల్లు యజమానులు కాంగ్రెసు మంత్రులపై జయప్రదమైన ఒత్తిడి తీసుకువచ్చి, కార్మికుల సమ్మె హక్కుకు భంగము కలిగించే ట్రేడ్ డిస్ప్యూట్సు బిల్లును తెప్పించ గలిగారు. దేశీయ పెట్టుబడిదారులకు చట్ట సమ్మతమైన పద్ధతులతో, అప్పుడప్పుడు, కొద్ది కొద్దిగా, సంస్కరణలు సంపాదించాలని అభిలషించే లిబరల్ పార్టీ నాయకులుకూడా తీవ్రమైన కమ్యూనిస్టు ప్రతికూల ప్రచారము సాగిస్తున్నారు. బొంబాయిలో జరిగిన అ॥ భా॥ లిబరల్ పార్టీ మహాసభలో చెమన్లాల్ సెతల్వాడ్ ఉపన్యసిస్తూ, నానాటికి విజృంభిస్తూన్న కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచవలసినదని రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించాడు. కాంగ్రెసు నాయకత్వముతో స్నేహభావము కలిగియుండాలని తీర్మానించిన అ॥ భా॥ క్రైస్తవ మహాసభ అధ్యక్షుడైన డాక్టరు ముఖర్జీగారు కాంగ్రెసు అతివాదులూ, సోషలిస్టులూ అంతకంతకు కమ్యూనిస్టు సిద్ధాంతం వైపుకు దారి తీస్తున్నారని విలపించాడు.

ఇక కాంగ్రెసు ప్రభుత్వాల విషయము, కాంగ్రెసు కమిటీల విషయానికి వద్దాం. కాంగ్రెసులోని ప్రజా బాహుళ్యం దోపిడీ విధానంనుంచి పూర్తిగా విముక్తి పొందాలనే ఆశిస్తూన్నప్పటికీ, నాయకత్వము మట్టుకు దేశీయ పెట్టుబడిదారీ వర్గం యొక్క పలుకుబడిలోనే ఉంది. ఒక వైపు కాంగ్రెసు నాయకులు బ్రిటిషు ప్రభుత్వముతో పోరాటం సాగించాలి; మరొక వైపు ప్రజా సామాన్యములో పలుకుబడిని పోగొట్టుకోకూడదు. అప్పుడే దేశీయ పెట్టుబడిదారీ వర్గానికి కావలసిన హక్కులు లభిస్తూ ఉంటాయి. కాని, ప్రజలు తమ రాజకీయ చైతన్యము వృద్ధి చేసుకొని కమ్యూనిస్టుల పలుకుబడి క్రింద స్వాతంత్ర్య పోరాటము సాగించడానికి పూనుకుంటే, జాతీయ పెట్టుబడిదారీ వర్గపు లాభాలు కొంతవరకు తగ్గిపోతాయని భయముతో, విదేశ పరిపాలకుల రాజ్యాంగ నిర్బంధ యంత్రాన్ని కమ్యూనిస్టులపై విచ్చలవిడిగా ప్రయోగించడానికి కూడ తయారవుతారు.

దేశంలో యిప్పుడు మనకు కనబడుతూన్న దృశ్యం యిదే. కాంగ్రెసు మంత్రులు 8 రాష్ట్రాలలో ఎప్పుడైతే అధికారానికి వచ్చారో అప్పుడు అకలిగొన్న కూలీలు, దోచుకోబడే రైతులు, కని విని యెరుగని ఆత్మ విశ్వాసముతో, తమతమ వర్గ సంస్థల ద్వారా, తమ్ము పీడించేవారిపై పోరాటాలు సాగించడము ప్రారంభించారు. కాన్పూరు—బొంబాయి—నాగపూరు—అహమ్మదాబాద్—షోలాపూర్‌లలో గత సంవత్సరం కార్మికులు కనపరచిన ప్రతిఘటనాశక్తి అపూర్వం. కార్మికుల విప్లవాగ్నిని అణచడానికి కాంగ్రెస్‌మంత్రుల హయాంలోనే తుపాకులు కాల్చబడ్డాయి. బొంబాయి కార్మిక తగాదాబిల్లు యెడల నిరసన చూపుటకు నవంబరు 7 వ తేదీన కార్మికులు సమ్మె చేస్తే కార్మికులే దౌర్జన్యానికి దిగారని వల్లభాయి పటేల్ మొదలైన కాంగ్రెసు నాయకులు ప్రకటనలు చేశారు. శాంతియుతమైన సమ్మెదారుల మీద గుండ్ల వర్షము కురిపించారు. మన రాజధానిలో కూడ, మదుర—కోయంబత్తూరు—చీరాల మొదలైన ప్రదేశాలలో కార్మికులు సమ్మెలు చేయడం, వాటిపై కాంగ్రెసు ప్రభుత్వం విదేశ పరిపాలకుల నిర్బంధ విధానాన్నే అవలంబించడం జరిగింది.

రైతు ఉద్యమముయొక్క తీవ్రతకూడా కాంగ్రెసు మంత్రుల హయాములో హెచ్చింది. బీహార్—యు. పి.—సరిహద్దు—ఆంధ్ర మొదలయిన రాష్ట్రాలలో రైతు సంఘాల ఆధ్వర్యం క్రింద రైతు పోరాటాలు ఎక్కువయ్యాయి. వీటిని అణచడానికి కూడ కాంగ్రెసుమంత్రులు 144, 107 మొదలైన సెక్షన్లు విచ్చలవిడిగా ఉపయోగించి, పైగా రైతులు దౌర్జన్యానికి దిగుతున్నారని ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెసుసంస్థనుంచే కమ్యూనిస్టుల్ని, సోషలిస్టుల్ని, ప్రజాఉద్యమము కొరకు కృషి చేసే ప్రతి కాంగ్రెసువాదినీ, తరిమివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత సంవత్సరపు రా॥ కాం॥ క॥ ఎన్నికలలో అనేకమంది ఆంధ్ర సోషలిస్టుల నామినేషన్లు నిరాకరించబడ్డాయి వారు ఖద్దరు కట్టుకోనేరని కారణం చూపి. కాని, ఈ యేడు మితవాదుల అసలు స్వరూపం బయటపడుతోంది. కాంగ్రెసునిబంధనావళిలో మహాత్ముడు సూచిస్తూన్న కట్టుదిట్టాలన్నీ అతివాదుల్ని వెళ్ళగొట్టడానికి కావలసినవే. జిల్లా బోర్డులలోను, ఇతరసంస్థలలోను అధికారము సంపాదించుకోవాలనే స్వార్థపరులకి కాంగ్రెసులో స్థానం లేకుండా చేయాలనీ స్పష్టంగా తెలియజేసి యున్నప్పటికీ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు అనే కారణంకొద్దీ ఆయన నామినేషనును నెల్లూరు జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి నిరాకరించడం, రాష్ట్రకాంగ్రెసు కమిటీకి అప్పీలుచేసుకోగా వారుకూడా అవివేకమైన తీర్పే ఈయడం జరిగింది.

ఒకవైపున కలకత్తా హైకోర్టు న్యాయమూర్తులవంటి సామ్రాజ్యవాదపువిజంల్లే కమ్యూనిస్టు సిద్ధాంతాల్ని ప్రచారం చేయడం నేరం కాదని తీర్పులు యిచ్చి ఉంటే, డాక్టరు పట్టాభి వంటి గాంధీవాదులు ఈలా తయారు కావడము గర్హనీయము.

కమ్యూనిస్టులు ఈరోజున కాంగ్రెసులో సభ్యులుగా ఉన్నారు. బెంగాల్, పంజాబ్‌వంటి రాష్ట్రాలలో కాంగ్రెసు శాసనసభాసభ్యులుగాకూడ ఉన్నారు. జాతీయోద్యమంలో వీరు మిగిలిన కాంగ్రెసువాదు లందరికంటెను ముందడుగు వేసేవారు. ఏమూల ప్రజాఉద్యమంపై నిరంకుశ విధానం అవలంబించబడుతూన్నా, తక్షణము అక్కడికి వెళ్ళి ప్రజలకి సహాయం చేస్తారు. అరెస్టులంటే భయపడరు. లాఠీలంటే వెరవరు. తుపాకి గుండ్లకు గుండె యిస్తారు. అట్టివారిని యీ రోజున కాంగ్రెసు పెద్దలు బహిష్కరించడం కాంగ్రెసుసంస్థకు ఎంత దెబ్బో వారు ఊహించటం లేదు. ఫెడరేషన్ రేపా, మాపా అన్నట్టుంది. జాతీయవిద్రోహ పార్టీలన్నీ ఈవిషయంలో ప్రభుత్వానికి సహాయపడ్డానికి తీర్మానాలు చేసుకొంటున్నాయి. మరొకవైపున ప్రపంచయుద్ధం తొంగి చూస్తోంది.

ఇట్టి క్లిష్టపరిస్థితిలో మనం ఉన్నప్పుడు, కాంగ్రెసు సంస్థను పూర్వముకంటె అనేకరెట్లు బలపరచడానికి మారు రాష్ట్ర నాయకులు చీల్చివేయడం ఏ దేశాభిమానిని విచారసముద్రంలో ముంచదు? కాన సంస్థను కాపాడడము కాంగ్రెసు వాదు లందరి కర్తవ్యమై యుంది. సోషలిస్టులు—కమ్యూనిస్టులు—అతివాదులు కాంగ్రెసు కార్యక్రమాన్ని ప్రజలలో పూర్వంకంటె తీవ్రంగా ప్రచారం చేయాలి. కాంగ్రెసు నాయకుల తప్పడుతోవల యెడల ప్రజలు తమ అసమ్మతిని ప్రకటించేటట్లు చేయాలి.

ఒక లేతప్రాయపు వీర కుసుమం రాలిపోయింది!

సుకుమార్ బెనర్జీ జీవిత చరిత్ర

కామ్రేడ్ అబ్దుల్ మోమిన్

ఆ దినాన సాయంత్రం ఒక్క త్రుటికాలంలో సమాప్తమైపోయింది....సమ్మెచేసిన కార్మికులంతా మిల్లు గేటు వద్ద రోషపరిపూర్ణులై నిలబడి వున్నాము. నిత్యానంద చౌదరి, మా రేషన్ యూనియన్ ప్రెసిడెంటు, కూడా అక్కడే వున్నాడు. ఆనాడు (1938 నవంబరు 15 వ తేదీ) సమ్మె మొదటి రోజు. ఒక్కడుకూడా పనిలోకి పోలేదు. సమ్మె జయప్రదమైందని కార్మికులు ఆనందము తాండవించిపోయారు. కాని మిల్లు మానేజరు 'లోకి మాత్రం ఒక్కుమ్మడి తేళ్ళు కుట్టినట్లుగా వుంది. ఒక పన్నాగం వేశాడు. లారీలో కొందరు కూలీలను బలవంతాన యెక్కించి, లారీని మిల్లు ఆవరణలోకి పోనివ్వ దలచాడు పని చేయించుకోవడం. ఈవార్త అప్పటికప్పుడే యూనియన్ కార్యాలయానికి తెలిసిపోయింది. మిల్లు లోపలికి పోయే ప్రతి లారీని ఆపడం, బలవంతాన తీసుకుపోయే కార్మికులెవరైనా ఉంటే దింపించివేయడం, ఈపని చేయడానికి యూనియన్ నిశ్చయించింది.

'లారీ' ఏమ జరుగు సాగదంలేదని గ్రహించాము. నిప్పులు గ్రక్కుతూ రోడ్డుమీదికి వచ్చాము. నిత్యానంద చౌదరి "పికెట్టింగ్"ను ఏర్పరించాడు. వైస్‌ప్రెసిడెంటు సామినాథ్ వద్దకు వెళ్లాము. ఏమిపట్టం వచ్చినా సరే లారీ లోపలికి పోవడానికి ఏర్పాటు చేశానని పందెము వేశాడు. మూర్ఖుడు! నిజంగా అంత ఏర్పాటు చేసే వచ్చాడు దైవికి!

'లారీ' ఏమి చెవులింపులిందా కట్టిపెట్టుకుందా నే నిండా మనుష్యుల నెక్కించుకొని ఒక లారీ ప్రత్యక్షమైంది. చౌదరి, నాటు కష్టంగా నిలబడ్డాము. లారు నాపమని ఉద్రేకంతో సైగ చేశాము. ఎక్కడనుంచి వచ్చారో కాపలాగా ప్రాణాలు అతనిమీదికి దుముకు పోలీసువాళ్లు, రెక్కలు పట్టుకు ప్రక్కకు లాగేశారు.

కామ్రేడ్ సుకుమార్ బెనర్జీ, యూనియన్ సహాయ కార్యదర్శి అక్కడే వున్నాడు. ఈ దౌర్జన్యాన్ని చూసి సహించలేక పోయాడు. అందరికి మల్లే నోట్లో వేలు పెట్టుకుని తెల్లబోయి చూస్తూ నిలబడలేక పోయాడు. చటుక్కునపోయి నిత్యానంద చౌదరి చోటు తానాక్రమించాడు. లారు మీదికి వచ్చేసింది. అతని నోటి వెంబడి మూడే మాటలొచ్చాయి. "స్టాప్!" "స్టా....ప్....": మాటోచి, ఆ బరువయిన లారీ మీద నుంచి పోతోంటే....ఒక సన్నని మూలుగు....అంతే!

కార్మికులు "సుకుమార్, సుకుమార్" అని అరిచారు. సుకుమార్....మనికిలేడు!

పాపం! ఉద్రేకులకు మాత్రం, లారీ సుకుమార్ మీదికి వచ్చేస్తోంటే గుండె ఝల్లుమంది—ఒక్క రోజు మానవుడి మరణానికి కారణమైన "రాష్ డ్రైవింగ్" కేసు—లారు మద్దాయిగా జట్టి ముందు బోనులో నిలబడి వుండడం—కేసు విచారణ. ఇదంతా అతని కళ్ళ ముందు కనబడిన దృశ్యం: లారు నాపడానికి బ్రేకు వేయబోయాడు. కాని, ప్రక్కనే కూర్చున్న ఇంజనీరు అడ్డం తగిలాడు. బ్రేకు వెయ్య నివ్వలేదు.

మన పని ఇంతటితో ముగియలేదు. ఆ దృశ్యము చూస్తోన్న ఒక పోలీసు వానికి దయగలిగింది. కనీసం వదైనా సుకుమార్‌ను కాపాడాలనుకున్నాడు. కాని అతని మీదినుంచి కూడా పోయింది ఆ బరువయిన లారీ. బర్ద్వాన్ పోలీసు హాస్పిటల్‌లో అతని వొక కాలు తీసివేశారు. ఉద్యోగం పోవడమే కాకుండా జీవితమంతా ఒక్క కాలుతోనే తిరుగాడవలసిన గతి పట్టిందతనికి:

ఈ హత్యకు కారకులైనవారెవరినీ అరెస్టు చెయ్యలేదు, ప్రభుత్వం. కాన్సొపాలిటన్ క్లబ్బుల్లో వారు విలయవిహారాలు సల్పుతూనే వున్నారు. మీదు త్రాగుతూనే వున్నారు. రాణీగంజ్ సొసైటీలో 'గౌరవనీయులగు' సభ్యులుగా గౌరవింపబడుతూనే వున్నారు. ఎన్ని కంప్లైయింట్లు వెళ్ళినా పోలీసులకవి కనబడలేదు, వినబడలేదు, దుర్మార్గులను శిక్షించడానికి చేతులు రాలేదు.

సుకుమార్ దుర్మరణానికి విచారాన్ని వెల్లడిస్తూ రాణీగంజ్‌లో రెండు రోజులు హర్తాల్ జరిగింది. మిల్లు అధికారులకి బజారులో సరుకులు కొనుక్కోడానికి రెండు రోజులు షాపులేవీ తెరచి లేవు. చాకలి వాళ్ళు కూడా వారిగుడ్డలు ఉతకలేదు. అంతే కాదు, సుకుమార్‌కు సానుభూతిగా జనరల్ స్ట్రైయిక్ కూడా జరిగింది. మిల్లులో పనిచేసే గుమాస్తాలుకూడా అందులో పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఒక విచారణ సంఘాన్ని నియమించింది.

ఈ కేసు విషయంలో ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చూపడానికి రెండే కారణాలున్నాయి. ఈ హత్య గావించింది పరిపాలించే జాతికి చెందినవాడు. ఈ క్రౌర్యానికి గురియైనవాడు కమ్యూనిస్టు.

సుకుమార్, నిండా పాతికేళ్ళు లేని పిన్నయువకుడు. ఈ మధ్యనే వివాహముకూడా చేసుకున్నాడు. 1930 నాటికి అతడింకా "తీవ్ర రాజకీయాలతో సంబంధముండకూడదని" ఒక జిల్లా స్టూడెంట్సు యూనియన్ కార్యదర్శి, కాని అప్పుడు బయలుదేరిన జాతీయోద్యమము అతనిని, ఇండియాలో లార్డు క్లైయివు చేసిన "ఘన కార్యాలు" చదువుతూ, లార్డు మెకాలే "మేధాశక్తి"ని ప్రశంసిస్తూ కాలేజీలో కూర్చోనివ్వలేదు. కాలేజీకి స్వస్తి చెప్పి, దామోదరలోని పన్నుల నిరాకరణోద్యమములో పాల్గొన్నాడు. తరువాత ఆసన్‌సోల్ గని పనివారల యూనియన్‌కు సహాయ కార్యదర్శిగా పని చేశాడు. బర్న్‌పూర్ ఐరన్ అండ్ స్టీల్ కార్మిక సంఘములో పని చేశాడు. పేపరు మిల్లు కార్మిక సంఘాన్ని స్థాపించాడు. ఈ రోజున ఆ సంఘానికున్న బలం, నిర్మాణ ఐకమత్యం అన్నీ ఈ యువక కమ్యూనిస్టుయొక్క అప్రతిహత నిర్మాణ కౌశల్య ఫలితాలనే చెప్పాలి.

సుకుమార్ కార్మికుల కష్టాలు పోగొట్టడానికి ఎంత తీవ్రంగా పోరాడేవాడో అంత తీవ్రంగాను దారిద్ర్య వ్యథ అనుభవించవలసి వచ్చేది. అయితే ఏం? ఎంత దుష్కరమైనదైనా ఈ రేడు అతనిలోని త్యాగ సౌశీల్యతను, కార్యశూరత్వాన్ని మాత్రం కళంక మొనర్పలేకపోయింది. ప్రతిదానిని వెంట్రుక పరీక్షచేస్తూండే, జడత్వమారోపించ తగిన, పడకకుర్చీ "క్రిటిక్" జీవితంకంటె ప్రజాపోరాటంలో పాల్గొనడమే ఉత్తమ పురుషలక్షణమని సుకుమార్ భావించాడు. అతనితో ఒకసారి ఎవరో "ఏమిటి సుకుమార్, నీకీ నిత్యదారిద్ర్యవ్యథ?" అని అంటే అతడిలా సమాధానము చెప్పాడు.

"డబ్బు లేదని ముసలమ్మలాగ ఇంట్లో కూర్చోవడం నాకిష్టము లేదు. నా ఆశయముకొరకు, నాకార్మికవర్గం కొరకు నేను ప్రాణాలనయినా సమర్పించుతాను."

నిజంగా సుకుమార్ తన మహదాశయాన్ని నెరవేర్చుకున్నాడు. మిల్లు గేటువద్ద, తన రక్తంతో ఎర్ర జెండాను ముద్రించాడు! కమ్యూనిస్టుల కార్యపటిమను నిరూపించాడు! సామ్రాజ్యవాదుల నెదుర్కోడానికి కాంగ్రెసు, కార్మికవర్గానికి కావలసిన ఐక్యసంఘటనకొరకు తన జీవితాన్ని హారతి పట్టాడు!

అట్టి ఈ వీర సుకుమారునికి, ఈ యువక కమ్యూనిస్టుకి తలవంచి వినతి ప్రణతులాచరించుదాం. విప్లవం వర్ధిల్లుగాక యని హృదయ పూర్వకంగా ఇంకొకసారి........ఇంతకంటె మనకేం కావాలి చెప్పండి!

— నేషనల్ ఫ్రంటు నుండి.

ఫెడరేషను, యుద్ధాన్ని యెదుర్కొనుటకు

కాంగ్రెసు వాదులంతా ఏకం కావాలి

(కాంగ్రెసు వాది)

ఇటీవల సంభవించిన అంతర్జాతీయ క్షోభ ప్రపంచాన్నంతా యుద్ధం దరిదాపుకు తీసుకొచ్చింది. జెకోస్లొవేకియాను తుత్తునియలు చేసింది. బ్రిటిషు సామ్రాజ్యవాదపు నిజ స్వభావాన్ని ప్రపంచానికంతా బట్ట బయలు గావించింది. తాత్కాలికంగా యుద్ధం వాయిదా పడినా దీనికి దారితీసే శక్తులు విచ్చలవిడిగా ద్విగుణీకృత శక్తితో విజృంభించి పని చేస్తున్నాయి. యుద్ధం ప్రారంభించిన వెంటనే మన బాధ్యతలను నెరవేర్చుకొనుటకు మనం సంసిద్ధులమై ఉండాలని మన కంటపడితే స్పష్టమైంది.

పశ్చిమ దేశాలలో యుద్ధ భీతినుండి తాత్కాలికంగా విడివడి, భారత దేశీయకాంగ్రెసు పైనా, కాంగ్రెసు మంత్రుల పైనా ఎక్కువ ఒత్తిడిని తెచ్చి, తన నిర్బంధ విధానాన్ని, దోపిడీని, నిరాఘాటంగా సాగించుకోవాలని బ్రిటిషు ప్రభుత్వము ప్రయత్నించి తీరుతుంది. సామ్రాజ్యవాదుల యీ దాడిని సరిగా ఎదిరించాలంటే మనం సంపూర్ణ స్వాతంత్ర్య పోరాటాన్ని సృష్టి చెయ్యాలి. మనల నెదుర్కొంటూ ఉన్న సమస్యలను పరిష్కారం చేయడంలో తీవ్రంగా రాజీ లేని రాజమార్గాన్ని వలంబించాలి.

మన దేశంలో బ్రిటిషు పాలనను సురక్షితముగా నిలబెట్టడానికి ఏర్పాటుచేయబడ్డ ఫెడరల్ విధానాన్ని తొందరలో అమలు జరపడానికి బ్రిటన్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. ఈ విధానాన్ని ప్రతిఘటించడానికి కాంగ్రెసు నిశ్చయించింది. ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశమై ఆ నిశ్చయాన్నే పునరుద్ఘాటించింది. కాని ఆఖరి వేళలో కొంచెం సందు వదలింది. కేంద్రంలో తాత్కాలికంగా కొద్ది మార్పులు చేస్తే దాన్ని అంగీకరించడానికి కాంగ్రెసు సిద్ధంగానే వుంటుంది అని మన స్వాతంత్ర్య ఉద్యమ విరోధులు దానిని పొగడేటందుకు తావిచ్చింది. పరిస్థితులు విషమించిన తరువాత చూద్దాం అనే అభిప్రాయం వదలవలసిన రోజు వచ్చింది. ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకొనుటకు, కాంగ్రెసు ఆశయమైన ప్రజాపరిషత్తును ఏర్పాటు చేయుటకును వలయు కార్యక్రమాన్ని స్పష్టీకరించి మనం ముందడుగు వేయవలసిన కాలమాసన్నమైంది.

మన ఆశయ విజయానికై మనం పోరాటంలోకి తీసుకొని వచ్చుటకు సిద్ధపడితే, తీవ్రమైన మార్పులను తీసుకొని రాగలిగిన శక్తులు తయారుగా వున్నాయి. మనదేశమందలి వివిధ వర్గాలు మేల్కొన్నాయి. ఇంతవరకు కనివిని యెరుగని తీవ్రతతో విజృంభిస్తున్నాయి. సంస్థానప్రజలు కీర్తి గడిస్తున్నారు. కార్మిక కర్షకులు మత్తులో నుండి బయటపడుతున్నారు. స్థానికంగా సాగుతున్న పోరాటాలను జోడించి, పెంపొందించుటకు బదులు మన దేశీయనాయకులు యీ పోరాటాలపై కారాలు నూరుతున్నారు.

ప్రజాశక్తులను బలపరచి నూతన రాజ్యాంగాన్ని భగ్నంచేయాలని మంత్రిపదవి స్వీకారాన్ని కాంగ్రెసు ఆమోదించింది. కాని ఆచరణలో యీ ఆశయమే మూలబడి యీ మంత్రిస్థానాలు నిలుపుకోడం ప్రధానాశయంగా కొందరు ఎంచుచున్నట్లు కనుపిస్తోంది. ఒకవంక విదేశీయ పాలన వెనుకటిలాగే వుంది; సంపూర్ణ స్వాతంత్ర్యం చాలా దూరంగా వుంది. అయినప్పటికీ, భారతదేశంలో చాలాభాగానికి స్వరాజ్యం వచ్చిందనే భ్రమ వ్యాప్తం చేయబడుతోంది. ఎన్నికల ప్రణాళికలోని స్పష్టమైన అంశాలను ఆచరణలోకి తేవడంలేదు. పైగా జాతీయాశయాలకు విరోధంగావుండే ధనికవర్గాలతో ఏదోవిధంగా రాజీ పడాలనే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ పోకడలు మనజాతీయ పోరాటానికి ముమ్ముందు హానికరంగా పరిణమిస్తాయి. వీటిని ఆపకపోతే కాంగ్రెసు మితవాదుల కూటంకూడా అయిపోతుంది.

పౌరసత్వపు హక్కులు మనపోరాటానికి మూలాధారాలు. కాంగ్రెసు పాలన ప్రారంభమయిన కొత్తలో యీ పౌరస్వేచ్ఛ చాలావరకు విస్తృతమయినా, యిప్పుడది తలక్రిందులవుతోంది. కాంగ్రెసువాదులు చౌర్యాన్ని ప్రోత్సహిస్తున్నారనే పొరబాటుభావంతో ధన ప్రాణ రక్షణాలకై నిర్బంధ విధానాన్ని సాగించడానికి మంత్రులకు బలమిచ్చే, అఖిలభారత కాంగ్రెసు కమిటీనుండి, సర్వాధికారాలివ్వబడ్డాయి.

కాంగ్రెసు మంత్రులకు కార్యక్రమమాన్నిచ్చి దానిని వారిచే సైనికులవలె అమలు జరిపించడానికి బదులు వారి చర్యలను బలపరచి ప్రచారం చేసేవారి కీలుబొమ్మవలె కాంగ్రెసు కమిటీలు మారుతున్నాయి.

కాంగ్రెసును తమ చెప్పుచేతలలో నిలుపుకోడానికై కాంగ్రెసులోని సునిశిత దృష్టిగల వారిని అందునుండి తరిమివేద్దామని కొందరు కాంగ్రెసుమంత్రులు అభిలషిస్తున్నారు. కాంగ్రెసు ఎన్నికలలో ప్రపోర్షనల్ ఓటింగు విధానం రద్దు చేయాలనే ప్రయత్నానికి దే మూలకారణం.

50 సంవత్సరాలుపోరాడి కాంగ్రెసు కోటాను కోట్లు భారతీయుల సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సంపాదించే సంస్థగా బలపడుతూ దిన దినాభివృద్ధి నొందింది. ఏ ఆశయం కలిగినా, ఏ వర్గానికి చెందినా, బ్రిటిషు పాలనలోనుండి స్వాతంత్ర్యము పొందాలనుకొనే ప్రతి భారతీయుని ఆశయానికి ప్రతినిధి కాంగ్రెసు. కాంగ్రెసు శిక్షణను అంగీకరించి పై ఆశయం కల ప్రతివానికి కాంగ్రెసులో తావుంది.

ఈనాడు,కాంగ్రెసు ప్రస్తుత కార్యక్రమాన్ని అక్షరాల అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత కాంగ్రెసులోని తీవ్ర వాదులపై వుంది. వీరిపుడింకొకక్రొత్త కార్యక్రమాన్ని వ్యవసక్కర లేదు. ప్రస్తుత కార్యక్రమం ఆచరించడంలోని ప్రాముఖ్యతను కాంగ్రెసువారి కందరికీ తెలియచేస్తే ఇప్పుడున్న బలహీనత, కంగారు పటాపంచ లవుతాయి. బ్రిటిషు సామ్రాజ్యవాదము యొక్క దాడిని ప్రతిఘటించ గలుగుతాము.

ప్రస్తుత ఆవశ్యకత

1. భారత దేశాన్ని ప్రభుత్వం ఇరికించాలనుకొనే ప్రతి యుద్ధాన్ని నిష్కర్షగా ప్రతిఘటించుట. బ్రిటిష్ ప్రభుత్వానికి, ఒక్క దమ్మిడీ గాని, ఒక్క మనిషిని కాని అందకూడదు.

2. ఫెడరేషన్‌కు వ్యతిరేకంగా ఏమీ రాజీ లేకుండా పోరాడాలి. సంస్థాన ప్రజల యొక్కయు, కార్మిక కర్షకుల యొక్కయు పోరాటాలను ప్రోత్సహించి, కేంద్రీకరించి, దీనిని ఫెడరేషన్‌కు వ్యతిరేకముగను (రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీ) ప్రజా పరిషత్తు ఏర్పాటునకును పోరాటంగా మార్చాలి.

3. సంస్థానాధీశులకు వ్యతిరేకంగా సంస్థానప్రజలు సాగించే పోరాటానికి తీవ్రమైన సహాయంచేయాలి.

4. అల్ప సంఖ్యాలగు ప్రజలలో ప్రచారం ద్వారా మతవైషమ్యాలను రద్దుచేయాలి.

5. కార్మిక కర్షకులకు ఎన్నికలలో కాంగ్రెసువారుచేసిన హక్కులను అమలుజరపుటకు కాంగ్రెసుమంత్రులు ధైర్యంగా వర్తించాలి. జాతీయ వ్యతిరేక, ధనికవర్గాలతో రాజీలుమాని వేయాలి.

6. పౌరసత్వపు హక్కులను సంయుచిత పరచక విస్తరింపజేయాలి.

7. కాంగ్రెసు వర్కింగుకమిటీ ఎన్నికల ద్వారా ఏర్పడవి, ప్రతి 3 నెలలకు ఒకసారి అ. భా. కాం. కమిటీ సమావేశం జరిపి, ప్రపోర్షనల్ ఎన్నికనే అవలంబించి, స్థానిక, రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు స్వయం నిర్ణయాధికారాన్ని ఇచ్చి, కాంగ్రెసును ప్రజాతంత్ర సంస్థను చేయాలి.

8. అఖిలభారత వలంటీరు దళాన్ని నిర్మాణం గావించాలి.

యీ కార్యక్రమంలో క్రొత్తదేమి లేదు; ప్రస్తుత కార్యక్రమాన్ని అమలు జరుపమనియే కోరుతూ ప్రస్తుతం నిర్లక్ష్యం చేయబడుతూన్న కొన్ని విషయాలకు ప్రాముఖ్యత నిస్తుంది.

ఈ విధంగా చేస్తే కాంగ్రెస్ సంస్థలో ఐక్యత హెచ్చి, తన కార్యక్రమాన్ని ద్విగుణీకృత శక్తితో నెరవేర్చగలుగుతుంది. అందుకై మన మందరం ఏకం కావాలి.

పై కార్యక్రమానికి అంగీకరించి అమలు జరగాలని ఆశించేవారినే త్రిపురి కాంగ్రెస్‌ప్రతినిధులుగా ఎన్నుకోవాలి.

యానాది లక్ష్మని ఆత్మహత్యకు కారణం?

గుంటూరు జిల్లా, సత్తెనపల్లి తాలూకా, మాదల గ్రామంలో సత్తెనపల్లి స్టేషన్ పోలీసులు, మాదల గ్రామ మునసబు కొట్టిన దెబ్బల వలన భయపడి బావిలో దుమికి ఆత్మహత్య గావించుకున్న క్రిమినల్‌ట్రైబ్సుకుచెందిన తుపాకుల లక్ష్మయ్యను గూర్చి, తుపాకుల రాముడు వగైరాలను సత్తెనపల్లి స్టేషన్ పోలీసులు నిర్బంధించి కొట్టిన విషయమును గురించి, సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ సంఘము, గుంటూరుజిల్లా క్రిమినల్‌ట్రైబ్సు సంఘము తరఫున సమగ్రంగా విచారించి తయారు చేసిన రిపోర్టు:—

28—9—38 వ తేదీరాత్రి సత్తెనపల్లితాలూకా మాదల గ్రామంలో పొట్టి వెంకయ్య ఇంట్లో చోరీ జరిగినట్లు సత్తెనపల్లి పోలీసు స్టేషన్‌కు రిపోర్టు చేయబడెను. 27—9—38 వ తేదీ రావిపాటి సుబ్బయ్యను, బయటి కమ్మరి హనుమయ్యను 29 వ తేదీ వలకల నాగన్న, షేకు దావాసాహెబు, తలపల వెంకటస్వామిగార్లను 1—10—38 వ తేదీ తుపాకుల రాముడిని, ఆ రోజు సాయంకాలము 2 గంటలకు తుపాకుల లక్ష్మయ్యను పోలీసులు సత్తెనపల్లి స్టేషనుకు తీసుకువెళ్ళి లాకప్‌లో వుంచిరి. చోరీ కేసువిషయమై మీరు యెరుగుదురా యని పోలీసులు అడుగగా తమ కేమి తెలియదని పైవారు చెప్పిరి. అయితే చెపుతారా? లేదా? యని సత్తెనపల్లి పోలీసు సబు యినస్పెక్టరు నరసింహారావు, సార్జంటు రామస్వామి, షేకు కాసరహమ్మద్, అదము సాహెబ్, యింకా ఇద్దరు పోలీసులు పైవారిని కాళ్ళతో తన్నుతూ నెత్తి మీద, వీపు మీద చేతులతో విపరీతంగా పొడిచి గ్రుద్దినట్లున్నూ, సత్తెనపల్లి సబ్ మేజస్ట్రీటు యెదుట స్టేటుమెంట్లు నిచ్చిరి. 1-10-38వ తేదీ తుపాకుల లక్ష్మయ్యను, తుపాకుల రాముడిని వేరువేరు గదులలో వుంచి కేసువిషయమై చెప్పుమని నిర్బంధిస్తూ 1 వ తేదీ రాత్రి 2 వ తేదీ పగలు తీవ్రమైన దెబ్బలు కొట్టి 2 వ తేదీ సాయంత్రము మాదలకు పంపిరి. 3 వ తేదీ మాదల గ్రామ మునసబు రావిపాటి నాగయ్య తుపాకుల లక్ష్మయ్యను తన యింటికి పిలుచుక వచ్చి కేసు సంగతి చెప్పుమని ఒత్తిడి చేస్తూ "సాయంత్రము లోగా తెలియచేయకపోతే నీ ప్రాణాలు దక్కవు, జెయిలులో వేయిస్తాను" అంటూ ప్రమాదకరంగా కొట్టినట్లున్నూ తర్వాత లక్ష్మయ్య యింటికి యేడుస్తూ వస్తుండగా గ్రామ కచేరీ వద్ద సార్జంటు రామస్వామి, మరొక కాన్‌స్టేబుల్ దారిని పోతున్న లక్ష్మయ్యను పిలిచి "యేమంటావు, బాకీ యిస్తావా లేకపోతే యిదిగో సబ్ యినస్పెక్టరును పిల్చుకొని రాబోతున్నాము. బావగొడ్డాము జాగ్రత్త, ఇదుగో యిపుడే పోతున్నా" నని బయలుదేరి సార్జంటు సత్తెనపల్లి వైపు వెళ్ళినాడు.

సత్తెనపల్లి పోలీసులు కొట్టిన దెబ్బలకు తాళలేక, మాదల గ్రామమునసబు బాధలు పడలేక, తన కేమి చోరీ విషయమై అసలే తెలియకపోవుటచే బాకీ చెప్పలేక, మళ్ళీ కొడ్తారని భయపడి గత్యంతరంలేక సాయంత్రము 3 గంటలకు యింటికివెళ్ళి భార్యకు "నన్ను పోలీసులు బ్రతుకనివ్వరు పోలీసు సబుయినస్పె

(మిగతా 10 వ పేజీలో)

మునగాల రైతుల ముచ్చట్లు

(సంపాదకవర్గంలో ఒకరు)

మునగాల రైతుల్ని గురించి వార్తలు—వ్యాసాలు తరచు వస్తూ ఉంటాయి. రైతు సంఘ కార్యాలయం, నవశక్తి ఆఫీసు ఒక మేడమీదనే ఉండటమువల్ల ఆరోజు (డిశం॥27)రాత్రి మునగాల రైతుల్ని నాపక్కనే,పడుకునిచెంతగాచూడగలిగాను.ఇంచుమించు 100 మంది, 80 మైళ్ళ దూరంనుంచి వచ్చారు. ఒకరితో ఒకరు కబుర్లు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నారు. అది రాష్ట్ర రైతు సంఘ కార్యాలయం; తామంతా రైతులు; ఇక వాండ్లను అటంకపరచడం ఎవరికి సాధ్యం చెప్పండి. వాండ్లలో పది—పదిహేను మంది సరిగ్గా నేను పడుకున్న గదిలోకే వచ్చి, అక్కడే చాపలు పరిచారు. అది "నవశక్తి" ఆఫీసు అనీ,"నవశక్తి" సోషలిస్టు పత్రిక అనీ, వాళ్ళకు తెలిసే వచ్చారనుకుంటా. కామ్రేడ్ ప్రసాదరావు, పరంధామయ్య, అంజనేయులు—యింకా ఎందరో సోషలిస్టు ప్రచారకుల ఉపన్యాసాలు విన్నారు, ఆ రైతులు. సోషలిస్టులంటే తమవాళ్ళేనని గ్రహించారు. ఆ రాత్రి మేడ అంతా తమ సొంతంలాగే భావించారు. అదే నిజమైన రైతు సంఘ కార్యాలయం అనిపించింది ఆరోజున నాకు.

ఇక వాండ్ల సంభాషణలూ, నవ్వులూ, పాటలూ—వింటున్నకొద్దీ వినాలనిపించింది. ఆరోజున జిల్లా కలెక్టరు ఎదుట జరిగిన విచారణకు వీరంతా వెళ్లారు. వీరి ప్రతినిధుల యెదుట, డాక్టరు పట్టాభి, గొట్టిపాటి బ్రహ్మయ్యగార్ల యెదుట విచారణ జరిగింది. ఆసంగతులే చెప్పుకుంటున్నారు అందరూ. మోటూరి పరంధామయ్య-అంజనేయులు-వీరిద్దరినీ మునగాల పరగణా నుంచి రైతులు పంపివేస్తేగాని జమిందారుకీ రైతులకీ మధ్య రాజీ కుదరదని కలెక్టరు, డాక్టరు పట్టాభి, బ్రహ్మయ్యగార్లు పట్టుదల పట్టారట. దీన్ని గురించి ఒక రైతు వ్యాఖ్యానం చేస్తున్నాడు: "అయితే రాజా గారి మేనేజరునీ, రెవిన్యూఇనస్పెక్టరునీకూడా మునగాల పరగణా నుంచి పంపెయ్యడం న్యాయం!" మరొక రైతు "పరంధామయ్య—అంజనేయులుగార్ని పంపేస్తే,జమిందారుగారు మిగిలిన మా నాలుగుకొంపలు కూల్చేస్తాడు, రైతుల్ని బ్రతకనివ్వడు" మరో రైతు "వాళ్ళిద్దరూ మునగాల విడిచిపెడితే, రైతులు జైళ్ళకూ, లాఠీలకూ, తుపాకులకూ-అన్నింటికీ సిద్ధమై సత్యాగ్రహం ప్రారంభించ వలసిందే!"

"మీరు మీ జమిందారుగారికి పన్ను చెల్లిస్తున్నారా?" అని ఒక రైతుని అడిగాను. వెంటనే ఒక ముసలి రైతు లేచి కూచుని, జవాబిచ్చాడు, "ఎందుకు చెల్లించాలయ్యా? ఎందుకు? ఎందుకు చెల్లించాలో చెప్పు" ఏం చెప్పాలో నాకు బోధ పడలేదు. ఆ రౌద్ర రూపం చూచి భయంకూడా వేసింది నాకు. ఆ ప్రక్కనే ఉన్న మరొక రైతు యీ విధంగా అన్నాడు:

"బాబు! మేం చెల్లించాల్సిన పన్ను ఎంతో సరిగా లెక్కచూచి చెపితే, చెల్లిస్తాం. అమ్మేసిన భూములకి పన్నెందుకు చెల్లిస్తాం బాబు? పట్టా చూపించవయ్యా, దాని ప్రకారం చెల్లిస్తాం అంటే, నాలుగేళ్ళ కిందట రిజిస్టరయిన పట్టా చూపెతాడు! అయ్యా! జాయింటు పట్టా సొమ్ము అంతా ఒకడిమీదే రుద్దుతాడు. ఈ విధముగా చేస్తే మేం పన్ను చెల్లించం అని చెప్పేశాం బాబయ్యా! మాది తప్పా?"

ఇంకో రైతు యీ విధంగా చెప్పాడు. తాను పన్ను పూర్తిగా చెల్లించి వేస్తే రివెన్యూ ఇన్‌స్పెక్టరు ఒసీ పౌకటి యిచ్చాట్ట, దాన్లో, యిచ్చిన మొత్తం సరిగ్గానే వేయబడి ఉందట. తన పేరు పూర్తిగానే వ్రాసి యిచ్చాట్ట. ఇంటి పేరు కూడా సరిగానే ఉన్నదట. తారీఖు, నెల, సంవత్సరంకూడా సరిగానే ఉన్నాయట. సంతకమే లేదట!

కలెక్టరుగారి విచారణ ఏమయిందని ఒకరిని అడిగాను. "అవడానికేముంది! ఒత్తాడంట ఎప్పుడో ఆ గొట్టుముక్కల బ్రమ్మయ్య (గొట్టిపాటి బ్రహ్మయ్య గారు) ఒచ్చి రాజాగారికీ మాకూ రాజీ చేత్తాడంట!" "ఆయన మన రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి" అని నేనన్నాను. "ఏం కాంగిరెస్సు లేండి! రాజాగారి మనిసి!"

నేను:—కాంగ్రెసు వారెప్పుడూ రైతులకే ఉపకారం చేస్తారే!

రైతు:—మేమూ అట్లాగే అనుకుండేవాళ్ళం బాబు. మొన్న కాశేశ్వర్రావు మునగాల వచ్చినప్పుడు అంతా తెలిసిపోయింది. మేం సత్యాగ్రహము చెయ్యకూడదంట. చేత్తే పోలీసులచేత తుపాకులు కాల్పిత్తాడంట! ఇదేం కాంగిరెస్సయ్యా, కాంగిరెస్సు!"

నేను:-కాశేశ్వర్రావుగారికీ, మీరాజాగారికీ స్నేహమా?

రైతు:—"మొదటినుంచీ యిద్దరు ఒకటేనండీ!"

ఈ విధంగా మేం మాట్లాడుకొంటూంటే, మరో మూల ఇద్దరురైతులు ఈవిధంగా చెప్పుకొంటున్నారు.

మొదటి:—మన పెసిడెంటు(మునగాల జమీన్‌రైతు సంఘాధ్యక్షుడు వెలిదిండ్ల రంగారావు) గారు మంచిపనేచేశార్రా. రాజీ షరతుల కాగితంమీద సంతకం పెట్టకండా ఒచ్చేశారు.

రెండో:—"ఔన్రా! కాగితం, కలం తీసుకుని ఆయన కూచున్నప్పుడు మొగంలో నెత్తురులేదుసుమా! సంతకం చెయ్యకండా ఒచ్చేయడం చాలా మంచిపని!"

"మీరంతా కాంగ్రెసులో మెంబర్లుగా చేరారా?"అని ఒక రైతు నడిగాను. వెంటనే నా వెనకాల పడుకున్న అతడు లేచి కూచుని ఈవిధంగా ఆరంభించాడు: "చేరడమూ అయింది, కొట్టేయడమూ అయింది, బాబూ! మా పరగణలో మొత్తం 3000 పావలా చీట్లు చిరిగాయి. ఇప్పుడు అవ్వేమీచెల్లవంట. పట్టాభిరామయ్య అంట! ఎవడో కొట్టేశాట్ట మా పేర్లన్నీ. కలకటేరు ముందే మావోడు అడిగాడు, ఇదేం ఘోరం అయ్యా అని. అన్నాడుకందా, 'ఆసంగతి బయట మాట్లాడుకుందాం లే! ఇప్పుడు రాజీ సంగతి చూదాం!"

"కాని, బయటికి రాంగానే తుర్రుమని అదేవరుగు!" అంటూ మరొక రైతు పూర్తి చేశాడు.

ఇంతట్లో మా అమ్మన్న క్రిందనుంచి ప్రూఫ్ తీసుకొచ్చి, యిచ్చి వెళ్ళిపోయాడు, దిద్దమని. "అదేంటి బాబు" అని రైతులడిగారు. నవశక్తిపత్రిక బాపతు వ్యాసం అని జవాబు చెప్పాను,"అది మునగాల రైతులకు సంబంధించిందే. కామ్రేడ్ ప్రసాదరావు వ్రాసిన వ్యాసం, కరెక్టు చేస్తూ, పైకి చదివి వినిపించా, రైతులు లేచి కూర్చొని సాంతంగా విన్నారు. మధ్య మధ్య శబ్దం గాని, అపడం గాని, చేయలేదు. ఆశ్చర్యసూచకమైన చిన్న చిన్న ధ్వనులు మాత్రం విన్నాను. చదవడము పూర్తి అయాక, వ్యాసంలో ఉన్న సంగతులన్నీ సరిగ్గా తమ ఎస్టేటులో నిత్యమూ జరిగే ఘటనలే నని ఎంతో మెచ్చుకున్నారు.

"మీరు పేపర్లు చదువుతారా?" అని ఒకనిని అడిగాను. "అవి సదవడంబట్టే మేం మేలుకో గలిగినాం బాబయ్యా! బెజవాడ ఈ రోజున ఒచ్చింది పేపర్లు చదవడంబట్టే,బాబు! పేపర్లు లేకపోతే పూర్వంలాగనే జమిందారు చెప్పినట్టల్లా ఉండేవాళ్ళం!"

నేను:—అయితే, ఇకమీదట మీ రేమి చేయదలచుకున్నారు?

రైతు:— మా ప్రెసిడెంటుగా రున్నారు, మా రైతు సంగం ఉంది. మా పరంధామయ్యగారు, అంజనేయులుగారు ఉన్నారు. వారంతా ఏం చెయ్యమంటే అది! అగ్గిలో దూకమన్నా దూకుతాం.

అత డీ విధంగా చెపుతోంటే, మెల్లిగా యిద్దరు రైతులు మాట్లాడుకోడం విన్నాను. మర్నాడు సుభాస్ బోసు ఎక్స్‌ప్రెస్‌లో వస్తాడని జిల్లా కాంగ్రెసు కమిటీ కరపత్రాలు ప్రకటించారు. రైతులందరూ తెల్లవారగానే రైలుస్టేషన్‌కు వెళ్ళాలని ఆలోచించుకొంటున్నారు. బోసుతో తమ అవస్థలన్నీ చెప్పుకుంటారట. ఎందువల్లనంటే, అతడు తమ (రాష్ట్ర రైతుసంఘ) కార్యాలయానికి రాడట! ఆ మాట నా చెవిలో పడినప్పుడు ఊహించగలిగాను, రైతులకు తమ రైతు సంఘం యెడల గల ప్రేమ ఎంతో! బోసు కాంగ్రెసు ప్రెసిడెంటని వాండ్లకు తెలుసు. అట్టివాడు తమ రైతు సంఘ కార్యాలయానికి వచ్చి, తమ గోడువినాలని వీరి ఉద్దేశం. ఆ ఒక్కవాక్యం వినగానే నాకు స్పష్టం అయిపోయింది, కాంగ్రెసుకూ — రైతుసంఘాలకు — ఉండవలసిన అన్యోన్యత ఎలా ఉండాలో.

మర్నాడు ఉదయమే మునగాల నుంచి వచ్చిన ఆ రైతులందరూ రైలు స్టేషన్‌కి ప్రయాణం అయారు. నేనూ వెళ్ళాను నా సైకిల్‌మీద. చాలా మంది ప్రజలు ప్లాట్‌ఫారంమీద బోసు కొరకు నిరీక్షిస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ వచ్చింది. కాని, దాంట్లో బోసు లేడు. రైతులకు చెప్పనలవిగాని ఆశాభంగం కలిగింది. తిరిగి వెళ్ళుతూంటే కాశేశ్వరరావుగారు కనపడ్డారు. ఒక రైతు ఆయన్ని నాకు చూపించి, "బాబూ! చూడండి, ఈయనే మా మునగాల రాజాగారు!" అని ఆయనకు వినబడేటట్లు అన్నాడు. "అబ్బే, కాదండి! మాజాయింట్ రాజాగారండి!" అని యింకో రైతు సరి చేశాడు. డాక్టరు పట్టాభిగారుకూడా ప్లాట్‌ఫారంమీదే కనబడగా, మునగాల రయితులు తమ 3000 సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేశారని అడిగారట! "ఆవిషయమే ఆలోచిస్తున్నా"నని పట్టాభిగారు జవాబు చెప్పారట.

ఇంకా ఎన్నాళ్ళు ఆలోచిస్తారో? ఎన్నాళ్ళు ఆలోచిస్తూ ఊరుకోనిస్తారో, రయితులు.

సంస్థాన పోరాటాల నాపుజేయడం

ఫెడరేషన్‌ను అంగీకరించడానికా?

రాజకోట సంస్థానంలో ప్రజలు సర్దార్ వల్లభాయి పటేల్‌గారితో సంప్రదించి, బాధ్యతాయుత ప్రభుత్వస్థాపనకు తన అంగీకారాన్ని వెల్లడించారు. బాధ్యతాయుత ప్రభుత్వవిధానాన్ని తయారుచేయుటకు సంస్థాన ప్రజాపరిషత్తునుండి 7 గురిని, ప్రభుత్వ అధికారవర్గమునుండి ముగ్గురిని అధ్యక్షుని సహా ఒక కమిటీ ఏర్పాటుచేయుటకు అంగీకరించారు. ఇంతేకాక అరెస్టుచేయబడిన రాజకీయ ఖైదీలను విడుదలచేయుటకు నిర్బంధ శాసనాలను ఉపసంహరించుకొనుటకు సంస్థాన ప్రభువంగీకరించారు. ఈ ఒడంబడిక అయిన తరువాత వల్లభాయి బొంబాయివచ్చి రాజకోట దివానుగారిని పదవినుండి తొలగించవలసిన పనియు లేకపోతే జరిగిపోయిన దానికంతా బ్రహ్మాండమయిన ఉద్యమం సాగుతుందని, సంస్థానాధీసుడికి హెచ్చరిక యిచ్చారు.

రాజకోట పోరాటములో ప్రజలు చూపిన త్యాగ ధైర్య సాహసాలవలన, పన్నుల నిరాకరణకుకూడ ఉద్యమం తయారయినమీదట రాజా లొంగివచ్చారు.

ఒరిస్సా సంస్థానాలు

ఢేంకానల్ సత్యాగ్రహం తీవ్రరూపం వహించింది, బ్రిటిష ఇండియాలోని ప్రజలు కూడా సంస్థాన ప్రజలకు సహాయము గావించారు. ఇంతలో మహాత్మా గాంధీ వద్దనుండి సంస్థానేతరులు సంస్థాన పోరాటములో పాల్గొనవద్దని కబురు వచ్చింది.

ఢేంకానాల్ సత్యాగ్రహంలో పాల్గొంటానని ఒరిస్సా శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా యిచ్చిన నాభా చౌదరీగారు యీమాటవిని సత్యాగ్రహ ప్రయత్నాన్ని విరమించారు. సంస్థానంలో సత్యాగ్రహానికై మనుష్యులను తయారుచేస్తారట! ఒకమూల వేలకొలది ప్రజలు పోరాటంసాగిస్తూంటే వానికి నాయకత్వం వహించి పోరాటం ద్వారా రాజకీయ చైతన్యాన్ని వృద్ధిచేస్తూ వివిధ దశలలోనుండి విజయానికి పోవలసినది బదులు దానిని పదలి యీ యనవ్యక్తసి సత్యాగ్రహులను సంస్థానం బయట తయారుచేస్తారనడం కొండపలంటుకొన్న తరువాత నూతులు త్రవ్వినట్లుంది.

టాల్చేరు మొదలగు సంస్థానాల నుండి ప్రభుత్వాల పోరు పడలేక సుమారు 30 వేలమంది ప్రజలు బ్రిటిష ఇండియా ప్రాంతంలోకి పారిపోయి వచ్చారు. "అముల"లో రోడ్ల ప్రక్క, చెట్లక్రింద నివాసం పెట్టుకొన్నారు. వీరిబాధల నివారణ విషయమై కాంగ్రెసు వర్కింగు కమిటీగాని, మహాత్ముడుగాని ఇంత వరకూ నోరు మెదపలేదు. పై సహాయం ఆపవలసిందని మాత్రం సూచించారు.

తిరువాన్కూరు

స్టేట్ కాంగ్రెసు తాను దివాన్‌పైచేసిన ఆరోపణలను మహాత్ముని సలహాపై ఉపసంహరించుకొంది. ఆ ఆరోపణలు సత్యమైనవేనని తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు నాయకులు ఇదివరలో గావించిన ప్రకటనలు కూడా ఉపసంహరించుకోవాలని సర్ సి. పి. రామస్వామిగారు పలికినారు. ఏదోవిధంగా స్టేట్ కాంగ్రెసు అణచాలని, దానిపై నేరాన్నారోపించాలనే దివాను ఆశ.

స్టేట్ కాంగ్రెసుపై నిర్బంధ విధానం ఏమీ తగ్గలేదు. పలుంటీర్లు అరెస్టు చేయబడుతూనే ఉన్నారు.

స్టేట్ కాంగ్రెసు దివానుపై వ్యక్తిగత ఆరోపణలను ఉపసంహరించు కొన్నప్పటికీ అతనిని అధికారంలో నుండి తొలగించాలని కోరుతూ ఇంకొక విజ్ఞప్తిని సమర్పించడానికి తాను నిశ్చయముగా నున్నానని స్టేట్ కాంగ్రెసు ప్రముఖులలో ఒకరగు కురువిల్లాగారు ప్రకటించేశారు. మైసూరు తిరువాన్కూరు వెళ్ళేటప్పుడు యే మార్గానపోయినా సరే తమ యిబ్బందులను వాటికి విన్నవించడానికి ప్రదర్శనాలు సాగించ యేయతాచున్నారు. మహాత్ముని సలహా ననుసరించడంవల్ల అనవసరముగా తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసులో ఇల్లా చీలిక కలిగింది. దీనికి కారణము గాంధీజీయే.

రాజకోట దివానును అధికారంలోని తొలగించవలసిందని వల్లభాయి కోరుతున్నారు. తిరువాన్కూరు దివానుపై ఆరోపణలను గాంధీజీ తీయించివేశారు. రాజకోట దివాను ఎంతో తిరువాన్కూరు దివాను అంతే. మరియే యితర దివానైనా అంతే. వీరందరూ బ్రిటిషు సామ్రాజ్యవాదుల చేతిలో కీలుబొమ్మలే. కనుక బాధ్యతాయుత ప్రభుత్వాలలో సంస్థానాలలో ఏర్పడి దివానులంటూ పోవలసిందే. దివానులని అవిషయమై యీ విషయమై వ్యత్యాసాన్ని చూపించడం అనవసరం.

యితర సంస్థానాలు.

కపుర్తల సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రభువంగీకరించారు రామదుర్గ ప్రభువు అంతేనన్నారు. నిజాము సంస్థానంలో పచ్చేజూలై నాటికి బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి అ ప్రభువంగీకరించి (మాంటేగూ సంస్కరణలవంటివాటిని) ఏర్పాటుచేస్తానన్నారు. ఇంమారు సంస్థానంలో బహిరంగసభలపై నున్న నిషేధాన్ని ప్రభువు తొలగించారు. కొల్హాపూరుంలోకూడ బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి ప్రభుత్వ అమోదాన్ని వెలిబుచ్చారు. కాని ప్రజలకు సరియగు వాగ్దానం లేకపోవుటచే పోరాటం ప్రారంభమవుతోంది. త్వరలోనే ఆయన లొంగవచ్చు ఈవిధంగా చిన్నచిన్న సంస్థానాల సమస్యలన్నీ సర్దుబాటు అవుతున్నాయి.

హైదరాబాద్

హైదరాబాద్ ఆర్యన్ లీగ్ సత్యాగ్రహాన్ని కొనసాగించడానికి నిశ్చయించుకొంది. వానికొక కార్యనిర్వాహకవర్గాన్నికూడ షోలాపూరులో జరిగిన మహాసభ ఏర్పాటుచేసింది

స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహాన్ని విరమించినా సంస్థానప్రభుత్వం తన నిషేధాజ్ఞలను ఉపసంహరించుకోలేదు. మహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించడానికైనా స్టేట్ కాంగ్రెస్‌కు గత్తి లేక అడ్డమవస్తుంది. సంస్థాన ప్రభుత్వపు అనుమతి లేనిదే ఏ బహిరంగసభగాని ఏరకమైన సమావేశంగాని జరపడానికే వీలులేదు. ఆఖరికి "బారసాల"కు (నామకరణకు) కూడా ప్రభుత్వ అనుమతిని పొందాలి.

వీటికితోడు హైదరాబాదులో పత్రికలపై నిషేధం ఎక్కువయింది. సంస్థానంలోకి ప్రభుత్వము అనుమతి నివ్వని పత్రికలనే కానివ్వాలని నూతన ప్రకటనను ప్రభుత్వం గావించింది. మిగతా వాటిపై నిషేధం చేసినట్లే దీనిభావం.

ఈవిధంగా పత్రికలు నిషేధింపబడి మీటింగులకు అవకాశం లేక, స్టేట్ కాంగ్రెసుపై నిషేధం తొలగకుండా నున్నప్పుడు మహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమాన్ని సాగించడం దుర్లభం. ఈ పరిస్థితులలో మహాత్ముని సలహా స్టేట్ కాంగ్రెసుయొక్క రాజకీయ జీవితాన్నే కుంటుపడ జేసింది స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహాన్ని ఆపి యుండకూడదు.

గతంగతః ఇప్పుడు సత్యాగ్రహం ఆగిపోయింది, ముందు కర్తవ్యం ఏమిటి?

ప్రస్తుత స్థితిలో మహాత్ముడిచ్చిన కార్యక్రమాన్ని ప్రచారం చేయడంకోసం పూనుకోవాలి. దీనికై గ్రామాలలో సభలు ఏర్పాటుచేసి హిందూ మహమ్మదీయ భేదం నామమాత్రమేనని వారి ఆర్థిక రాజకీయ స్థితిగతులు, సమస్యలు ఒకటేనని ప్రజాసామాన్యంలో యీ విభేదాలను ప్రోత్సహించి ప్రభుత్వాధికారులు వారిని చీలగొడుతున్నారని ప్రచారం చేయాలి. ఇదేవిధంగా ఇతర విషయాలను గూర్చి సభల ద్వారా ప్రచారంచేయాలి. కేవలం దీనివల్లనే ప్రజల హక్కులన్నీ కలుగుతాయనే భ్రమమాత్రం కలుగజేయకుండా బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడితేనేగాని గత్యంతరములేదని ప్రజలచే గుర్తింపచేయాలి. యీపని అంతా స్టేట్ కాంగ్రెసు పేరుతోనే సాగాలి. అది వెలిగించిన జ్యోతిని, ఆరిపోకుండా ఈలా నిలపాలి.

సంస్థానంలోసాగే యీ ప్రచారానికి ప్రభుత్వము వద్దనుండి ఏ ఆటంకం కలిగినా, బ్రిటిష్ ఇండియాలోని ప్రజలు వారికి సంపూర్ణ సహకారాన్ని గావించాలి.

రాజకోటలో సత్యాగ్రహం ఆగిపోయింది. తిరువాన్కూరు పోరాటం ఆపుచేయించడానికి గాంధీజీ ఒత్తిడి తెస్తున్నారు. హైదరాబాద్ ఆగిపోయింది. చిన్న సంస్థానాలలో సంస్థానాధీశులే ఏదోవిధంగా పరిష్కారం చేస్తున్నారు. ఢేంకానల్‌కు పైనుండి సహాయం ఆపివేయబడింది. ఈవిధంగా కొంచెం ఇంచుమించుగా సంస్థాన ప్రజా పోరాటం సర్దివేయబడుతోంది.

సంస్థాన ప్రజాశక్తిని ఎదుర్కోడానికి స్వతసిద్ధంగా సంస్థానాధిపతుల కేమీ శక్తిలేదు. బ్రిటిష్ ప్రభుత్వం సాయంచేస్తేకద్దు. లేకుంటే సున్న. బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఏదోవిధంగా కాంగ్రెస్‌తో రాజీపడి ఫెడరేషను అమలు జరిపితేనేగాని, తన యుద్ధ సన్నాహాన్ని సాగించలేదు. సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుకోసం సాగేపోరాటంలో తానేమీ కలుగ జేసుకోనని ప్రకటన చేసింది. విధానంలో మార్పులు ప్రభుత్వ ఏర్పాటుచేయడానికి సంస్థానాధీశులకు అధికారాన్ని ఇచ్చింది. దీనికి కారణం లేకపోలేదు. సంస్థానాలలోకూడ కనీసం బ్రిటిష్ యిండియాలో నున్నంత బాధ్యతాయుత ప్రభుత్వ మున్నైనా ఏర్పాటు చేసినమీదటనే ఫెడరేషనాసంగతి ఆలోచిస్తానని కాంగ్రెస్ తీర్మానించడం చేత సంస్థానాల్లో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడేటట్లుచేస్తే కాంగ్రెసును ఫెడరేషన్ అనే ఉచ్చులోకి లాగవచ్చునని బ్రిటిషు ప్రభుత్వం అనించి సంస్థానాలకు యీమార్పులకు అనుమతి నిస్తోంది. అల్లాగే కేంద్రంలోకూడా కొన్ని మార్పులు చేస్తే చేయవచ్చును.

సంస్థానాల పరిపాలనలో మార్పులు తెచ్చి కేంద్రంలో కొద్దిపాటి మార్పులుచేస్తేనే చాలును ఫెడరేషను ఆమోదించ వచ్చునని కొందరు కాంగ్రెసువాదులు అభిలషిస్తున్నారు. వీరి యీ భావాలను సామ్రాజ్యవాదులు పొగుడుతున్నారు. ఒక్కమాటు ఫెడరేషను నచ్చి చూడండి. నచ్చకపోతే తోసివేయవచ్చు నంటున్నారు.

కాని బ్రిటిష్ ప్రభుత్వముచే నిర్ణయించబడిన ప్రణాళిక ఆమోదించుట స్వయం నిర్ణయసూత్రానికి వ్యతిరేకం కనుక భారతదేశంలో వయసువచ్చిన ప్రతివ్యక్తిచేతా ఎన్నుకోబడిన ప్రతినిధులుగల కాన్స్టిట్యుయెంటు ఎస్సెంబ్లీచేత నిర్ణయించబడిన రాజ్యాంగ విధానాన్నే కాంగ్రెసు ఆమోదిస్తుందని కాంగ్రెసు తీర్మానించింది. అందుచే, సంస్థానాల పరిపాలనలో జరుగుచున్న మార్పులను, కేంద్రంలో జరుపబడే మార్పులను చూచి కాంగ్రెసువాదులు భ్రమపడి, ఫెడరేషన్‌ను ఆమోదించక, ప్రజాప్రతినిధి పరిషత్తుకా సమావేశానికై పోరాడవలసియున్నది. అందుకై నేను సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వానికై వ్యాపించియున్న పోరాటాన్ని అంతటితో సరిపెట్టక, ప్రజాప్రతినిధిపరిషత్సభా సమావేశానికై పోరాటంగా వృద్ధిచేయవలసి యుంటుంది. ఇంకా సంస్థానాలలోనూ బయటానున్న భారతీయులను కలపాలి. కాంగ్రెస్ మహాసభ యీ తరుణాన్ని వినియోగించుకొని పనిచేయకపోతే స్వాతంత్ర్య వుద్యమం మంటలో కలుస్తుంది. బ్రిటిష్‌వారిచే నిర్ణయించబడిన ఫెడరేషన్ భారతీయులకు పనికిరాదు. భారత ప్రజాపరిషత్ సభ ఏర్పాటు చేసినరాజ్యాంగమే భారతీయుల ప్రస్తుత ఆశయం. దీనికై పోరాటాన్ని వృద్ధి చేయవలసిన సమయమాసన్నమైంది. త్రిపుర కాంగ్రెస్ దీనికి పూనుకోవాలి.

జమీన్ రైతు రక్షణ వారం

జనవరి 12 నుండి 19 వ వరకు

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ విజ్ఞప్తి

జమీందారీ రైతు విచారణ కమిటీ రిపోర్టు వెలువడినదో లేదోగాని అప్పుడే జమిందార్ల ఆందోళన ప్రారంభమైనది. జమీందార్ల కనుకూలమైన పత్రికలు నివేదికను ఖండించుతూ వున్నాయి. కాంగ్రెసు శాసన సభ్యులే కొంతమంది ఖంగారుపడి పోతున్నారు. మంత్రులలోనే కొంతమంది నివేదికను చూచి తీవ్రమని అభిప్రాయపడుచున్నారు. ఈ పరిస్థితులలో కాంగ్రెసు శాసన సభ్యులకు, మంత్రివర్గమునకు జమీందార్లు వత్తిడి కలుగచేసి నివేదికలోని సారమును రైతులు పిండుకోకుండా చేయ ప్రయత్నించుటలో ఆశ్చర్యములేదు.

రైతుల కర్తవ్యమేమి?

ఈ పరిస్థితులలో రైతులు యెంత మెలకువగా యుండవలెనో చెప్పనవసరంలేదు. అందుచేతనే ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం, రైతులు యేమి చేయాలో ఒక కార్యక్రమమును నిర్ణయించినది. యెడతెగని ఆందోళన గావించి జమిందార్ల కాంగ్రెసు శాసన సభ్యులకును, మంత్రివర్గమునకు గావించుచున్న, గావించబోయే వత్తిడిని తొలగించి, ఖంగారుబడే శాసన సభ్యులను, వెనుకాడే మంత్రులను ధైర్య మొనర్చేటట్లు చేసి నివేదికలోని సారమును పొందేటట్లు తీవ్ర కృషి ప్రారంభమునుండే చేయాలని హెచ్చరించినది. 20 వ తారీఖున శాసన సభ సమావేశములోనే బిల్లు ప్రవేశపెట్టేటట్లు ఆందోళన చేయవలసినదిగాను, నివేదికలో లేని రయితాంగ అత్యవసర కోర్కెలను ఆ బిల్లులో చేర్చునట్లును తీవ్ర ఆందోళన చేయుటకును జమీన్ రైతుల అత్యవసర కనీస రక్షణలను నిలబెట్టుకొనుటకు జనవరి 12 నుండి 19 వ తారీఖు వరకూ రైతు సభలు, రైతు యాత్రలు విరివిగా జరిపించవలెననియు 20 తేదీన రైతు రక్షణ దినముగాను ప్రకటించినది. గాన రైతులు అందరు జమీన్ రైతు రక్షణ వారము జనవరి 12 నుండి 19 వరకు జయప్రదముగా జరుపవలెనని కోరుచున్నది.

రైతులు జమీన్‌రైతు వారములో ఏమిచేయాలి?

జనవరి 12 నుండి 19 వరకు ప్రతి గ్రామములో సభలు చేయాలి. సభలలో యీదిగువ సూచించిన తీర్మానమునుచేసి, తీర్మానమును ఆమోదించినట్లుగా గ్రామస్థుల సంతకములతోను, నిశానీలతోను తీర్మానముతో గూడిన అర్జీని శాసనసభాధ్యక్షులకు పంపించాలి.

అటువిమ్మట 10 గ్రామాల ప్రాతినిధ్యమునకు తక్కువ లేకుండా ప్రతిచోట రైతు సభలుచేసి ఆసభలలో గూడ యీదిగువను యివ్వబడిన తీర్మానమును ఆమోదింపచేసి వెంటనే టెలిగ్రాముద్వారాగాని, పోస్టు ద్వారాగాని ఆతీర్మానమును శాసనసభాధ్యక్షులకు పంపించవలెను. సభకు ముందు ఆ పది గ్రామాలలోనున్న ప్రచారకులు యిప్పటినుండీ ఆసభ తాలూకు గ్రామాలన్నిటిలోను సభలుపెట్టి సభ జరుగునాటికి ఆగ్రామములోని ప్రజలలో హెచ్చుమంది సభకు వచ్చునట్లు యేర్పాటు చేయాలి. ప్రతి గ్రామమునుండి సభకు రైతు భజనలుచేయుచు తండాలు తండాలుగా ప్రజలు వచ్చునట్లు ఆ గ్రామములలోని ప్రచారకులు చూడాలి. తాలూకా, జిల్లా సభలు జరుపుటకన్న యీవిధముగ ప్రతి 10, 15 గ్రామాలకు సభలు రైతు రక్షణ వారములో విరివిగా జరుగునట్లు ప్రచారకులు చూడాలి. ఆసభా తీర్మానములు తప్పక ఆరోజుననే అనగా జనవరి 19 ఏ తారీఖు లోపలనే శాసన సభాధ్యక్షునకు చేరునట్లు చూడాలి.

యాత్రలు యెట్లు జరుపాలి?

తాలూకా ఆఫీసు ప్రాంతస్థులు యేరోజున తాలూకా ఆఫీసుకు యాత్ర చేసెదరో ఆరోజుకు వారం రోజులు ముందుగనే ఆ తాలూకా ఆఫీసు వుద్యోగికి ఆయాత్రకు బాధ్యత వహించిన ప్రచారకులు పంపవలెను. యాత్ర యే ఆఫీసుకు జరిపెదరో ఆ ఆఫీసు చుట్టూ 10, 15 మైళ్లలోనున్న గ్రామాలలో ఆ తాలూకాలోని ప్రచారకులు యాత్రకు ముందుగనే అనగా కనీసం 10 రోజులు ముందుగ ఆయా గ్రామాల ప్రతి గ్రామములో సభచేసి యాత్ర వుద్దేశ్యములను, యాత్రలో తాలూకా ఆఫీసరుకు యే విషయములను తెలియజేయవలెనో గ్రామస్థులకు తెలియచెప్పి యాత్రరోజుకు అందరు యాత్రలో పాల్గొనవలసినదిగాను, తాలూకా ఆఫీసుకు రావలసినదిగాను రైతులకు తెలియచెప్పవలెను. యాత్రరోజుకు ముందుగనే యాత్రా సందర్భములో చేయవలసిన తీర్మానమును గ్రామస్థులకు తెలియచెసి, ఆ తీర్మానముతోపాటు ప్రతి గ్రామమునకు ఆగ్రామ ప్రత్యేక యిబ్బందులతో గూడ కూడిన యొక ప్రత్యేక అర్జీని గ్రామస్థుల సంతకాలతో ప్రతి గ్రామమునకు తయారు చేయవలెను. ఈపని అంతా చేసిన తదుపరి యాత్రరోజుకు తాలూకా ఆఫీసుకు ప్రతి గ్రామమునుండి సాధ్యమైనంత హెచ్చుమంది వచ్చేటట్లు చేయాలి. ఈవిధంగా ఆ తాలూకా ఆఫీసుకు చుట్టూ 10, 15 మైళ్ళ దూరములోనున్న ప్రతి గ్రామమునుండి వచ్చిన ప్రజలతోగూడిన యాత్రను తాలూకా కచ్చేరికి తీసుకుపోయి అయా గ్రామాలనుండి తెచ్చిన ప్రత్యేక మెమోరాండములను అన్ని గ్రామాల అర్జీలను కచ్చేరి ఆఫీసరుకు యిచ్చి ప్రత్యేక యిబ్బందులగూర్చి విపులముగా ఆఫీసరుకు తెలియచెప్పవలెను. ఆనాటి సాయంకాలము తాలూకా పట్టణములో వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలతో గూడిన ప్రదర్శనములతో యొక బహిరంగ సభ గావించి ఆసభలోగూడ నివేదిక గూర్చి తీర్మానం గావించి తీర్మానమును ఆరోజుననే శాసనసభాధ్యక్షునకు పంపవలెను. యాత్ర రోజునాటికి ఆ తాలూకాలో రైతు రక్షణవారంలో పలుచోట్ల జరుపబడిన రైతు సభల నుండి గూడ ప్రతినిధులు వచ్చి ఆగ్రామాల రైతుల కోర్కెలు గూడ తెలియజెప్పవలెను. జనవరి 19 వ తేదీలోపల రైతు యాత్రలు, రైతు సభలు జరువవలెను.

రైతు రక్షణ దినము.

20 వ తేదీ రైతు రక్షణ దినముగా పరిగణించాలి. ఆరోజున యిదివరలో సభలు చేసియున్నప్పటికిని ప్రతి గ్రామములో సభలుచేసి సభలో తీర్మానమును ఆమోదింపచేసి వెంటనే సభవారి కోర్కెలను ఆమోదమును టెలిగ్రాము ద్వారా పంపవలెను. ఈరోజున అర్జీలుగాని, గ్రామస్థుల సంతకములతో గూడిన మహజర్లుగాని పంపనవసరము లేకుండా నివేదికను, నివేదికకు ఆంధ్రరాష్ట్ర రైతు సంఘంచేసిన సూచనలున్నూ, బలపరుస్తూ వాటినాధారముగగొని తయారుచేసిన బిల్లు ఆరోజున జరుగబోయే శాసనసభా సమావేశములోనే తప్పకుండా ప్రవేశపెట్ట వలసినదిగా కోరుచూ టెలిగ్రాములు పంపవలెను. ఆరోజున సాధ్యమైనంతగా హెచ్చుగా టెలిగ్రాములే పంపవలెను. ఈవిషయమే బాగుగా గుర్తుపుంచుకోవలెను,

రైత్వారీ ప్రదేశాల్లోకూడా రైతురక్షణ యాత్రలు జరపాలి

ప్రతి సంవత్సరము జరుపబడుచున్నట్లే రైత్వారీ ప్రదేశాలలోకూడా రైతు రక్షణ యాత్రలను మామూలుగానే జనవరి 12 నుండి 19 వరకు జరుపవలెను. ప్రతి గ్రామములోను సభలను జర్పి, తమ స్థానిక కష్టాలను గూర్చి ఒక మెమోరాండమును తయారుచేసి జమీన్ రైతుల అత్యవసర కోర్కెలకు తమ సంపూర్ణ సానుభూతిని తెలియచేయవలెను. ఈ సభా తీర్మానమును మద్రాసు శాసన సభాధ్యక్షునకు వెంటనే పంపవలెను. తర్వాత ఒక నిర్ణీత దినమునకు రైతులు తాలూకా ఆఫీసువద్దకు తండోప తండలుగా వెడలి మెమోరాండమును సమర్పించి, జమీన్ రైతుల కోర్కెల గూర్చి తమ ఆమోదాన్ని తెలియజేయవలెను. ది 20 న సభలు జర్పి, ప్రకాశం కమిటీ రిపోర్టుకున్నూ, ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘ సూచనలకున్నూ తమ ఆమోదాన్ని తెల్పి ఆ తీర్మానములను టెలిగ్రాముల ద్వారా శాసన సభాధ్యక్షులకు పంపవలెను.

సభా తీర్మానము.

అన్ని సభలలో చేయు తీర్మానములు తమ ఆశయములను దిద్ది వెల్లడిస్తూ, తాత్కాలికావసరం కొరకై కమిటీ సూచనల నంగీకరిస్తున్నట్లును, ఆ సూచనలకై నను కొన్ని సవరణలను చేయవలెననియూ తెల్పుచూ, సవరణలను క్రింద సూచించవలెను. తీర్మాన మే విధముగా ఉండవలసినది ఈ క్రింద ఒక నమూనా ఇవ్వబడుచున్నది.

గౌ॥ బులుసు సాంబమూర్తిగార్కి,

మద్రాసు శాసన సభాధ్యక్షులు, పోర్టు, మద్రాసు.

అయ్యా,

ఈ క్రింద ఉదహరింపబడిన గ్రామాల రైతులు ....అధ్యక్షతను ది.............సమావేశమై గావించిన తీర్మాన నకలు తమకు పంపుకొనుచున్నాము.

తీర్మానము "జమీన్‌దారీ విధానము రైతు శ్రేయస్సునకు హానికరము. అట్టి విధానము రద్దు పర్చని యీ చట్టం రైతులకోర్కెల నీడేర్చిజీవనమును శాశ్వతముగా అభివృద్ధి పర్చజాలదు. ప్రకాశం కమిటీ నివేదికలో

సూచనలు జమీన్‌దారి విధానమువల్ల అంతరించిన మా అనాది సిద్ధములగు హక్కులను కొంతవరకు తిరిగి పునరుద్ధరించగలవని మేము నమ్ముచున్నాము. ఇట్టి అభివృద్ధి కరమైనట్టి రైతాంగమునకు కొంత వరకు మేలు గలిగించు సూచనలు చేసిన ప్రకాశం కమిటీవారికి హృదయపూర్వక కృతజ్ఞతా వందనములు. అయినను యీ సూచనలకు రైతుల అత్యవసర కోర్కెలను ఈడేర్చుటకై కొన్ని సవరణలు గావింపవలసి యున్నది. ఇందులకై ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం కొన్ని సవరణలు సూచించియున్నది. ఆం॥ రా॥ రైతు సంఘం ఈక్రింది సూచనలతో మేము పూర్తిగా ఏకీభవించుచున్నాము. వాటిని ఈ క్రింద ఉదహరించు చున్నాము. ఈ క్రింది సవరణలతో కూడిన కమిటీ సూచనలను బిల్లు రూపకముగ జనవరి 20 వ తేదీన జరిగే అసెంబ్లీ సభా సమావేశములో ప్రవేశపెట్టవలసి నదిగా కోరుచున్నాము.

సూచనలు

1. మద్రాసు యెస్టేటు ల్యాండు రివిన్యూ బిల్లు కొంత కాలపరిమితికి లోబడి జరిగిపోయిన అంశములకుకూడ వర్తించవలెను. ("రిట్రాస్పెక్టీవు యఫెక్టు కూడ వుండవలెను")

2. జమీందారీల అవిభాజ్యపు చట్టం (ఇంపార్టబిల్ యస్టేట్సు ఆక్టు) రద్దుకావలెను.

3. (a) ఈచట్టము పర్లాకిమిడి. విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలలోని ఏజెన్సీ జమీందారీ, ముఠాదారీ ప్రాంతములకు కూడ వర్తించవలయును.

(b) మద్రాసు ఏజన్సీ ఇంటరెస్టెడ్ అండ్ ట్రాన్సపర్ ఆక్టు 1 ఆఫ్ 1917 ను జమీందారీ యేరియాలలో కూడ కొండజాతుల ప్రజలను భూమినుండి తొలగించకుండ వుండునట్లు మార్చవలెను.

4. లాండుహోల్డరు అనే శబ్దములో యిజారాదారుని చేర్చకూడదు.

ఈనాములు

5. ఈనాం రైతులకు సంబంధించినంత వరకు వారి హక్కులను కాపాడే మరియొక చట్టం నిర్మింపబడువరకును ప్రస్తుతపు యస్టేటు ల్యాండు ఆక్టులోని సదరు భాగములు రద్దుగాకుండ నిల్చి యుండవలెను.

పట్టాలు

6. జాయంటు పట్టాలు విధిగా విడదీయబడవలెను ప్రభుత్వోద్యోగులు పట్టా ట్రాన్సపర్ రిజష్టరులను, కిరణముల ద్వారా తయారుచేయించి ప్రతి గ్రామములోను జరిగే అన్యాక్రాంతములు, విభాగములు, వారసత్వములు వగైరాల క్రింద విడిపోవలసిన ఈ జాయంటు పట్టాలు ఎప్పటికప్పుడు ప్రస్తుత భుక్తమునకు అనుకూలముగ విడదీయించవలెను.

శిస్తు వసూలు

7. (1) రైతుయొక్క శిస్తు బకాయికై భూమి మీదనున్న పంటతప్ప రైతుయొక్క యే చరాస్తిని జప్తు చేయరాదు.

(2) శిస్తు వసూళ్ళు ఫిబ్రవరి 10 వ తేదికి ముందు ప్రారంభించకూడదు.

(3) జూన్ 30 వ తేదీలోపు జప్తులను ప్రారంభించరాదు

(4) జమీందారులకు రైతులకు లాండు రివిన్యూ తగాదా విషయములోను, శిస్తు వసూలు విషయములోను, తదితర తగాదాలలోను విచారణ చేయుటకు జిల్లా కొకటైన సంచారపు లాండు కోర్టును స్థాపించవలెను

(5) అన్ని ఎస్టేటులలోను ఒకేమాదిరి రివిన్యూ లెక్క లుంచవలెను

(6) వరుపువలనగాని, ముంపువలనగాని రైతునకు సాధ్యముగాని యెట్టి యితర పరిస్థితుల వలనగాని పంటలు పోయినప్పుడు శిస్తును కాపుచేయుటకు, మాపు చేయుటకును రైతులకు చట్టబద్ధముగ హక్కులు ప్రకటించవలయును. 4 అణాలకుగాని, అంతకు తక్కువగాని పండిన పంటలకు పూర్తి రిమిషన్ యిప్పించవలయును

(7) ఈ చట్టము అమలు వచ్చు తేదీకి నిల్వయున్న శిస్తు బాకీకి సంబంధించిన ప్రోనోట్లు, కోర్టు డిక్రీలు వగయిరాలలోని బాకీ మొత్తములో ఈ చట్టం ప్రకారం యివ్వ నిర్ణీతమైన శిస్తులకు పై బడిన బాకీ మొత్తంను రద్దుచేయవలెను. రైతుల కష్టసుఖములు చెప్పుకొనుటకు ప్రతిసంవత్సరం తప్పనిసరిగ రివిన్యూ సంవత్సరము ఆఖరున జమాబంది యుండవలెను.

జలాధారములు.

8. (1) జలాశయములన్నింటిని పరిశీలించి ప్రస్తుతము, మరమ్మతులోనున్న, జలాధారముల నన్నింటిని ఆక్టు అమలులోకి వచ్చినప్పటినుండి మూడు సంవత్సరముల లోపల సాగుకు పూర్తిగ వుపకరించు లాగున రైతులయొక్క అర్జీలతో నిమిత్తం లేకుండగనే ప్రభుత్వమే స్వయముగ జమీన్‌దారుతో నిమిత్తం లేకుండా బాగుచేయించవలెను. ఇందుక్కు ఒక ఇంజనీరింగు కమీషనును యేర్పర్చి వాటికైన ఖర్చును జమీందారు నుండి వసూలు చేయవలెను. ఇట్టి మరమ్మతులు జరిగే కాలములో శిస్తులు కాపుచేయుటకును, మెరక పైరులు మాత్రమే సాగుచేయుటకు వీలైనయెడల మెరక రేట్లకు మార్చుకొనుటకు అవకాశముండవలెను.

(2) ప్రతి యస్టేటుకు తప్పని సరిగ జలాధారములను యేటేట మరమ్మతు చేయించుటకు, అభివృద్ధి పరచుటకు ప్రతి యస్టేటులోను యొక జలాశయనిధిని ప్రభుత్వమే యేర్పర్చవలెను.

(3) జలాశయములు సక్రమ పద్ధతిని, తరగతులుగ విభజింపబడవలెను. (క్లాసిఫికేషన్ చేయబడవలెను.)

(4) ఇకముందు జలాశయముయొక్క నీటి పట్టుబడి సామర్థ్యమునుబట్టి సదరు జలాశయము క్రింద ఆయకట్టు నిర్ధారణ చేయవలెను. ఆయకట్టు పెంపుదల చెసే యెడల, ఆయకట్టుకు చాలినంత జలాధారమును పెంపొందించవలెను.

సర్వే సెటిల్‌మెంటు.

9. ఆక్టు అమలులోనికి వచ్చినప్పటినుండి ఒక సంవత్సరం లోపల సర్వేగాని యస్టేటులన్నింటిని 1923 సం॥పు మద్రాసు సర్వే అండ్ బౌండరీస్ ఆక్టు ప్రకారం సర్వే చేయించి సర్వే రికార్డులు వుంచునట్లుగ చట్టరీత్యా అధికారముండవలెను. ఇందులకైన ఖర్చును రైతులపై విధించరాదు.

హక్కుల రికార్డు.

10. ఈ సర్వే సందర్భములోనే రైతుకు గల నీటి మామూళ్లు, ఒనర్లు, దారి హక్కులు తదితర ఆచార, అవుసర స్వాభావిక మొదలయిన హక్కులన్నియు సదరు హక్కుల రికార్డులో స్పష్టపర్చవలెను.

సాముదాయక భూమి కేటాయించాలి? ఈ సర్వేలోనే గ్రామ సాముదాయపు భూములు (అనగా పుంతలు, డొంకలు, స్మశానము, మందబైళ్లు, గ్రామకంఠములు, చెర్వులు, కాలవలు, పోరంబోకులు) యెట్టి కాలదోషముతో నిమిత్తం లేకుండా ప్రత్యేకించి ఆప్రకారము గ్రామ లెక్కలలో నమోదు చేయించి ఆయా సాముదాయక అవుసరముల నిమిత్తము ఉపయోగ పరిపించవలెను. ఒకసారి సాముదాయక ఉపయోగములోనున్న భూమి అది యేవిధముగ అదిని పుట్టబడినను యల్లప్పుడు సాముదాయకమునకే యుండవలెను.

అడవులు, కొండలు

11. జమీందారీ అడవుల కొండల సమీపములో యున్న గ్రామముల సదరు ఆయకట్టు, పశు సంఖ్యను బట్టిన్ని సదరు గ్రామ అవుసరములనుబట్టిన్ని తగినంత విస్తీర్ణమును రైతుల ప్రచార బద్ధమైన మేత మేపుకొనుట, కట్టెలు కొట్టుకొనుట ద్వారా హక్కుల వగైరాల నిమిత్తం. రైతుల ఉపయోగనిమిత్తం అడవులను, కొండలను కేటాయించవలెను. యిప్పుడు పట్టాలు యివ్వబడినగాని, స్వయంగా ఆక్రమించిగాని, జమీందార్లు వశంచేసుక్కున్న అడవి, కొండ ప్రదేశములన్నిటిని రద్దుజేసి సదరు ప్రదేశములు సాముదాయక ఉపయోగం నిమిత్తం ప్రత్యేకింపబడవలెను.

లంకలు

12. లంక శిస్తులన్ని ఆక్టు ప్రకారం నిర్ణయము కావలెను. పట్టాలోనున్న లంకపరిమితి, లంక నదీపాతమైనప్పుడు తిరిగి అది తేలినవెంటనే ఆపరిమితి సదరు పట్టాదారునకు చెందవలెను. సదరు లంక నదీపాతమైన భాగమునకు శిస్తు రిమీషను హక్కుండవలెను. పై షరతులకు లోబడి యుండి క్రొత్తగ తేలే లంకలన్నియు సదరు ప్రదేశములోని సేద్యము చేసుకొనే పేదప్రజలకు సాగునిమిత్తం పట్టా లివ్వవలెను. లంక పోరంబోకులలో రైతుల పశువుల ఉచిత మేత హక్కులు వగైరా లుండవలెను. లంకలోనుండి మురుగు నీరు పోవుటక్కు మురుగు యేర్పాట్లుండవలెను. పట్టా లంకలేగాని, పాటలంక లుండకూడదు. లంక రైతులకుకూడ పైన తెలిపిన ప్రకారం రిమీషన్ హక్కులుండవలెను. లంకలను పెంచుటలో ప్రస్తుతమున్న లంకలకు ప్రమాదము కలుగకుండా పెంచే నిబంధన లుండాలి.

స్వంత కమతములు

13. యే జమీందారునకును, జలాశయముల మీద శిస్తు వసూలునకు అధికార మున్నంతవరకు శేరీ లేక స్వంత కమతము లుండరాదు. సదరు జలాశయముల మీద హక్కు తొలగింపబడినను, లేకున్నను, యేపరిస్థితులలోను, యే జమీందారునకు 50 యకరములకన్న హెచ్చు స్వంత కమతముగాని, శేరీభూమిగాని యుండరాదు.

సదరు హద్దుకన్న హెచ్చు స్వంతకమతము లేక శేరీ భూమిగల జమీందారుల కౌలుదార్లకు జిరాయితీ హక్కులు సంక్రమింపజేస్తూ అట్టి కౌలుదారులకుకూడ ఈఆక్టు వర్తించునటుల చేయవలెను. స్వంత కమతములను రద్దుగావించి ప్రభుత్వమే సదరు స్వంత కమత భూములను వశపర్చుకొని వ్యవసాయమునకు అలవడిన పేదప్రజలకు సాగు చేసుకొనుటకు సహకార పద్ధతులపై సాగుకు యివ్వవలెను. పైసూత్రం ప్రకారము జమీన్‌దారులకు విడిచిపెట్టిన 50 యకరముల స్వంత భూమిని కౌలుకిచ్చినచో కౌలుదారును కనీసం 5 సం. లైనను సదరు భూమినుండి తొలగించరాదు.

వేలములో జమీందారులు కొన్న భూములు.

(Bought-in-lands)

14. ఇట్టి భూములను జమీన్‌దారు తన పాట మొత్తమును సదరు భూములను సాగుచేయుట ద్వారా గడించునంత వరకు స్వాధీనములోనే వుంచుకొనవచ్చును. కాని యే పరిస్థితులలోను తన స్వాధీన కాలము 3 సం॥ల కన్న మించరాదు. 3 సం॥లయిన పిదప ఆ భూమిని సదరు వెనుకటి జిరాయితీ దారునకే ఆక్టు షరతులకు లోబడి సదరు భూములయొక్క పట్టాలను యివ్వవలెను.

లాండు రివిన్యూ కోర్టులలోగాని, అపీలు కోర్టులో గాని రైతుల పక్షమున సమిష్టిగగాని, వ్యక్తిగగాని వ్యవహరించుటకు రైతులిష్టమొచ్చిన వారిని తమ తరపున యేజెంటుగ వ్యవహరించుటకు చట్ట బద్ధమయిన అంగీకారముండవలెను.

పశ్చిమ కృష్ణా కాంగ్రెసు నాయకుల రాజీనామాలు

(మా ప్రత్యేక విలేఖరి)

పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు వ్యవహారాలలో రాష్ట్ర కాంగ్రెసు సంఘాధికారులు జోక్యం కల్గజేసుకొంటూ ఒక మైనార్టీ గ్రూపుకు జేయూతనిస్తూ జరిపినటువంటి అక్రమమైన తతంగమునుగూర్చిన్ని, జిల్లా కాంగ్రెసు సంఘము ద్వారా జేర్చబడ్డ 35372 సభ్యుల సభ్యత్వాన్ని ఒక కుంటిసాకుపై రద్దుపర్చుటనుగూర్చిన్ని తమ అనుచరులతో, జమీందార్ల ధన సహాయముతో జేర్పించిన 29872 సభ్యుల సభ్యత్వాన్ని అంగీకరించుటను గూర్చిన్ని ఆలోచించుటకై ది 30-12-38 న గన్నవరంలో ప॥ కృ॥ జిల్లా కాంగ్రెసు సంఘ సాధారణ సమావేశము జర్గింది. సంఘాధ్యక్షులగు పేట బాపయ్యగారు, అన్నె అంజయ్యగారు, కాట్రగడ్డ వెంకట నారాయణరావు M. L. A. గారు మున్నగు ప్రముఖులతో సహా సుమారు 45 మంది సభ్యులు హాజరయినారు. అక్రమాల కన్నిటికి కారకులయిన మైనార్టీ పార్టీవారు, ఒకరిద్దరు తప్ప, ఎవ్వరును ఈ సమావేశానికి హాజరు కాలేదు. బహుశః వారి ఉద్దేశంలో ఇది జిల్లా కాంగ్రెస్ సంఘం కాదు కాబోలు! బెజవాడ కో-ఆపరేటివ్ యూనియన్ ఆఫీసులో ఏ నల్గురో కూర్చుని వేలి ముద్రలు వేసి కాంగ్రెసు సభ్యత్వాన్ని సృష్టించిన ముఠాయే జిల్లా సంఘము కాబోలు! లేక రాష్ట్ర సంఘాధికారుల సహాయమున తాము జరిపిన అక్రమాలన్నియు ఒక్కటొక్కటిగా జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు బయట పెట్టుతూవుంటే, ఆ దృశ్యాన్ని చూచు అవమానము పొందుటెందుకని ఊహించిరి కాబోలు!

అధ్యక్షులగు పేట బాపయ్యగారు సభను ఉపక్రమించుచూ జిల్లాలోని మైనార్టీ గ్రూపు సహాయముతో రాష్ట్ర సంఘాధికారులు చేసిన అక్రమాలు అవకతవకలు సవిస్తరంగా తెలియజేశారు. ఈ అక్రమాలు జరుగుటకు మూలకారణం రాష్ట్ర సంఘాధికారులే యనిరి. జిల్లా కాంగ్రెసులోని మెజార్టీ పక్షము తమకు రాష్ట్ర కాంగ్రెసు కార్య సంఘ ఎన్నికలలో ఓటుజేయక ఆచార్యరంగా, సుందరయ్యగార్లకు ఓటు జేయుటవల్లను, తమ కనుకూలురగు జమీందారీల ఎస్టేట్లులో కూడా రైతు ఉద్యమాన్ని ప్రోత్సహించుటవల్లను, తమ అనుచరులయిన జమీందారీ పక్షీయులను, స్వార్థపరులను రాబోవు జిల్లా బోర్డు వగయిరా ఎన్నికలలో కాంగ్రెసు తరపున నిలబెట్టుటకు అంగీకరించదను భయంవల్లను, ఏ విధంగానైనా ప్రస్తుత జిల్లా కాంగ్రెసు సంఘాన్ని విచ్ఛిన్నము చేయుటకై రాష్ట్ర కాంగ్రెసు సంఘాధికారులు పన్నిన పన్నుగడయే ఈ అక్రమాలకు మూల ప్రోత్సాహమని విశదపర్చారు. అందువల్లనే జిల్లా కాంగ్రెసు ద్వారా జేర్చబడిన 35372 సభ్యుల సభ్యత్వాన్ని రద్దుచేశారని తెలియపర్చారు. డబ్బు బ్యాంక్కులో వేయలేదను సాకు జిల్లా కాంగ్రెసు సంఘాన్ని విచ్ఛిన్నం జేయుటకై నిమిత్త మాత్రముగా తీసుకొన్నారన్నారు. అటుపిమ్మట కాట్రగడ్డ నారాయణరావుగారు, నండూరి ప్రసాదరావుగారు, మాదల వెంకటప్పయ్యగారు మొదలగువారు ముందు కర్తవ్యమును సూచించుచు ప్రసంగించిరి.

సభ యంతయు ముక్తకంఠంతో రాష్ట్ర కాంగ్రెసు సంఘాధికారుల చర్యలను గర్హించుతూ వుంటే, ఒక మూలనుండి 'నేను అంగీకరించుటలేదు' అనే సన్నని ఎలుగు విన్పించింది. వా రెవరా అని పరకాయించి చూస్తే గరికపాటి కృష్ణమూర్తిగారు. వారి అనంగీకారానికి కారణమల్లా ఒక్కటే; మన పై అధికార్లు అక్రమాలు చేస్తే మనం వాటిని మరీ పైన ఉన్న సంఘాలకు తెల్పాలి గాని. వాటిని అక్రమమనీ, అశాస్త్రీయమని నిర్ధారణచేసి పై సంఘాలకు తెల్పటం మంచిది కాదు అనేదే. "మళ్ళీ పై సంఘాలకు అప్పీ లెందుకయ్యా. న్యాయాన్యాయ విచక్షణుడగు పరమేశ్వరుడు లేడూ, మాజిల్లాకాంగ్రెసు కార్యదర్శిని నడిబజారులో బెజవాడ కాంగ్రెసు కమిటీ సభ్యుడు కొట్టితే, రాష్ట్ర సంఘానికి తెలియజేస్తే, "అది కాఫీహోటలు తగాదా మాకు జోక్యం లేదు" అని రాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు చెపితే, ఏమి చేసాం, తూర్పుగా తిరిగి దణ్ణం పెట్టాలా" అన్నారు ఒకరు కృష్ణమూర్తిగారి నుద్దేశించి. అటు పిమ్మట ఈ క్రింది ముఖ్యమైన తీర్మానములు, ఒక్క గ॥ కృష్ణమూర్తిగారి వ్యతిరేకతతో, సభవారిచే ఆమోదింపబడ్డాయి.

1. పశ్చిమ కృష్ణాలో కాంగ్రెసు సభ్యులను జేర్పించుటలోను, అటుపిమ్మటను జిల్లా, రాష్ట్ర కాంగ్రెసు సంఘముల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరముల నన్నిటిని సమగ్రముగా తెలుసుకొని ఇందు విషయమై జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము వా రవలంబించిన వ్యవహారములను, ది 8—12—38 వ తేదీన జరిగిన వారి సమావేశము యొక్క 3, 4 తీర్మానములను ఈ సంఘమువారు అంగీకరించుచున్నారు.

సదరు తీర్మానములను గమనించకుండా, తాము నేరుగా తీసుకొన్న 29872 సభ్యుల సభ్యత్వాన్ని అంగీకరించుటయున్ను, వాటి తాలూకు రాష్ట్ర సంఘము వద్దనున్న సొమ్మును పంపినచో దానిని జిల్లాసంఘమునకు వచ్చిన సొమ్ముతో కల్పి మొత్తపుసొమ్మును బ్యాంకిలో వేయుదుమని జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గము తమ తీర్మానంద్వారా తెలియపర్చినప్పటికిన్ని తమవద్ద నున్న సొమ్మును పంపకుండా, ఆ విధంగా మొత్తపు సొమ్మును బ్యాంకిలో వేయుటకు విలుకల్గజేయకుండా, పైపెచ్చు, జిల్లాసంఘము తమవద్ద నున్న సొమ్మును బ్యాంకిలో వేయలేదను మిషపై 35372 సభ్యత్వాన్ని రాష్ట్రకాంగ్రెసు సంఘాధికారులు రద్దుచేయుటకున్ను ఈ సంఘమువారు తమఅసమ్మతిని తెలియజేయుచున్నారు.

ఇందువిషయమై సమగ్రమగు విచారణను జరుపుటకై నిష్పాక్షికమగు ఒక కమిటీని నియమించవలెననియు, అంతవరకు రాష్ట్ర కాంగ్రెసు సంఘాధికారుల చర్యలను రద్దుచేస్తూ ఈ జిల్లాకు సంబంధించిన ఎన్నికలను నిలుపవలసినదిగా ఈ సంఘము వారు అఖిల భారత కాంగ్రెసు సంఘమువారిని కోరుచున్నారు.

2. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు నేరుగా 29872 సభ్యుల దరఖాస్తులను తీసుకొని,జిల్లాకాంగ్రెస్ సంఘంవారు చేసిన ఆక్షేపణల నన్నిటిని త్రోసి పుచ్చి, ఆసభ్యుల నంగీకరించుటలోను, జిల్లాసంఘ కార్యాలయమునకు చేరిన 35372 సభ్యుల సభ్యత్వమును బ్యాంకులో డబ్బు వేయలేదనే నెపంతో రద్దు చేయుటలోను అనుసరించిన పక్షపాతసహితమగు వ్యవహారములను సమగ్రముగా విచారించుటకున్ను, సక్రమమైన ఎన్నికలు జరుగునట్లు చేయుటకున్ను అఖిలభారతకాంగ్రెసు సంఘము పూనుకొని నిష్పాక్షికమైన ఒక కమిటీని నియమించి విచారణను పూర్తి చేయువరకు వలయు వ్యవహారమును నడుపుటకు ఈక్రిందిసభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించడమైనది. సదరు కమిటీకి రద్దు చేయబడిన 35372 సభ్యుల తాలూకు ఖర్చులుపోను నిల్వయున్న సొమ్మునున్ను, అవసరమగు కాగితములను స్వాధీనపర్చుటకున్ను. ఆ కమిటీవారు ఈ సొమ్మును కమిటీ కన్వీనరుద్వారా వెంటనే బ్యాంకులో నిల్వచేసి అవుసరమగు ఖర్చులు చేయుటకు అధికారమిచ్చుటకున్ను ఈసంఘమువారు తీర్మానించుచున్నారు.

కమిటీ సభ్యులు

1. పేట బాపయ్య 2. కాకాని వెంకటరత్నం 3. అన్నె అంజయ్య 4. జంధ్యాల పూర్ణయ్య శాస్త్రి 5. సుంకర సూర్యనారాయణ 6. అ॥ వెం॥ సీతారామారావు 7. రేపాల బుచ్చిరామశేషయ్య 8. కిలారు గోపాలకృష్ణయ్య 9. ముక్కామల నాగభూషణం 10. పొన్నం వీరరాఘవయ్య 11. పర్వతనేని వెంకటసుబ్బయ్య 12. నర్రా శ్రీరాములు 13. గుంటక పుల్లారెడ్డి 14,వట్టికొండ లక్ష్మయ్య 15. సుంకర రాజయ్య,

3. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధికారులు మన జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గము ది8-12-38 న సమావేశములో, డబ్బును బాంకులో వేయుటకు సంబంధించుచూ చేసిన 4 వ తీర్మానమును పురస్కరించుకొని ఎందుకు చర్య తీసుకొనగూడదో ది 31-12-38 లోగానే తెల్పవలసినదిగా జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్ష కార్యదర్శులకున్ను, వర్కింగు కమిటీ సభ్యులకున్ను ది 26-12-38 గల రిజిష్టరు నోటీసు నివ్వడమున్ను, అధ్యక్ష కార్యదర్శులకు మాత్రము వేరుగా ఆంధ్రరత్న భవనమును కాళీ చేయలేదను మరొక కారణమును కూడా జతపర్చడమున్ను మన జిలా కాంగ్రెసు సంఘమును మిక్కిలి అగౌరవ పర్చునట్టివిగా నున్నవి గనుకను, సభ్యులకు రద్దుచేసిన విషయంలో రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులగు డా॥ పట్టాభి సీతారామయ్యగారి స్టేటుమెంటుగా 28-12-38 తేదీ ఆంధ్ర పత్రికలో ప్రకటింపబడిన స్టేటుమెంటు యదార్థ విషయములను మరుగుపర్చుచూ పక్షపాత దృష్టితో కూడుకొని యున్నది గనుకను ఈ సంఘమువారు తమ తీవ్ర అసమ్మతిని తెల్పుటకుగాను జిల్లాలోని రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులున్నూ, జిల్లా కాంగ్రెసు సభ్యులున్నూ తమ సభ్యత్వములకు వెంటనే రాజీనామాల నీయవలసినదిగా సూచించుచున్నారు. (తీర్మానానుసారం, సుమారు 50 మంది జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులురాజీనామాలిచ్చారు.)

జర్మనీ, ఇటలీ యుద్ధవిమానాలు ఇంగ్లండు, ఫ్రాంసుల యుద్ధ విమానాలకన్న 6 రెట్లు ఎక్కువ అని అమెరికా ప్రభుత్వానికి తెలియ వచ్చింది. ప్రతినెలా జర్మనీ 1000 విమానాలను తయారుచేస్తూవుంది. 4 లక్షలమంది విమానాలను తయారుచేసే యంత్రాలలో పని చేస్తున్నారట. ఇంగ్లండు నెలకు 500 విమానాలను, అమెరికా 350 విమానాలను, ఇటలీ 200 విమానాలను. ఫ్రాంసు ఇటలీకన్న తక్కువ గాను ప్రతినెలా విమానాలను తాయారు చేస్తున్నాయి. అమెరికాకూడ త్వరలో నెలకు 1000 విమానాలను తయారుచేయడానికి ఏర్పాటులు చేస్తూవుంది. తన విమాన దళమును 13 వేలుండేటట్లు నిర్మిస్తుందట. ఈ యుద్ధ ప్రయత్నాలమధ్య, నేటి ప్రపంచము ఈ వారము ఎలాగడచిందీ చూద్దాం.

జర్మనీ : యూరపు

స్విడ్జర్లండు, జర్మనీభయముతో ఈ సంవత్సరం 175 సవరలు, దేశ సంరక్షణకోసం ఖర్చు పెట్టుతూ ఉంది: 45 లక్షలు కోటలు నిర్మించడానికి: 75 లక్షలు విమానాలను కొనడానికి: మిగిలినవి ఆయుధ పరికరణాలను కొనడానికి, రాకపోక సౌకర్యాలను పెంపొందించడానికి ఖర్చు పెట్టుతుంది.

జర్మనీ సరిహద్దునసే ఉన్నహాలండు ప్రభుత్వానికికూడ అనేక ప్రత్యేకాధికారాలు ఇవ్వబడ్డాయి. ఈ అధికారాలను వినియోగించి, నావలను, విమానాలను యుద్ధానికని ప్రభుత్వము అధీనము చేసుకోవచ్చు. పంటలపై అధికారముంటుంది. పదార్థాలను పంచిపెట్టడానికి అధికారముంటుంది. పెట్టుబడిదారులు వెలలు పెంచకుండను, బంగారాన్ని దాచకుండా నిబంధనలు కూడ ఉన్నాయి.

జెకొస్లోవేకియాలోని స్కోడా ఆయుధ యంత్రాగారములోని ఫ్రెంచివారి వాటాలనన్నిటినీ జెకొస్లోవేకియా ప్రభుత్వము కొనివేసింది. దీనిని జర్మనీలోని ఆయుధ యంత్రాగారమగు క్రుప్సు కంపెనీకి అమ్ముతారనియు, స్కోడా ఆయుధ యంత్రాగారము ఇక ముందు జర్మనీ కంపెనీలో ఒకభాగముగా ఉంటుందనియు వార్తలు వస్తున్నాయి. హిట్లరు జెకొస్లోవేకియా ప్రభుత్వమును, రష్యా, పోలండులకు వ్యతిరేకంగా తనతో యుద్ధ ఒడంబడికను చేసుకొమ్మని ఒత్తిడి తెస్తున్నాడని కూడ వార్తలు వస్తున్నాయి.

జర్మనీలో ఆర్థిక స్థితి బాగా ఉండకపోవుటచే తనే యూదులపై అమానుష కృత్యాలు సాగిస్తున్నదని ఈవరకే మనము చూచాము. అన్ని రకాల లోహాలు, జ్యూట్, తోళ్లు, రేడియో పెట్టులు, బట్టలకు వేసే రంగులు, మోటారు కారులు, టైప్ రైటర్లు మొదలగు అనేక వస్తువులు పరిమితి గావించడానికి, (రేషనులుగా ఇవ్వడానికి) క్రొత్త చట్టాలుకూడ చేశారు. అంతేగాక ఈ వరకు యూదులకు వేసిన జరిమానా డబ్బును వసూలు చేసుకోడానికి వారి ఆస్తిలో మూడవవంతు గుంజుకో బోతున్నారు. త్వరలో జర్మనీలోని కాథలిక్కుల ఆస్తినికూడ మెల్ల మెల్లగా గుంజుకోడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకేమాటు చాస్తుంటే ప్రపంచమంతా తమ్ము గర్హిస్తుందని నాజీలు కొంచెము సంకోచిస్తున్నారు. దీనికి కొంత కారణము యూదులను నాజీలు హింసించడాన్ని జర్మనీలోనే ప్రజలంతా ఏహ్యించు కొన్నారు. అనేకమంది యూదులను ఇండ్లలో జర్మనీలు దాచి కాపాడారు. అనేక స్థలాలలో బహిరంగముగా ఖండించారుకూడ.

రుమేనియా విదేశాంగ మంత్రి రుమేనియా విదేశాంగ నీతిని తెలియచేశాడు. జెకోస్లోవేకియా ప్రజలతో స్నేహము. యుగోస్లేవియాతో అన్ని రంగాలందు కలసి పని చేయడము. టర్కీ గ్రీసులతో బాల్కను రాజ్యాల ఒడంబడికను ననుసరించి పని చేయడము. రష్యాతో స్నేహ పూర్వక సంబంధాలు కలిగి ఉండడం. కాని యుగోస్లేవియా ఇటలీ పలుకుబడిలో ఉంది. టర్కీ గ్రీసులు బ్రిటనుకు అనుకూలముగా ఉన్నాయి. టర్కీ ప్రధాని తన విదేశాంగ నీతిని తెలియజేస్తూ, జర్మనీతో స్నేహ పూర్వక సంబంధాలుంచుకుంటామని చెప్పాడు. కాని సోవియటు యూనియనును గూర్చి ప్రస్తావించనేలేదు. అందుచే రుమేనియా, ఫాసిస్టు రాజ్యాలకు, ఇంగ్లండుకు అనుకూలంగా ఉండే విదేశాంగ నీతిని చివరకు ఆచరణలో పెట్టుతుందంటే ఆశ్చర్యములేదు. రష్యాతోటి సంబంధాలు. ఒక వేళ జర్మనీ తన పైకి వస్తే, కావలసినప్పుడు సహాయము అపేక్షించడానికి ఏర్పరచుకుంటూ ఉంది. కాని కడకు ఇంగ్లండు ఏలా చెప్పితే అలా జర్మనీకి లొంగిపోతుందనే ఊహించవచ్చు.

సోవియట్ యూనియన్‌పైకి జర్మను నావలు దాడివెడలడానికి ఫిన్లాండుకు సమీపముననున్న అలెండుద్వీపములను నౌకాశ్రయాలుగా మార్చడానికి ఫిన్లాండు ఫాసిస్టుప్రభుత్వము ప్రయత్నిస్తూఉంది. కాని యిందుకు స్వీడను దేశపు అనుమతి కావాలసిఉంది. ఆవిషయమై రాయబారాలు సాగుతున్నాయి.

జర్మనీ : ఇంగ్లండు

జర్మను పత్రికలు ఛాంబర్లేనును పొగిడాయి. అతడు వర్తకబుద్ధితో కూడిన విధానాన్ని అవలంబిస్తున్నాడట: బ్రిటిషు సామ్రాజ్యన్ని విస్తరింప జేసుకోవడము మాని ఉన్నదానిని బలపర్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడట: నిజమే క్రొత్తరాజ్యాలు లాక్కోడానికిలేవు. జర్మనీ, ఇటలీ మొదలగు ఫాసిస్టు రాజ్యాలకు ఇతర దేశాలను బలిఇచ్చి తనది కాపాడు కోడానికి ఛాంబర్లేను ప్రయత్నిస్తున్నాడంటే ఆశ్చర్యం లేదు. కాని ఇతర దేశాలన్ని అయిపోయిన పిదప తనవంతు కూడా వస్తుందని ఎరుగడు పాపము ఛాంబర్లేను. అతనితోపాటు బ్రిటీషు ధనికవర్గముకూడ.

మధ్యయూరపులో జర్మనీకి అనుకూలంగా సమస్యలన్నీ 1938 లో పరిష్కరించబడ్డాయి. ప్రపంచమందంతా భవిష్యత్తున రాజకీయావకాశం చెలాయించడానికి కావలసిన స్థానాలను జర్మనులు ఆక్రమించుకున్నారు. వీనికి అడ్డు ఎవరూరాలేదు. "బ్రిటను ఇప్పటివలె మూర్ఖత్వము వదలి యూదులతోటి స్నేహమును మానాలి. కాలనీలసమస్యను పరిష్కరించాలి." అని జర్మనుపత్రికలు నూతన సంవత్సర అభినందలతో చేర్చి వ్రాస్తున్నాయి.

హిట్లరు 1939 లో తన కార్యక్రమాన్ని గూర్చి ఇలా చెప్పాడు. (1) జర్మను ప్రజలకు నాజీపార్టీని బలపరచేటట్లు తరిఫీదు ఇవ్వడము (2) సైన్యాన్ని వృద్ధిపర్చటము. మరింత బలపర్చడము. (3) యుద్ధసన్నాహాలను 4 ఏండ్లలో పూర్తిగావించాలనుకున్న కార్యక్రమాన్ని మూడవ సంవత్సరములోనే 1939 లోనే పూర్తి చేయడము. (4) క్రొత్తగా సంపాదించిన రాజ్యాలను జర్మను ఆర్థికవిధానములో భాగముగా చేయడము. (5) ఇటలీ హక్కులను బలపర్చడము (6) కమ్యూనిస్టు అంతర్జాతీయ మహాసభకు అంటే రష్యాకు వ్యతిరేకంగాచేసు కొనిన ఒడంబడిక ననుసరించి విదేశాంగనీతిని సాగించడము. ఈవిధంగా జర్మను పత్రికలు హిట్లరు తమ ఉద్దేశాలను, కార్యక్రమాన్ని బహిరంగంగా ప్రకటిస్తూ ఉన్నా, ఛాంబర్లేను తన ఘన కార్యాలను గూర్చి ఆత్మసంతృప్తిని వెల్లడించాడు. వచ్చిన నష్టానికన్నా లాభాలే ఎక్కువగా ఉన్నాయట:


1935 నౌకాఒడంబడిక ప్రకారము జర్మనీ ఇంగ్లండు నౌకాదళములో నూటికి 35 వంతు టన్నులు బరువుగల నౌకాదళాన్ని నిర్మించుకోవచ్చు. అంతేగాకఇంగ్లండు కెన్ని టన్నుల బరువుగల సబ్‌మేరిన్లున్నాయో అన్ని టన్నులబరువుగల సబ్‌మేరిన్లను నిర్మించుకోడానికి హక్కుగలదు. దాని ప్రకారమూ ఇప్పుడు నిర్మిస్తానని ఇంగ్లండుకు తెలియజేసింది. ఈ సబ్‌మేరినులవల్ల యుద్ధకాలములో జర్మనీకి ఆహారము రాకుండచేయడము అసాధ్యమవుతుంది. ఇంగ్లండు, ఫ్రాన్సుల నావలకుముప్పు కల్గించవచ్చు. వీనిని ఇటలీకి సాయముగా పంపించి ఫ్రెంచి ఆఫ్రికానుండి ఫ్రెంచిసైన్యాన్నిరాకుండా చేయడానికి వీలవుతుందని ఫ్రెంచి ప్రభుత్వము భయపడుతూవుంది. అయినా, ఈ విషయమునుగూర్చిసంప్రదింపులు చాల స్నేహపూర్వకంగా సాగుతున్నాయట? టైమ్సుపత్రిక 1935 వ ఒడంబడిక ప్రకారము జర్మనీ సబ్‌మేరిన్లను నిర్మిస్తే తప్పేమీ లేదంటూఉంది. దీనిని బట్టి చూచినా ఛాంబర్లేను ఫాసిస్టులను "సంతృప్తిపర్చే" తనవిధానాన్ని ఇంకామానుకోలేదని స్పష్టమవుతూఉంది.

జర్మనీ : ఫ్రాన్సులు.

ఇంగ్లండు చేయకపోతే చేయకపోనీ, ఫ్రాంసు అయినా ఏమైనా ఫాసిస్టు రాజ్యాలను వ్యతిరేకిస్తుందంటే అసూచనలుకూడ ఏమీలేదు. ఫ్రాంసు విదేశాంగమంత్రి బోనెట్, పోలండు, రష్యా, రుమేనియాలు కలసి జర్మనీకి వ్యతిరేకంగా నిలబడతాయని నమ్మకములేదన్నాడు. జర్మనీని కూడా ఎదుర్కొనేశక్తికూడ వానికి లేదన్నాడు. జర్మనీ ఇంకను కొన్ని చిన్న రాజ్యాలను తూర్పు ఐరోపాలో శాంతియుతంగానే ఆక్రమించుకుంటుందన్నాడు.

పెట్టుబడిదారీ వర్గానికి చెందిన బోనెట్ విషయము తలపెట్టడము మానినా, సోషలిస్టుల యినా ఏమైనా చేస్తున్నారంటే అదికూడ అట్టి ఆశాజనకం గాలేదు. ఫ్రెంచి సోషలిస్టుల అత్యవసర మహాసభ పారిస్ నగరములో సమావేశమయింది. బ్లూమ్, మ్యూనిక్ ఒడంబడికను ఖండిస్తూ, అది ఒకఓటమి అని ఒకతీర్మానము తెచ్చాడు. ఫ్రెంచి సోషలిష్టుపార్టీకి చాలకాలం నుండి కార్యదర్శిగానున్న పాల్‌ఫారే మ్యూనిక్ యుద్ధాన్ని ఆపింది, శాంతిని తెచ్చిందని ప్రతిపాదించాడు. బ్లూమ్ తీర్మానానికి 4322 ఓట్లు, ఫారే తీర్మానానికి 2837 ఓట్లు వచ్చాయి, అంతే ఫ్రెంచి సోషలిష్టులలో నూటికి 40 మంది మ్యూనిక్ ఒడంబడికనుసమర్థిస్తున్నారన్న మాట. ఈపరిస్థితులలో ఒక్క కమ్యూనిస్టులు మ్యూనిక్ ఒడంబడిక కాలములో ఫ్రెంచి కార్మికుల తిరుగుబాటును తీసుకురాజాలక పోయారంటే ఆశ్చర్యమేమి? ఇక బ్లూమ్ కూడ ఈలా ఉపన్యసించాడు: "గొప్పగొప్ప యోచనలు చేసేకాలము పోయింది. ఫ్రాంసు తన సరిహద్దులను రక్షించుకోవడంతో తృప్తిచెందాలి. ఇంగ్లండుతో దగ్గరసంబంధాలు కావాలి. కాని దానికోసమని సోవియటు రష్యాతోటి ఒడంబడికను భగ్నము చేయడము పాడికాదు."

ఫ్రెంచి సోషలిస్టులలోని ఈభేదాభిప్రాయాలే, ఈ వెనుకంజ వేయడమే, ఫ్రెంచి కార్మికులకు విపరీతంగా నష్టము వచ్చే డిక్రీలతోపాటు ఫ్రెంచి బడ్జెటును దలదీరు ప్రభుత్వం ఫ్రెంచి పార్లమెంటులో వ్యాసు చేయుటకు సాహసమూ ధైర్యమూ కలుగజేశాయి. 367 మంది అనుకూలురు. 288 వ్యతిరేకులు. డిక్రీల మూలంగా ఫ్రెంచి కార్మికుల కెంత నష్టము వస్తూ ఉందో ఈ క్రింది లెక్కలవల్ల స్పష్టమవుతూ ఉంది. అంతేగాక ఈ లెక్కలే గత మాసము ఫ్రెంచి కార్మికులు జనరల్ స్ట్రయికు చేయడానికి గల వారి అసంతృప్తి కారణాన్నికూడ తెలియజేస్తుంది.



పారిశ్రామిక కార్మికులకు.

1. వారానికి 5 రోజులు 40 గంటల పని మాత్రముండేది. ఇప్పుడది తొలిగింప బడ్డది. వారానికి 48 గంటలు పని చేయాలి. అంతకన్న ఎక్కువ పని చేసినప్పుడు మరిమొక నాల్గవ వంతు జీతము ఓవరు టైము ఇస్తారు.

2. రేషనలైజేషను (యంత్ర వేగాన్ని అభివృద్ధి చేయడము, లేక కార్మికులను పనిలో నుండి తీసివేయుటకు వీలగు క్రొత్త యంత్రాలను అమర్చడము)కు అడ్డము రాకూడదు

3. యుద్ధ యంత్రాలలో ఓవర్‌టైము (మామూలు గంటలకన్న మించి) పని చేయుటకు నిరాకరించినచో పనిలోనుండి వెంటనే డిస్మిసు చేస్తారు.

4. రైల్వేలలో జీతపు ఖర్చులను తగ్గించాలి. అందుచే 40000 మందిని పనిలోనుండి తీసేస్తారు.

5. నిరుద్యోగులకు పనిని చూపించే స్కీము లనన్నీ మానుకుంటారు.

పన్నులలో మార్పులు.

జీతాలమీద, కొద్ది ఆదాయాలమీద, డాక్టర్ల లాయర్లమీద, దుకాణదార్లమీద పన్నులు హెచ్చించారు. అలాగే, ఆహారము, పొగాకుపై కూడా పన్నులు ఎక్కువచేసారు. పోస్టలు బిళ్ళలు ఖరీదు ఎక్కువ చేశారు. కాని ఎక్కువ ఆదాయముమీద మాత్రము పన్నులు తగ్గించారు

అదాయము		పన్ను
10,000 ఫ్రాంకులు		1½ రెట్లు హెచ్చింది
12,000	,,	6 ,,
15,000	,,	4 ,,
18; 20 వేలు	,,	రెండింత లయింది.
50; 100 వే॥	,,	100కి ప దివంతున హె
2 లక్షల	,,	,, 3 సంతున త॥
5 ,,	,,	,, 10 వం॥ త॥
10 ,,	,,	,, 12 వం॥ త॥
50 ,,	,,	,, 15 వం॥ త॥

1936 లో మొదట పాపులరు ఫ్రంటు ప్రభుత్వము వచ్చినపుడు ఫ్రెంచి ప్రొటెక్టరేటు (రక్షణలోనున్న) సిరియాకు స్వాతంత్ర్యాన్ని ఇస్తూ ఒక ఒడంబడిక చేసుకుంది. దానిని ఇప్పుడు సెనేటు నిరాకరించింది. మరియొక ఒడంబడికను చేసుకోడానికి సిరియాకు స్వాతంత్ర్యము ఇవ్వకుండా ఉండడానికి దలదీరు ప్రభుత్వము ప్రయత్నిస్తూ ఉంది.

ఇటలీ : ఫ్రాంసులు

ఫ్రాంసు ప్రభుత్వం పెట్టుబడిదారులకు, ధనికులకు అనుకూలమైన ప్రభుత్వంగా మారుతూ ఉన్నప్పటికీ, జర్మనీతో మైత్రి కోసము తహతహ పడుతున్నప్పటికీ, ఇటలీ ఊరుకోవడము లేదు. దలదీరు, కార్సికా, ట్యూనిస్‌లలో పర్యటనమునకు వెళ్ళడము, ఇటలీతో గిల్లికలహము పెట్టుకోవడమేనని ముస్సోలినీ ముఖ్య అప్తుడు గైడా బెదరిస్తున్నాడు. 1935 ఒడంబడికరద్దు అయినందున క్రొత్త ఒడంబడిక కుదుర్చుకొనకపోతే, ఫ్రాంసు ఇటలీల మధ్య మునుటిపవలె వైరము పెరుగుతుందన్నాడు. సుప్రసిద్ధ ఫ్రెంచి పత్రికావిలేఖరి తెర్జినాక్సఇటాలియనులు, ఫ్రెంచి సోమాలిలాండుపై దండెత్తడానికి తయారుగా ఉన్నారని వ్రాస్తున్నాడు. ఫ్రెంచి సోమాలిలాండుకు అనుకుని ఉన్న ఇటలీకి చెందిన ఇరిట్రియా, అబిసీనియాల నుండి, ఫ్రెంచి సరిహద్దు వరకు మిలటరీ రస్తాలు వేయబడినాయి. అస్కారీల సైన్యమును (ఇటలీ అధీనమందున్న ఒక జాతి) సరిహద్దుకు పంపున్నారు. ఎర్రసముద్రంనుండి హిందూమహా సముద్రానికి పోవుటకు మధ్యనున్న బేబల్ మేండబ్ జలసంధిని ఇంగ్లీషు వారి సాయముతో ఆక్రమించితే తప్ప ఇటలీని అణచడము కష్టమని వ్రాశాడు. ఏలనన జిబోతిలో (ఫ్రెంచి సోమాలిలాండులో) ఉన్న సైన్యం చాలకొద్ది. ఇటలీకి అచ్చట 90,000 సైన్యముంది వీరుగాక లక్ష ముప్పయి వేల మంది ఇటలీ దేశపు కూలీలు, మరి యొకటిన్నరలక్ష ఆఫ్రికాఖండపు కూలీలుకూడ ఇటలీకి ఉన్నారు.

మరియొక ఫ్రెంచి విలేఖరి మదాంటేబూ కూడ జిబోతిని విమానదాడితోను, ఫ్రెంచి సోమాలిలాండును సైనికులతోను ఆక్రమించడానికి ఇటలీ ప్రయత్నిస్తుందని వ్రాసింది. అంతేగాక ఛాంబర్లేను రోముకు వచ్చేలోపల వీనిని ఆక్రమించుకొని, ఫ్రాంసును శాంతపర్చమని ఛాంబర్లేనును కోరవచ్చునని కూడ తెలిపింది. ఈవరకే జిబోతికి 50 మైళ్ళ దూరముననున్న ఫ్రెంచిప్రాంతాన్ని ఇటలీ సైనికులు ఆక్రమించుకొని ఉన్నారని కూడ తెలిపింది.

జర్మనీ పత్రికలు ఇటలీ కోర్కెలు సక్రమమైనవి, వానిని నెరవేర్చాలని వ్రాస్తూన్నాయి ఇటలీ యొక్క అబిసీనియా సామ్రాజ్యానికి వాకిలిగానున్న జిబోతిపై ఫ్రాంసుకు అధికారముండడము ఇటలీ సామ్రాజ్యము ఫ్రాంసు తనిఖీ చేయడానికి వేసిన కాపలామనిషిలాగ ఉంటడమేనని వ్రాస్తున్నాయి. మధ్యధరా సముద్రమున పడమటివైపు ఫ్రాంసు ఏవిధంగా సర్వాధికారము కావాలంటూ ఉందో, అలాగే తూర్పువైపున ఇటలీకి సర్వాధికారము ఇవ్వడము న్యాయమంటున్నాయి. ఫ్రెంచి పత్రికలు మాత్రము లొంగకూడదనీ యుద్ధానికి కూడ తయారు కావాలనీ వ్రాశాయి.

ఫ్రెంచిప్రభుత్వము ఒకటి రెండు యుద్ధ నావలను జిబోతికి అప్పుడే పంపింది. సెన్గాలీ సైనికదళాన్ని కూడ పంపింది అబిసీనియా యుద్ధంలో ఫాసిస్టు (బ్లాక్ షర్టు) దళానికి సేనానిగా ఉండిన జనరలు స్ట్రేరుజీని (ఇప్పుడితడు ఇటలీ ఆఫ్రికామంత్రి కార్యదర్శి) ముసోలినీ అబిసీనియాకు పంపాడు. పరిస్థితులుచాల విషమంగా ఉన్నాయనీ ఫ్రెంచిప్రభుత్వమంటుంది. రోములో నున్న ఫ్రెంచిరాయబారి ఫ్రాంకోయిా ఫాన్సెట్ ఫ్రాంసుయొక్క దేశీయ, విదేశీయ వ్యవహారాలు చాల క్లిష్ట దశలో నున్నాయని చాటుతున్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వంయొక్క పట్టుదలచూచి ఇటలీ, ఈసమస్యను పరిష్కరించడానికి నాలుగురాజ్యాల సమావేశము కావాలని కోరుతూఉంది. ఫ్రెంచి ప్రభుత్వము దీనికి అంగీకరించడములేదు. లండనులోని ఫ్రెంచిరాయబారి ఈవిషయాలను పరిష్కరించమని మధ్యవర్తికి ఫ్రాంసు వదిలిపెట్ట దలచుకోలేదని స్వయముగా ఇటలీతో తనవ్యవహారాలను తానే పరిష్కరించుకుంటుందనీ బ్రిటీషు ప్రభుత్వానికి తెలియజేశాడు.

సెనేటరు పిటమన్ "అమెరికా సెనేటు యొక్క విదేశ వ్యవహార కమిటీ అధ్యక్షుడు," కాలనీలు ఫాసిస్టు ప్రభుత్వాలకు లొంగవద్దనీ, ఇవ్వవద్దనీ బ్రిటను ఫ్రెంచి ప్రభుత్వాలను కోరాడు. కాని ఫ్రెంచి, బ్రిటీషు ప్రభుత్వాల వైఖరిచూస్తే అలా చేసేటట్లు కనపడడము లేదు. ఇటలీ, యిందలి అమెరికాకు అసంతృప్తి ద్వని. ఇటలీ ఆలోచన అందుచేతనే కోర్కెలు కొంతవరకైనా అంటే కనీసపు కోర్కెలనైనా తీర్చి రాజీకి ఫ్రాంసు ఒప్పుకొనేటట్లు చేయాలియా అని ఇటలీ ఎత్తు "తప్పక పడిపోబోతూ" ఉన్న స్పెయిను ప్రభుత్వానికి సాయము చేయడానికి ఫ్రెంచి ప్రభుత్వం పూనుకో

ఇటలీకి అచ్చట 90,000 సైన్య కోపము కల్గడము సహజమే. కారణము ఇటలీ దక్షిణ అమెరికాతోటి వర్తకాన్ని పెంపొందించుకొని, అమెరికా వర్తకానికి నష్టము కల్గిస్తూ ఉంది. ఈ మధ్య ఉరుగ్వేతోటి ఒక వర్తకపు టొడంబడికను ఇటలీ చేసుకుంది. దీనివలన ఈ దేశాలమధ్యనున్నవర్తకము మూడురెట్లయింది. 4 లక్షల సవరనులనుండి 37 లక్షల సవరనుల (పౌనులు) వరకు వృద్ధి పొందుతుంది. అంతేగాక ఇటలీ నుండి దక్షిణమెరికాకు (బ్రెజిలుకు) విమానప్రయాణపు టేర్పాట్లుకూడచేస్తూఉందిఇటలీ

ఛాంబర్లేను రోమునగరానికి రాక ముందే స్పెయిను ప్రభుత్వాన్ని ఓడించి వేయాలని ఇటలీ, స్పెయిను విద్రోహ ప్రభుత్వ నాయకుడు ఫ్రాంకో, ప్రయత్నాలు చేస్తున్నారు. ఓడించకపోయినా, ప్రభుత్వాధీనములోనున్న చాల ప్రదేశాన్ని ఆక్రమించుకొని ప్రభుత్వము రేపోమాపో పడిపోతుందనుకొనే స్థితినైనా కల్గించాలని ప్రయత్నిస్తున్నారు. ఆ పరిస్థితులలో జనరల్ ఫ్రాంకోకు బెలిజిరెంటు అధికారముల నిచ్చుటకు బ్రిటను సమ్మతించవచ్చును. అంతేగాక అన్నివైపులా ఫాసిస్టులు క్రమ్ముకుంటూ ఉన్నందున ఇటలీ

పీస్‌ఫ్రంటు : స్పెయిను

స్పెయినులో యుద్ధము ముమ్మరమయింది. ఇటలీ సైనిక దళాలు పాల్గొంటూ ఉన్నాయి. 500 మైళ్ళ యుద్ధ రంగములో, 8 లక్షల తిరుగుబాటుదారుల సైన్యము ప్రభుత్వ సేనతో ఢీకొనిరి. వీధి వీధిలోనూ ఇంటింటా కలియబడి ఉభయపక్షాలు పోరాటము సల్పుతున్నారు. జర్మనీ ఇటలీ విమానాలు బాంబుల వర్షించడం వల్లా, మరఫిరంగు లధికముగా తిరుగుబాటుదారుల కుండుటవలన, ప్రభుత్వ సేనలు మెల్ల మెల్లగా వెనక్కి పోతూ ఉన్నాయి. కాని రాత్రి సమయాలలో ప్రక్కవేటున (fanking Movement) విద్రోహులపైబడి పగబు పోగొట్టుకొన్న స్థానాలను ఆక్రమించు కొంటున్నాయి. విద్రోహులకు ఎక్కువ నష్టము కలుగుతూ ఉంది. అయినా, మాడ్రిడ్ రంగాన వాలెన్షియా రంగాన, కాటలాన్ రంగాన యుద్ధము సాగుతూనే ఉంది. వాలెన్షియాకు ఒక మైలులోకి వచ్చారు. కాటలోనియాలో సముద్ర తీరాన ఉన్న టరగానాకును, లెరిడాకును మధ్య నున్న ప్రాంతమువరకు విద్రోహులు వచ్చారు. రిపబ్లికను సైన్యం సీగ్రెనది ఒడ్డున విద్రోహులపై దాడి నారంభించాయి. విద్రోహుల సైన్యము ఆవైపు యుద్ధం చేయడము మాని దక్షిణమున నున్న ఈబ్రోనది వైపుకు మరలింది. ఇచ్చట జనరలు ఫ్రాంకో సేనానికి విజయము కలిగితే ఈబ్రో యుద్ధరంగాన్నివదలి ప్రభుత్వసేనలు టరగోనా వైపుకు వెనక్కి పోక తప్పదు. ప్రభుత్వసేనలు ఎంత ధైర్యంగా పోరాడుతూన్నా 500 విమానాల నుండి కురుస్తూ ఉన్న బాంబుల వర్షానికి వెనుకంజ వేయక తప్పడములేదు.

జిబ్రాల్టరులో మరమ్మతులు పొంది, రహస్యంగా రాత్రి బయలుదేరింది ప్రభుత్వ యుద్ధనౌక "జాన్ టాయిన్ డీజ్". కాని విద్రోహుల సేనలు ఆకాశ మవ్వలుకాల్చి దానిని చుట్టుముట్టాయి. ఒకటి రెండు నావలను నిరిమించివేసింది. కాని ఇంతలో డీజ్ యొక్క యింజనుకు దెబ్బతగులుటచే యుద్ధనావ తెక్కించి, ఆయుద్ధనావను, దానిలో నావికులను

బ్రిటిషుప్రభుత్వము జిబ్రాల్టరు రేవులో ఇంట చేసివేసింది. బ్రిటిషు ప్రభుత్వము ఈవిధంగా స్పెయిను ప్రభుత్వానికి అపకారం హాని కలుగజేసింది.

చీనా : జపాను యుద్ధ రంగము

"గత సంవత్సరము చీనాలో చాలముఖ్య స్థలాలను వశపర్చుకొన్నాము, కాని అది చాలదు, తూర్పు ఆసియా అంతట నూతన అధికారాన్ని నెలకొల్పాలి; అప్పుడే తూర్పు ఆశియాలో శాంతిభద్రత లేర్పడును" అని జపాన్ చక్రవర్తి తనప్రజలకొక సందేశమిచ్చాడు.

అమెరికా, చైనాలోని తన ఆస్తిపై బాంబులు వేయడాన్నిగూర్చి తీవ్రఅసమ్మతిని జపాను ప్రభుత్వానికి తెలియజేసింది. అమెరికను విశ్వవిద్యాలయాన్ని జపానువారు వశపర్చుకొన్నది. తిరిగి ఇచ్చివేయమని కూడ కోరింది. జపాను నిరాకరించింది.

జపాను తన విధానాన్ని జయప్రదంగాసాగించడానికి జాతీయ యుద్ధ సన్నాహ చట్టాన్ని పూర్తిగా అమలులో పెట్టడానికి పూనుకుంది. మరియొక ఆరు ఆర్డినెన్సులను కూడ ప్రకటించింది. వీని ఫలితముగా జీతాలను పనిచేసే గంటలను నిర్ణయించే అధికారము ప్రభుత్వానికి వస్తుంది. ఫ్యాక్టరీలను, సామగ్రులను దుకాణాలను, భూమిని, కట్టడాలను యుద్ధానికి కావలసినట్లుపయోగించడానికి ప్రభుత్వానికి అధికారమువస్తుంది. కంపెనీలు ఎంతెంత లాభము పంచుకోవాలో కూడ ప్రభుత్వమే నిర్ణయించడానికి హక్కు ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి మూడేండ్ల ప్రణాళిక రహస్యంగా ఒకదానినికూడ తయారుచేస్తున్నారు.



చైనా పటము

ప్రభుత్వ యునైటెడ్ స్టేట్సు (అమెరికా) మధ్య ఏనామాకాలవ సమాచార సంరక్షణార్థము ఒడంబడిక కుదుర్చుకోవలెనని జనరల్ ఫ్రాంకో నావలు ... యుద్ధావసరాలకు కావలసిన ... తీసుకోడానికి రేడియో బ్రాడ్‌కాస్టింగుపైకూడ కావలసిన అధికారాలను పొందినది.

(మిగతా 8వ పేజీలో)

పాటలు — పద్యాలు

మిథ్యావాది

శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు

మాయంటావా? అంతా
మిథ్యంటావా?
నా ముద్దుల వేదాంతీ!

★

ఏమంటావు?
మాయంటావు? లోకం
మిథ్యంటావు?

★

కనబడినది కనబడదని
వినబడినది వినబడదని
జగతిమరపు స్వప్నం, ని
శ్శబ్దం ఇది
మాయ మాయ
మాయ మాయ
మాయంటావు? అంతా
మిథ్యంటావు?

★

జమీందారు 'రోల్సు' కారు
మాయంటావా? బాబూ
ఏ మంటావు?

★

మహారాజుల మనీ పర్సు
మాయంటావు స్వామి?
మరఫిరంగి విషవాయువు
మాయంటావు? ఏం
ఏమంటావు?

★

పాలికాపు నుదుటి చెమట
కూలివాని గుండె చెరువు
బిచ్చగాని కడుపు కరువు
మాయంటావు?

★

తుపానులూ భూకంపం
తిరుగుబాట్లూ సంగ్రామం
సంగ్రామం సంగ్రామం
మయామంటావు? ఏమ్
ఏమంటావ్?

★

జగతి మరపు స్వప్నం ని
శ్శబ్దం ఇది
మాయ మాయ
మాయ మాయ
మాయ మాయ
మాయ మంటావు? అంతా
మిథ్యంటావు?

[మిసెస్. ఏ. వి. యన్. కళాశాల (విశాఖ పట్టణం) పార్లమెంటు ప్రకటించిన వజ్రోత్సవం నుండి.]

యువపతాక

వేపులపల్లి కృష్ణశాస్త్రి

ఆకాశము నొసటపొడుచు అరుణారుణతార!
ఏకాకినిశీథి నడచు తరుణ కాంతిధార!
జయపతాక!
యువపతాక!
వియదాపగ
వెదలు నౌక!

యుగయుగాల చీకటులు, సొగయుజేయు సంకెలలు,
తెగనివిరాపోయి మ్రోల ధగధగా స్వతంత్రవిభా
తాకాశము నొసటపొడుచు అరుణారుణతార!
ఏకాకినిశీథి నొడుచు తరుణకాంతిధార!
జయపతాక!
యువపతాక!
వియదాపగ
వెదలునౌక!

అంతులేనిద్వేషము, విషరోషము, స్వార్థము మోసము,
పంతగించి నిలువవు, వైరంతమదే, శాంతవిభా
తాకాశము నొసటపొడుచు అరుణారుణతార!
ఏకాకినిశీథి నొడుచు తరుణకాంతిధార!
జయపతాక!
యువపతాక!
నియదాపగ
వెదలునౌక!

ముందు గందు లోకానకు ముక్తి, అపురజీవ రక్తి.
క్రింది వెనుక గనక నడుపునందును, నభ్యుదయ విభా
తాకాశము నొసటపొడుచు అరుణారుణతార!
ఏకాకినిశీథి నొడుచు తరుణకాంతిధార!
జయపతాక!
యువపతాక!
వియదాపగ
వెదలునౌక!

(తూర్పు గోదావరిజిల్లా విద్యార్థి మహాసభ సందర్భమున రచించినది.)

P. W. D. వారి అశ్రద్ధ

రేపల్లె సబుడివిజనులోని కొల్లూరు సెక్షనుకు చెందిన అన్నవరం గ్రామమువద్ద ఫర్లాంగురాలు 23/6 ఫర్లాంగువద్ద కొల్లూరు నైజి ఛానలుమీద పి. డబ్లియూ డిపార్టుమెంటు వారు వంతెనకట్టి యున్నారు. ఆ వంతెన చాలా పురాతన మగుటచేత వంతెన కాధారములుగావున్న దూలములు వగైరాలు శిథిలమైనవి. యీ వంతెన ప్రజలకు, పశువులకు, బండ్లకు రాకపోకలకు యెక్కువ దారి అయియున్నది. చీకట్లో రైతులు, కార్మికులు వగైరా ప్రజలు యీ వంతెన గోతులలోపడి ప్రమాదమునకు గురియగుచున్నారు. పశువులు కొన్ని యీ ప్రమాదమునకు లోనయి మరణించినవి. లంకలకు చేర్చుకొనవలసిన ధాన్యము, గడ్డి వగైరాలు బళ్ళమీద తోలుకొనుటకు వీలులేక రైతులోక మంతయూ అల్లాడుచున్నారు. లంకలనుంచి కోతలు వగైరాలకు పాటకపు జనం బహుప్రయాస పడుచున్నారు. ఇట్టి యవస్థలన్నియు మా సెక్షను ఆఫీసరుగారు స్వయంగా చూచుచున్నారేగాని ప్రజల యిబ్బందులను తొలగించుటకు యెట్టి ప్రయత్నమును చేసి యుండలేదు. మా పంచాయితీ బోర్డువారు లోగడ నె 31 రు 4—9—36 గల రిజల్యూషను వ్రాసుచేసి కృష్ణా వెస్టరన్ డివిజను యెగ్జిక్యూటివు ఇంజనీయరువారికి నకలు పంపుకొని యున్నారు. కాని ప్రయోజనము కనుపించలేదు. నె 46 రు 22—7—37 గల యింకొక రిజల్యూషను వ్రాసుచేసి శ్రీవారికే పంపియుండిరి. కాని ఇంతవరకు యెట్టి ప్రయోజనము కలుగలేదు. ది 24—8—37 న శ్రీవారికి ప్రెసిడెంటుగారు మరల యీ విషయమై రిమైండరు పూర్వకముగా రిపోర్టు వ్రాసినారు. యీ రిపోర్టుకూడ వెనుకటి కాగితములున్న బుట్టలోనికే చేరినట్లుగా నిర్ణయించుకొన్నాము. ఇప్పటికయినా P. W. D. వారు ప్రదేశమును స్వయముగా పరీక్షించి యిందునే వంతెనయొక్క పునర్నిర్మాణమును గావించి ప్రజల యిబ్బందులను తొలగింతురని నమ్ముచున్నాను.

ఇట్లు
గాదిరాజు వెంకటకృష్ణారావు,
వైస్ ప్రెసిడెంటు
పంచాయితీబోర్డు అన్నవరం 22-12-38.

ఫిర్యాదులు

గ్రామోద్యోగుల కష్టాలు

కాంగ్రెస్ ప్రభుత్వము గమనింప ప్రార్థన.

నవంబరు 25 తారీఖున కలిగిన గాలి తుపానుచే మా తూర్పు గోదావరియందు ముఖ్యముగా రాజోలు తాలూకా సముద్ర ప్రాంతమునందు కలిగిన అపారనష్టము కాంగ్రెస్ మంత్రివర్గము స్వయముగా చూచియుండిరి. ప్రజలు సహాయమునకై యెదురు జూచుచుండిరి తిండిలేని ప్రజలు, మేతలేని పశువులు, నివసించ నీడలేని నిరుపేదలు, వారి కష్టములు ప్రభుత్వము బాపునని యాశించుచుండిరి. ప్రభుత్వపు ఉద్యోగులు ప్రజలను చూచుటకు తరచుగా వచ్చుచున్నారు. మా సమీప రహదారి బంగళాయందు వారి మకాము. గ్రామోద్యోగులు పై అధికారులకు వారియు పరికరములు భోజనాది సదుపాయములు చేయుట పరిపాటైనది. కాని యీ తుపాను వల్ల సకల నష్టముల పాలైనవారు అధికారులకు తగు సదుపాయము చేయనందున బంట్రోతు మొదలుకొని అధికార్లందరు విసిగి కండ్లెర్రజేయుచున్నారు. స్వల్పవేతనములు గొనుచున్న వీరు అధికార్ల సిబ్బందికి భోజనము ఏర్పాటు చేయవలసివస్తూ యున్నది. యింకా యెన్నోరీతుల అధికార్ల నిత్యావసరములనిచ్చు భారము వీరిపై బెట్టుచున్నారు. ముఖ్యముగా రహదారిబంగళాయున్న ప్రాంతములలోని వారికష్టాలువర్ణనాతీతము. కాంగ్రెస్ ప్రభుత్వము తగుచర్య తీసుకొని వీరి బాధలు తొలగింప ప్రార్థన.

సంబూరు శ్రీనివాసరావు
తూ. గో. జి. వ్య. కూలీ సంఘ కార్యదర్శి
23—12—38

చవుటూరు బోర్డుస్కూలు గొడవ.

నాభార్యయగు వంగల జములమ్మ మా గ్రామబోర్డు స్కూలు ఊడ్చుట, అలుకుట మొదలగు పనులు చేయుచున్నది. ఇందుకు ప్రతిఫలము నెల 1కి 0-4-0 లు మాత్రము యిచ్చుచున్నారు. పైగా ఇప్పటి ప్రధానోపాధ్యాయులగు దేవరాజు రాజేశ్వరరావు బలవంతముగా అంట్లు తోమించుట, తన స్వంత ఇంటియందు అలుకుట, ఊడ్చుట మొదలగు పనులు చేయించుకొనుచున్నారు.

బోర్డువారు స్వీపరు ఛార్జి నెల 1కి 0-12-0 లు పంపుచున్నట్లున్నూ, అందులో 0-8-0 లు హెడ్మాష్టరు మింగేసి మిగిలిన 0-4-0 లు మాత్రమే ఆమెకిచ్చుచూ స్వీపరు చేయవలసిన స్కూలుపనియే గాకుండ ఇంటిపద్దపనిహాడా చేయించుకొనుట రూలుకు వ్యతిరేకమని ఇటీవలనే నాకు తెలిసి బోర్డువారికి సుమారు 5 మాసములకు పైగా ఈ వైనంగురించి అంతయు రిజిష్టరు నోటీసుద్వారా తెలియపర్చుకొనియుంటిని. కాని ఇంతవరకు బోర్డువారేమియు తగు చర్య తీసుకొనియుండలేదు. పైగా రిపోర్టుచేసితిమని నాభార్య స్వీపరుపనిని తొలగించినారు.

నాభార్య ఊడ్చునపుడు నెల 1కి 0-4-0 లు మాకు యిచ్చి నెల 1కి 0-12-0 చొ॥న తన స్నేహితుని భార్య దాసరి వెంకటరత్నంచే వేలుముద్రలు వేయించుకొనుచుండెడివారు. రేపు బోర్డువారు విచారణచేయు సందర్భములో తన వాదమును బలపర్చుకొనుటకై ఇట్లు చేయుచుండెను. దీనియొక్క యదార్థము తెలియవలెనన్న ఈ పాఠశాలలో పనిచేసిన అక్టింగు హెడ్మాష్టరులను, అసిస్టెంటు మాష్టరులను విచారించిన నా భార్యయే స్వీపరని తెలియగలదు.

కాన వెంటనే మా ఫిర్కా మెంబరుగారు, శ్రీ బోర్డు ప్రెసిడెంటుగారును ఈ నిరుపేదవానియందు దయయుంచి నా భార్యయే స్వీపరుగా నుంచగలరనిన్నీ, నాకు యిదివరకు రావలసిన నెల 1కి 0-8-0 లు హెడ్మాష్టరుయొద్దనుండి యిప్పించగలరనిన్నీ, మిక్కిలిగా ప్రార్థిస్తూ యున్నాను.

చవుటూరు,
25—12—38.

ఇట్లు,
వంగల మల్లప్ప.

కృష్ణా పత్రిక వంకరటింకర స్వసమర్థన!

కామ్రేడ్ విశ్వేశ్వర్రావు

పొరపాటు పడుట మానవ సహజం. పొరపాటును యితరులు చూపినపుడు గుర్తించుట వీరత్వము, హుందా గల పని. అంతేకాని మొదటి అభిప్రాయన్నే వంకరటింకర మార్గాల సమర్థించుకో జూచుట గొప్పతనంకాదు. డిశెంబరు 24 వ తేదీ కృష్ణా పత్రిక సంపాదకీయంలో ఇట్టి కుంటి సమర్థనే వుంది. "ఇది ఉత్తరోత్తర హానికరమని సూచించిన మాత్రమున, పర్మనెంటు సెటిల్‌మెంటును తుత్తునియలుగ ఖండించవలసిన సోషలిస్టులుకూడ భూమి శిస్తులను తగ్గించుటకు మేము వ్యతిరేకులమైనట్లు అపోహ పడుచున్నారు." నిజంగా సోషలిస్టులము అపోహలు పడ్డామా లేక కృష్ణా పత్రిక ప్రజాభిప్రాయానికి జంకి తన పూర్వాభిప్రాయాలను మార్చుకుందా? అని చర్చించడమే యీ వ్యాసంయొక్క ఉద్దేశము.

డిశెంబరు 24 తేదీ కృష్ణాపత్రిక, సంపాదకీయంలో ప్రకాశం కమిటీ రిపోర్టును చర్చించుతూ, "జమీన్ రైతుల శిస్తులను వెనుకకు త్రోయుట కంగీకరించిన గవర్నమెంటువారు శేరీ భూముల శిస్తుల తగ్గించుట కెట్లు నిరాకరింపగలరు? అంతేగాదు. జమీందార్లు పుల్లరిని వసూలు చేసుకొనరాదని శాసింపుచు, తాము మాత్రము గడ్డి పాటల నెట్లు పాడించగలరు? ఇప్పుడీ బిల్లులో నెట్టి సదుపాయముల జమీన్ రైతులకు చేయదలచిరో, అట్టి సదుపాయములనే గవర్నమెంటు రయితులకు గూడ సమానముగ జేయుటకు నిశ్చయించుకొనియుండవలయును. శేరీ భూముల శిస్తులనుగూడ తగ్గించుట కంగీకరించెదరా గవర్నమెంటు రివెన్యూ సగానికంటే కూడ తగ్గిపోవును" అనియు యింకొకచోట "ఆర్థిక సంపత్తిని కృశింపజేసుకొనిన రాజ్యాంగముకూడ కృశించిపోవును" అనియు వ్రాయబడినది అంటే 1801 సం॥పు శిస్తుల నిర్ణయిస్తే జమీన్ రైతులు చెల్లించవలసిన శిస్తు ప్రభుత్వ రైతు చెల్లించుచున్న శిస్తు కంటె తగ్గుననియేగదా!

ఈ పత్రికయే డిశెంబరు 24 వ తేదీ సంపాదకీయంలో "ఇప్పుడు జమీందారీ భూములలో ప్రవర్తిల్లుచున్న శిస్తులను తగ్గించుటకు జూపవలసిన సందర్భములు చాల గలవు. ఒక జమీందారీ భూములలోనే కాదు. గవర్నమెంటు భూముల శిస్తులనుకూడ సగానికి సగము తగ్గించుట న్యాయము" అని వ్రాసింది. ఈ అభిప్రాయమే మొదట వున్నచో 3 వ తేది పత్రికలో ప్రభుత్వ ఆదాయము తగ్గిపోయి, రాజ్యాంగముకూడ కృశించి పోవునని భయపడి "ఇన్ని తికమకలులేకుండ, ప్రక్కనున్న శేరీ భూముల శిస్తుతోబాటు జమీందారీ శిస్తులుకూడ సమానముగ నిర్ణయింపదగునని శాసించిన బాగుండునేమో" అని సూచించేదిగాదు.

ఇంతేగాక, డిసెంబరు 17 వ తేదీ సంపాదకీయములో "ఇపుడు మెజారిటీ మెంబర్ల సూచన, జమీందారులు కోరిన రాతిని వారినోటనే కొట్టినట్లున్నది.... ఇపుడు జమీందారులు తాము గవర్నమెంటుగ్రామముల రైతులిచ్చు శిస్తులనైనను రాబట్టుకొన వాంఛించునెడల మద్రాసు గవర్నమెంటుతో ఏదో ఒక రాజీమాటగా పరిష్కరించుకొనవలెను" అని వ్రాసారు. అంటే కృష్ణా పత్రిక నిజోద్దేశము ఇప్పటి రిపోర్టు తీవ్రంగా వుంది: "అందరకు శ్రేయోదాయకము, అనాయాసమైన మార్గము" ప్రభుత్వ రైతు చెల్లించు శిస్తుల పరిమితికైనా జమీన్ రైతుల శిస్తులను నిలపడం అనియేగా!

ఇంత స్పష్టంగా జమీందారుల కనుకూలవాదనలను గావిస్తూ, మరొకవైపు తీవ్రపదజాలముతో, పర్మనెంటు సెటిల్మెంటును జమీందారీ విధానమును ఖండించినంత మాత్రమున ఒరిగిన దేమిటి? పైగా రిసెర్చి చేసి కొన్ని ఎస్టేటులలో 1801 శిస్తుల పరిమితి నేటి శిస్తులకన్న తగ్గదనియు, అందుచేతనే తామాసూత్రాన్ని వ్యతిరేకించారా అన్నట్లు 24 వతేదీ సంపాదకీయంలో వ్రాస్తున్నారు. ఇదియే నిజమైన ఆక్షేపణ అయితే 3వ తేదీ పత్రికలోని "శేరీరైతుల శిస్తు కూడ తగ్గించవలసి వచ్చి ప్రభుత్వాదాయము తగ్గిపోవున"ను భయానికి తావు ఉండదుగా? 17 వ తేదీ పత్రికలో మాదిరిగా రాజీగా జమీందారులు ప్రభుత్వ శిస్తు రేట్లనే కోరుతూ మద్రాస్ గవర్నమెంటుతో పరిష్కారం చేసికోవాలని కోరి యుండరు గదా?

నిజమేమిటంటే కృష్ణాపత్రిక, పొరపాటుననో, ఉద్దేశపూర్వకముగానో జమీందారుల కనుకూలముగ కొన్ని వాదనలు గావించింది. తరువాత ప్రజల ఒత్తిడి వలిననో, పొరపాటు గ్రహించియో 24 వ తేదీ పత్రికలో శిస్తులను తగ్గించుటకు తాము సుముఖులమేననియు, సంకుచిత విధానమైన పర్మనెంటు సెటిల్మెంటును, జమీందారీ విధానాన్ని రద్దు చేయాలనే తమ ఉద్దేశమైనట్లు వ్రాసింది. ఇటుల అభిప్రాయం మార్చుకొనుటకు సంతసింప వలసిందే? కాని దానితోపాటు సోషలిస్టులు తప్పు అర్థం చేసికొనుటలో పొరపాటు పడ్డారని వ్రాయడం, తాము మొదటినుండి ఒకే విధానాన్ని సూచించుచున్నట్లు ధ్వనించుతోంది. సోషలిస్టులము అపోహ పడలేదు. కృష్ణాపత్రికయే అభిప్రాయాన్ని మార్చుకోవలసివచ్చి, అటుల చేసినటుల అంగీకరింపలేక, ఉపాయాల నన్వేషించి వెనుకటి సంగతులను సమర్థించుకో జూస్తోంది.

సోషలిస్టుల కార్యక్రమం స్పష్టమే. ఆంధ్ర రాష్ట్రరైతుసంఘ సూచనలను సంపూర్ణంగా బలపరుస్తాము. జమీందారీ విధానం నాశనం చేయుట మా ఆశయం. కాని ఆ ఆశయాన్ని చేరగల్గుటకు తాత్కాలిక సంస్కరణమైన ప్రకాశం కమిటీ రిపోర్టును బలపరుస్తాము. అంతేగాని కృష్ణాపత్రిక వలే తీవ్రపదజాల ముఃయోగిస్తూ, రిపోర్టుకంటే తక్కువైన రాజీ షరతులను సూచించము. కుంటి సమర్థనకంటే చేసిన పొరపాటు అంగీకరించుట గౌరవప్రదమని సోషలిస్టులు యెంచుతారు. అంతరాత్మ ప్రబోధితులకంటే భౌతికవాదులే తప్పులను సులభంగా అంగీకరించి ఆత్మ పరీక్ష చేసుకోగల రేమో!

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్ధ సంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

ప్రకటన రేట్లు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు)

నెలకు 20 అం॥ లోపల	అంగుళానికి	రూ.	0—6—0
,, 20" అం॥ పైన	,,		0—4—0
,, 100" అం॥ పైన	,,		0—3—0
పేజీ	రు 10—0—0 లు		
½ పేజీ	6—0—0 లు		
¼ పేజీ	3—0—0 లు		

షరా:—ఈ రేట్లుపైన కమిషన్లు, డిస్కౌంటులు ఇవ్వబడవు. రు 0—8—0 లకు తక్కువ ప్రకటనలు తీసుకొనబడవు. నెలకగు డబ్బు ముందుగా ఇవ్వవలెను.

ప్రత్యేక చోటునకు, ప్రత్యేక రేట్లు.

మేనేజరు
నవశక్తి.

* * ★

చందాదారులను చేర్పించాలి!

జనవరి ఈ క్రింది విధంగా జేర్పించాలని క్రొత్తగా మరో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్టు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజాసామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీసభ్యులు తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తిచేస్తారని నమ్ముతున్నాం.

	జనవరి నెల కోటా	డిశంబరు నెలలో చేర్పించినది.
విశాఖపట్టణం	5	2
తూ. గోదావరి	30	4
ప. గోదావరి	50	14
కృష్ణా జిల్లా	50	59
గుంటూరు	30	29
నెల్లూరు	20	3
రాయలసీమ	10	4
ఇతర స్థలాలు	5	14
	200	126

ఏజెన్సీ ప్రజల నికృష్ట జీవనం

శ్రీ పార్ధసారధి

ఈనాడు ఏజెన్సీ (మన్యపు ప్రదేశము) పూర్తిగా సత్యకాలపు మనుష్యులచేత నిండి ఉంది. ఆరోగ్య విధానాల్లో, విద్యా విషయాల్లో, రాకపోకల సౌకర్యాల్లో, అన్నివిషయాలలోనూ వెనుకబడి పోయింది. నాగరికత మారలేదు. అంతా పూర్వపు పద్ధతి. వ్యవసాయపు విధానాలు తెలియవు. మూఢాచారాలు పోలేదు. అజ్ఞానము ప్రబలిపోయింది. అన్నివిధాలా నాగరికులచేత దోపిడి చేయబడుతూ తాము సంపాదించిన స్వల్పమూ కూడ తిన నోచుకోలేదు. ప్రభుత్వము యీ కోయ, అనార్య, అబొరిజనల్ కొండరెడ్డి శాఖల పట్ల మౌనం వహించడము శోచనీయం.

ఏజెన్సీలో విద్య పూర్తిగా శూన్యం. ఏ పది పన్నెండు గ్రామాలకో ఒక పాఠశాల ఉండడం కోయ ప్రజలకు విద్యవలని లాభనష్టాలు తెలియకపోవడం. వున్న ఉపాధ్యాయులు కూడ పై అధికార్ల భయం (రాకపోకల సౌకర్యాలు లేని కారణమున) లేకపోవడం వల్ల సరిగా బోధించకపోవడంచేత యీ అత్యల్ప విద్యకూడ కొంచెమైనా అదనం కావడం లేదు.

రాకపోకల సౌకర్యాలు పూర్తిగా శూన్యం. కారణం తాము ఒత్తిడి చేసి తగిన సౌకర్యాలు పొందే శక్తి ఆ అమాయక ప్రజలలో లేకపోవడము. ఒక గ్రామంనుంచి మరియొక గ్రామము వెళ్ళాలంటే చాల ప్రయాసతో జంతువుల భయముతో వెళ్ళవలసినదే. నాగరికత విషయంలో పూర్వాచారాలే. రాక్షసవివాహాలు. తమ పెద్దలవలె కట్టు బట్టలలో గడపడమున్నూ: ఎన్ని విధాల బోధించినా నేటి ప్రపంచమే వారి కవసరము లేకపోవుచున్నది. తపాలా సౌకర్యాలు ఏమీ లేవు. వుత్తరాలు రావు. వచ్చినా అందవు. వ్యవసాయం చేసే పద్ధతులు తెలియవు. ఒక కొత్తి పదుమదుగాని, ఒక విధానము గాని లేదు. సంవత్సరం పొడుగునా స్త్రీ పురుషులు కష్టపడి పనిచేసి పంటలు పండిస్తారు తగిన నీటిసౌకర్యాలు లేకపోవడంవల్ల పంటలు సరిగా పండవు. పైగా అతివృష్టి అనావృష్టి దోషాలు. ఈ పండిన పంటను కూడ సరిగా పోగుచేసుకోలేరు. కోతల సమయంలో కొత్తలు చెయ్యకపోతే పంటలు నేలపాలైనా సరే కొత్తలు మొదలు; తరువాత పంట. ఆరోగ్యాలు తక్కువ. రోగాలు ఎక్కువ. రోగాలు వస్తే మందులు వేసుకోరు. వెజ్జులను పిలిపించి వారి మంత్ర తంత్రములకు లోనై వైద్యము చేయించుకుంటారు. ఈ వెజ్జులు పూర్తిగా ఆ యా రోగుల నుంచి ధనం సంగ్రహించి క్షుద్ర దేవతారాధన చేసి, విపరీతమైన నటనలు కనపరచి పాపం పూర్తిగా రోగులను పీడించి వేస్తారు. ఎప్పటికైనా రోగం కుదరవచ్చు. కుదరకపోవచ్చు. నీటి సౌకర్యాలు లేవు ఊరికి ఒక నుయ్యి వుండడం దుర్లభం. రాతి ప్రదేశం కావడంవల్ల చాల లోతులో కాని నీరు పుట్టదు. ఆ నూతినుంచే గ్రామస్థులంతా నీళ్ళు వాడుకోవాలి. వేసవికాలంలో మాత్రం నీళ్ళు లేక తహ తహలాడిపోవాలి. దోమల బాధ హెచ్చు. తద్వారా తరచు మలేరియా అనుగ్రహిస్తుంది. ఒక సారి స్నేహం చేసిందా ప్రతీ సంవత్సరం శనకాలములో వచ్చి చూస్తుంది. వైద్య సహాయం లేక యీ జ్వరాలు విజృంభించిపోయినవి. పంటలు తక్కువ. పన్నులు మైదాన ప్రాంతాల్లో వలె హెచ్చుగా లేకపోయినా పంట లేనప్పుడు ఆ పన్నులు కూడా దుర్భరమే. ఒకవేళ పండినా నాలుగు నెలకే సరిపోతుంది. మిగతా ఎనిమిది నెలలు దుంపలు, అడవి ఓషధులు, ప్రభుత్వం మినహాయించిన తాటికల్లు వగైరా వల్ల ప్రాణం నిలుపుకోవాలి. గతి లేక వెల్లడి ప్రాంతాలకు వస్తే సి. టి. యాక్టు నిర్బంధం తప్పదుగదా?

పెట్టుబడిదార్ల దోపిడి.

ఏజెన్సీవాసుల కృషి వ్యవసాయము (ఏకొద్దిమందో కూలిపనులు చేసినప్పటికిన్నీ) స్త్రీ పురుషులు వ్యవసాయ పనుల్లో లగ్నమై వుండడంవల్ల తమ సరకులను పైకి పంపడం పైసరకులను తెచ్చుకోవడం లేనేలేదు. ఈ సంగతి కని పెట్టిమైదానవాసులు వెల్లడి ప్రదేశాలలోని సరకులను ఏజెన్సీలోనికి తీసుకొనివెళ్ళి విపరీతమైన లాభములతో 3 శేర్ల కుంచములతో ఆ యా ప్రజలకు కొలిచి సౌకర్యాలు చేస్తూ వున్నట్లు పైకి కనుపిస్తూ స్వలాభం పొందుతూ వున్నారు. నాణెముల విలువ యెరుగని ఆ కొండ ప్రజల వద్ద డబ్బు తీసుకొనుటకు మారుగా (ఎవరివగ్గర నాణెములు లేవు గాని వున్నవారిదగ్గరనయినా) వారి పంటను వెల్లడి ప్రదేశాలలోని ధరలను బాగుగా తగ్గించి, 6 శేర్ల కుంచముతో కొలుచుకోవడం మామూలు. ఈవిధంగా యిచ్చిపుచ్చుకునే రెంటిలోను బరువులు తేడాలే కాకుండా తప్పుడు కొలపాత్రలు, దొంగతూనికరాళ్ళ వల్ల విపరీతమైన లాభాలను పొందుతూనే వున్నారు.

షాహుకార్లు యీ రైతులు అప్పులు తీసుకుంటేనేచాలునని ఎదురు చూస్తూ వుంటారు. ఏదో విధముగా అప్పులు తీసుకొనేలా ప్రబోధం చేస్తారు. ఇచ్చిన పైకమునకు $1\frac{1}{2}$ లేక 2 రెట్లు మొత్తమునకు (వీలునుబట్టి యింకా యెక్కువకు) హెచ్చు వడ్డీకి నోటు వ్రాయించి తమ అక్రమ విధానం ప్రకారం పంటకాలంలో సస్యము కొలుచుకుంటారు. ఎక్కువ మొత్తమునుగూర్చి ప్రశ్నిస్తే భయమునకుమాత్రమే అని సమాధానము చెప్పేస్తారు. బిల్లు వచ్చిన తరువాత వడ్డీ చాలడంలేదని వెల్లడి ప్రాంతాల్లోనే యీ దురాచారం ప్రారంభమైంది.

కొందరు రైతులు షాహుకార్లవద్దతీసుకొన్న ప్రతి రూపాయకు ఒక కదివెడు సస్యమును (6 కుంచాలకు పైగా) వడ్డీ తీసుకుంటారు. అనగా నాలుగు నెలల విరామములో రెట్టింపుగాని మూడురెట్లుగాని యింకా యెక్కువగాని (నువ్వుల విషయంలో) వడ్డీ అన్నమాట.

పన్నులు కట్టేరోజుల్లో పన్నులు. ఉద్యోగస్తుల మామూళ్ళు. అన్నీకలిపి కరణాలు చెప్పిన మొత్తాన్ని వడ్డీకి తెచ్చి తీర్చేస్తారు.

గ్రామ పెద్దలవద్ద వెజ్జులిచ్చు ద్రవ్య దేవతారాధనలకై అప్పుడప్పుడు పైకం గుంజుతూ వుంటారు. అమ్మవారికి దయరాకపోయినా పెద్దమ్మకు మాత్రం దయకలుగుతుంది.

ఈ షాహుకార్లే కాకుండా వీరి అమాయకత్వాన్ని సత్యకాలపు వ్యవహారాలని గుర్తెరిగిన కొందరు నాగరికులు కర్ర కంట్రాక్టు కలప కంట్రాక్టు, యితర వర్తకములు చేసి, డబ్బు కూడబెట్టడానికి బయలుదేరారు. కంట్రాక్టు షరతులు బ్రతికివున్న చెట్లపైనే అయినా, తమ కుటుంబ వ్యవహారాలకు, వ్యవసాయాలకు కావలసిన కలపను బండిని వుపయోగించుకోకుండా అమ్ముకొనే పద్ధతిని నెత్తిమోపులుగా తెచ్చుకోవలసిన అనుకూలాలున్నా ఆయా కంట్రాక్టర్లు ఎండిన పుల్లలమోపులకే అపరాధం విధిస్తూ, నాగలికర్రలు కొట్టినవారిని పీడిస్తూ "అడవిలో ఆకు కరవు" అను సామెతను ఋజువు చేశారు. ఎప్పుడైనా యేకోయ రైతైనా యెదిరించినట్లయితే తప్పుడు కేసుపెట్టి అధికార్లను సంతుష్టిపరచి, ఆయా ఖర్చుల మొత్తాన్ని అపరాధాన్ని, ఆయా రైతులవల్లనే వసూలు చేస్తారు. న్యాయాన్ని కాపాడవలసిన ఉద్యోగస్థులే యిల్లా చేస్తే? కలప, వెదుళ్ళను నరికి, రవాణాచేయుటకు తగిన కూలీసంఖ్య లేనప్పుడు అమాయ రైతులను బెదరించి పనులు చేయించుకొని మొక్కుబడి కూలి మంజూరు చేస్తారు. ఒక్కొక్కప్పుడు వెట్టిచాకిరీ కూడాను. స్వంత పనులున్నా మానుకోవాలి.

వర్తకులు సాధారణంగా ఒకటి రెండుసార్లు సామాన్యపు లావాదేవీలతో నమ్మకం కలిగించి క్రమంగా వర్తకం పెద్దదిచేసి, నకిలీ కరెన్సీ నోట్లతో కథ నడుపుతారు. పాపం ఆ అమాయకులు పుచ్చుకోక తప్పదు. పుచ్చుకోకపోతే మార్చి తెచ్చే నెపంమీద మళ్ళీ కనిపించరు. కనిపించినా తీపిమాట లుపయోగించి వర్తకం నడుపుకుంటారు.

భవిష్యజ్ఞానశూన్యతవల్ల ఆ రోజు గడవడమే మహానందంగా యెంచు యీ ఆటవికులు కోతలకు, పండుగలకు అప్పులుతెచ్చి త్రాగి తందనా బాడుతూ శాశ్వత దరిద్రంలో మునిగిపోతూనే వున్నారు. షాహుకార్లను పెంచుతునేవున్నారు:

వీరేగాక అప్పుడప్పుడు నకిలీ ఉద్యోగస్థుల అట్టహాసం కొంత వీరిని దోచుకొంటుంది. ఏదో హోదా పేరుచెప్పి అడవివస్తువులను ఉచితంగా బెదరించి సంగ్రహించుకు పోతారు.

కావలసిన సౌకర్యాలు.

ప్రస్తుతపరిస్థితుల్లో ఏజన్సీలో గవర్నమెంటు ఆటవికులకు రక్షణతోగూడిన నిర్బంధ ప్రాథమికవిద్య అమలుచేస్తే అజ్ఞానం, మూఢత్వం తొలగిపోయి తమ సౌకర్యాలకు ఆందోళన చేయగల శక్తి వారికి కలుగవచ్చు. ఋణపరిష్కార చట్టం ఏజన్సీలకు ప్రాకించినా అవిద్య కారణంగా దాని స్వల్ప లాభాలుకూడ యెవరికీ తెలియడం లేదు. వ్యవసాయపు సౌకర్యాలకు కొండవాగులను మరమ్మతు చేయించి, నీటి సౌకర్యాలు చేయించాలి. నూతులు విరివిగా త్రవ్వించాలి. తగినన్ని ఆస్పత్రులు యేర్పాటు చేయాలి. వ్యవసాయ నిపుణులను రప్పించి వ్యవసాయ విధానాలు తెలియ జెప్పించాలి. షాహుకార్లదోపిడిని పూర్తిగా అరికట్టి, స్వల్ప వడ్డీలతో అప్పులిచ్చే యేర్పాట్లు చెయ్యాలి. ఒక కమిటీని నియమించి యీ ఆదిమ నివాసుల కష్టాలను తెలిసికొని, తొలగించడానికి ప్రయత్నించాలి. కాని "మేము (మంత్రులు) యేజన్సీల్లోకి వెళ్లతున్నాము చూస్తున్నాము" అన్నంతటిలో ఆ ప్రజల కష్టాలు పోతాయా?

ఆంధ్ర కార్మికులు నానాట చైతన్యం పొందుతున్నారు

విశాఖపట్నం

హార్బరు కార్మికుల కష్టాలు

సివిల్ యింజనీరింగ్ డిపార్టుమెంటులో 40 మంది మగవారు, 20 మంది ఆడవారు, 15 మంది బోయ్ కూలీలు పని చేస్తున్నారు. రోజుకు 0—4—0 కూలి. అందరూ కూడ దాదాపు 8 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. కూలీలు పర్మనెంటు కూలీలు అయినా న్యాయమైన పబ్లిక్ సెలవులు, ఆదివారాల శెలవులు వీరికి లేవు. ఒక్క ప్రివిలేజిలీవు మాత్రం 15 రోజులుఉంది. పనివాళ్ళు ప్రివిలేజి లీవు క్రింద సెలవు పెడితే అధికారులు సెల వీయటంలేదు. ఈ క్రిస్టమస్ పండుగకి హార్బరులో అందరికీ 6 రోజులు సెలవులిచ్చారు. కాని నాగా వేశారు. ఈ సంగతి తెలిసిన వెంటనే అందరూ ఒక్కుమ్మడిగా 28 వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు పోర్టు యింజనీయరు వద్దకు వెళ్లి నాగా వెయ్యవద్దనీ, ప్రివిలేజి లీవు క్రింద సెలవీయటం న్యాయమనీ ఒక అర్జీ అందచేశారు. అందుమీద పి. యి. గారు శని, సోమవారములు పనిచేసుకొమ్మన్నారు. అందుచే పనివారంతాకలసియూనియన్ ఆఫీసుకు వచ్చి, యూనియన్ అధికారులకురిపోర్టుచేశారు. అందరూగూడ న్యాయమైన ఆదివారం సెలవలు, పండుగ సెలవలు, ప్రివిలేజి సెలవలు సంపాదించుకొనుటకు చాలపట్టుదలగా నున్నారు.

అధికారులు చేస్తున్న మోసం

హార్బరులో దాదాపు 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్నవారున్నా, క్రిందటి సంవత్సరమే పర్మనెంటు స్కేళ్లు అంటూ వచ్చాయి. ఇవి పనివాళ్ళను తీసివెయ్యటంకోసం, జీతాలు తగ్గించటంకోసం వస్తున్నాయి. అవి ఇంతవరకు రెండుసార్లు వచ్చాయి. "పర్మనెంటు స్కేళ్లు"కు డాక్టరు పరీక్ష వుంటుంది. డాక్టరు గారు పోర్టు అధికారులిచ్చిన లిస్టుప్రకారం అన్‌ఫిట్ (unfit) చేస్తారు. రు. 25—0—0 లు జీతం ఇప్పుడు పర్మనెంటు అయినతరువాత రు. 20—0—0 లు అయాయి. ఈవిధంగా పనివాళ్ళను తీసివేయటం, జీతాలు తగ్గించటంకోసం పర్మనెంటు స్కేళ్లను అమలు జరుపుతున్నారు మాటిమాటికి. 15 సంవత్సరాలు నుంచి చేసిన సర్వీసును మంటగల్పి, మొన్నటినుంచే పనిలో చేరినట్లు (పర్మనెంటు స్కేళ్లు వచ్చినప్పటినుంచి) వ్రాసి సంతకాలు పెట్టిస్తున్నారు. కొన్ని సెక్షనులవాళ్లు తెలియక సంతకాలు పెట్టేశారు. కాని "స్టోరు లైను"కార్మికులు ఈమోసాన్ని గ్రహించారు. "ఎవ్వరం సంతకాలు పెట్టం" అని నిరాకరించారు. యూనియను తగినచర్య తీసుకొంటోంది.

కాకినాడ

స్టీమరు కార్మికుని మరణము.

రాయ్ అండ్ ఛటర్జీ కంపెనీలో రావాడ రామస్వామి అనే ఫోర్మన్ 23-12-38 తెల్లవారుఝామున 5 గంటలకు "రిండా" అనే ఓడలో 1 వ నెంబరు హేచ్‌వద్దకు పనికయి పోయి చీకటిగా నుండుటచే ప్రమాద వశాత్తు 12 గజాల ఎత్తునుండి బోర్లపడ్డాడు. బలమయిన గాయాలు తగిలాయి. 24 వ తేదీని అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు, 25 తేదీ రాత్రి 7 గంటలకాతడు మరణించాడు; 26 వ తేదీ పోస్టుమార్టెం చేయగా, గుండె కమిలిపోయింది. రొమ్ములోని నాళం చీలి పోయింది. కడుపులోని ప్రేగులు కదిలిపోయాయి.

26 వ తేదీ సాయంత్రం కూలీ సంఘం యాజమాన్యాన 200 మంది యీయన శవాన్ని నిశ్శబ్దంగా ఊరేగించి తీసుకువెళ్లారు. శవము పెట్టిమీద ఎర్రజెండా ఉంచబడింది. వందలకొలదీ ప్రజలు ఈవిషాద వార్తకు వగచారు. యిదివరలో యీలా ఎందరో కూలీలు మరణించినా ఇట్టి ప్రదర్శనము జరగలేదు. 29-12-38 తేదీని ఒకని చేతులు ఓడలో నలిగి పోయాయి. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.

పని సమయములో యీలా ప్రమాదాల పాలయినా కూలీలకు జరిగిన ప్రమాదము వివరాలన్నీ లేబరు కమీషనర్‌కు తెలియజేసి యజమానులనుండి కాంపెన్సేషన్‌ను, కార్మికుల కిప్పించడానికి కూలీ సంఘాలు పని చేయాలి.

ఇదివరలో లరీస్ కంపెనీలో కూలీల గ్యాంగుకు రోజు 1కి 14 అణాలిచ్చేవారు. కాని కార్మిక సంఘం ఒత్తిడివల్ల దీనిని 29-12-38 తేదీనుండి రు. 1-8-0 లకు హెచ్చించారు. బియ్యం 20 శేర్లు శాంక్షన్ చేయబడింది.

తెనాలి

కూలీ కుటుంబానికి నష్ట పరిహారం.

తెనాలి మ్యునిసిపాలిటీకి సంబంధించిన రోడ్డు బాగుచేయుచుండగా 9-3-38 తేదీని కొల్లిపాటి నాగడు అను 20 సంవత్సరాల వయస్సుగల కూలి రోడ్డు బాగు

కార్మిక సమస్యలు

చేయు బండకింద పడి చనిపోయెను. ఈ సమాచారము తెనాలి సోషలిస్టు పార్టీ వారికి తెలిసి మ్యునిసిపాలిటీ నుంచి చనిపోయిన కూలీ కుటుంబానికి నష్టపరిహారము ఇప్పించాలని మద్రాసు లేబరు కమీషనరుకు వ్రాసిరి. చనిపోయిన కూలీ భార్య పాపమ్మ తనకు నష్ట పరిహారము ఇప్పించవలెనని మ్యునిసిపాలిటీవారికి, లేబరు కమీషనరుగారికి 17—5—38 వ తేదీని నోటీసులు పంపెను. తరువాత 24-9-38 వ తేదీని లేబరు కమీషనరుగారు విచారించి 30-9-38 వ తేదీని 501 రూపాయలు నష్ట పరిహారము ఇవ్వవలసినదిగా తీర్పు చెప్పిరి.

ఈ చనిపోయిన కూలీకి తల్లి, ఒక తమ్ముడు వున్నారు. ఈ 501 రూపాయిలను - భార్య పాపమ్మకు రు. 250—8—0 లు తల్లికి, తమ్ముడికి కలిసి రు. 250—8—0 లు - ఇచ్చేటట్లు తీర్పు చెప్పిరి. ఈ సొమ్మును ఏదైనా ప్రతిఫలమువచ్చు భూమిగాని, ఇల్లుగాని కొనుక్కొనే యడల ఒక్కసారిగా ఇస్తారేగాని లేకపోతే వాయిదాలుగా భార్యకు 9 రూపాయీల చొప్పున, తల్లికి, తమ్ముడికి 15 రూపాయీల చొప్పున ఇస్తూ వుంటారు. మొదటి వాయిదా సొమ్ము ఈ నెల 12 వ తేదీని పంపారు.

ఈ విధముగా తెనాలిలో సోషలిస్టు పార్టీవారు లోగడ రెండు కుటుంబాలకు నష్ట పరిహారము ఇప్పించారు. చిరుమామిళ్ళ వెంకయ్యగార్కి ఫ్యాక్టరీలో పని చేస్తుండగా దెబ్బ తగిలి కన్ను పోయినందుకు 232 రూపాయిలున్ను వరుచూరి ఆదెమ్మ అను ఆమె భర్త ఫ్యాక్టరీలో దెబ్బతగిలి చనిపోయినందుకు ఆమెకు 560 రూపాయిలున్నూ ఇప్పించారు.

చీరాల

పొగాకు పనివారల సంఘము

కొన్ని షరతులమీద సంఘము గుర్తించబడినది.

26 వ తేదీ పొగాకు పనివారల సంఘ కార్యనిర్వాహక వర్గము శ్రీ మాదవపెద్ది కాళిదాసుగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఈక్రిందితీర్మానములు గావించినది.

1. నూతన జనరల్ సెక్రటరీ ఎన్నిక జరుగునంత వరకు యూనియన్ ఉపాధ్యక్ష పదవియందున్న శ్రీ వెలగపూడి కృష్ణమూర్తిగారినే జనరల్ సెక్రటరీ బాధ్యత నెరవేర్చుటకు అధికార మిచ్చిరి.

2. పొగాకు కంపెనీ అధికారులు జిల్లా కలెక్టరు ద్వారా కొండా వెంకటప్పయ్య పంతులు గారికి పనివారల సంఘమును కొన్ని షరతులమీద అంగీకరించెదమని తెలుపుచు వ్రాసిన లేఖకు ఆమోదము తెలుపుచు, ఆ షరతులలో కొన్ని మార్పు చేయుటకు యూనియన్ అధ్యక్షునికి అధికార మిచ్చిరి.

ఈ సమావేశమునకు శ్రీ కొండా వెంకటప్పయ్య గారు హాజరైరి.

పనివారల సంఘ సంయుక్త కార్యదర్శులు యిరువురు ఉండగా ఉపాధ్యక్ష హోదా గల్గినవారిని ప్రధాన కార్యదర్శిగా పనిచేయవలెనని తీర్మానించటం సంయుక్తకార్యదర్శులకు అసంతృప్తి కలిగించక మానదు. గత మాసములో ప్రధానకార్యదర్శి ఎన్నికయందు యూనియన్ సభ్యులమధ్య భేదాభిప్రాయములు బయలు పడినది. అప్పుడు అత్యధిక సంఖ్యాకులు శ్రీ శివయ్య గారు ప్రధాన కార్యదర్శిగా వుండాలని కోరారు. నెల రోజులు వరకు తిరిగి యెన్నికలైననూ జరపక సంఘ నియమావళికి, ఆచారమునకు విరుద్ధముగా ఉపాధ్యక్షునే ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించ మనటం సమంజసముగా లేదు.

రెండవ తీర్మానం:—పనివారల సంఘము కొన్ని షరతులతో గుర్తించబడినది. సంఘమును యజమానులు ఎట్టి షరతులు లేకుండా గుర్తించాలని, అనుభవము సంపాదించిన కార్మిక సంఘాలన్ని పోరాడుచున్నవి. (కొన్ని షరతులతో సంఘమును గుర్తించడం సంఘాభివృద్ధికి తోడ్పడుటకు మారుగా సంఘమును బలహీనపరచును.)

అందువలన యూనియన్‌వారు, యజమానులు ఈ షరతులతో గుర్తించటమువలన పనివారల స్థితిగతులలో కలుగు మార్పులను కార్మికులందరికి విశదపరచి, పనివారల యితర కోర్కెలతోబాటు, ఎట్టి షరతులు లేకుండా యూనియన్‌ను గుర్తించాలని అందోళన జరపాలి.

ధవళేశ్వరము

పి. డబ్ల్యు. డి. కాకింగు వర్కర్సు యూనియన్.

ధవళేశ్వరము పి. డబ్ల్యు. డి. పడవలు మరమత్తు చేయువారు సంఘమును యేర్పాటు చేసుకొనిరి. ఇదివరకే ధవళేశ్వరము పి. డబ్ల్యు. డి. వర్కుషాపు పనివారందరు కలసి సంఘమును యేర్పాటు చేసుకొని సమ్మెకూడా చేసినారు. ఈ కాకింగు వర్కర్సుకూడ ఆ సంఘములోనే కలసి పనిచేస్తే బాగుంటుంది.

ట్రేడ్ యూనియన్ సమావేశం

జినీవా కార్మిక ప్రతినిధి ఎన్నిక

అఖిల భారత ట్రేడు యూనియన్ కాంగ్రెస్ కౌన్సిల్ బొంబాయి కార్మిక తగాదాల బిల్లు, నవంబరు 7 వ తేదీన జరిగిన జనరల్ స్ట్రైయిక్, జనీవా సమావేశమునకు ప్రతినిధి యెన్నిక, బెంగాల్ జ్యూట్ వర్కర్సు సమ్మె. కార్మిక హక్కులను కాపాడుటకు లేబరు లెజస్లేషన్ మొదలగు విషయములను గూర్చి చర్చించుటకు లక్నోలో 23-12-38 తేదీ సమావేశమయింది.

నేషనల్ ట్రేడు యూనియన్, ఫెడరేషన్ ట్రేడు యూనియన్ కాంగ్రెస్ యైక్యత జరిగిన తరువాత ఇదే ప్రథమ సమావేశము. జనివాకు ప్రతినిధిని పంపుటయందు అతివాద, మితవాద కార్మిక నాయకులకు గల్గిన భేదాభిప్రాయములను సాకుగాగొని, కొంతమంది మితవాద కార్మిక నాయకులు ట్రేడు యూనియన్ కాంగ్రెసులో 1929 సంవత్సరములో చీలిక గల్గించిరి. అందువలన రెండు ట్రేడు యూనియన్ సంస్థలకు గల్గిన యైక్యత విరిగి యీ జినీవా సమస్యపై చీలిక గలగవచ్చునని కొన్ని పత్రికలు ఆశించినవి. నవంబరు 7 వ తేదీ జనరల్ స్ట్రైయిక్‌నుగూర్చి కాంగ్రెస్ సోషలిస్టులకు కమ్యూనిస్టులకు గల్గిన యభిప్రాయ భేదములు కూడ ట్రేడు యూనియన్ కాంగ్రెసు యైక్యతకు భంగము కల్గునను యనుమానము కల్గినది.

సోషలిస్టులు; కమ్యూనిస్టులు, రాయిస్టులు, ముస్లింలీగువారు - యీ వివిధ రాజకీయ దృక్పధములు కల్గిన వారందరి యైక్యత యెంత వరకు నిలుచునా యను యనుమానముకూడ వ్యాపించినది. వివిధరాజకీయయాశయములుకల వారందరికూటమైననూ, కార్మికవర్గశ్రేయస్సే ప్రధానముగా గొని, ట్రేడుయూనియన్ కాంగ్రెస్ నిర్మాణములో వున్న ఆశయము సోషలిష్టు సమాజ నిర్మాణమని అంగీకరించి, వర్గ పోరాట సూత్రము ననుసరించి కార్యాచరణ యందు నిమగ్నులై, మెజారిటీ తీర్మానము గౌరవించినయడల మిగిలిన భేదములన్ని మరుగుపడి, కార్మిక సంఘాల యైక్యత శాశ్వతమగును.

ట్రేడుయూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులగు డాక్టరు సురేశబెనర్జీగారు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులనుగూర్చి పరిశీలించుచూ వుపన్యసించారు. ఈ వుపన్యాసమందు నవంబరు 7వ తేదీ ఘట్టమునుగూర్చి మాట్లాడుతూ కమ్యూనిష్టులు అంబేద్కరు, జమ్నాదాసు మెహతాలతో కలశారని; జాతీయజండాను, గాంధిటోపిని, అగౌరపరచారని పత్రికలలో ప్రకటించిన భాగము యదార్థము కాదని, వుపసంహరించుకొనుచూ ప్రెస్ రిపోర్టులనుండి తొలగించుటకు కూడ అంగీకరించారు. మొత్తముమీద సమావేశము శాంతముగానే యేవిధమైన వుద్రేకములు లేకుండానే జరిగినదని ట్రేడుయూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించాడు. కార్మికోద్యమాభివృద్ధికి యిదియొక శుభసూచకము.

జినీవాకు ప్రతినిధి యెన్నికకు నింబకరు (కమ్యూనిష్టు) హరిహరనాధశాస్త్రి (కాంగ్రెస్ సోషలిష్టు) పోటీచేశారు. ఫెడరేషన్‌ను వారు పోటీ చెయ్యలేదు. రాజకీయముగా, కమ్యూనిష్టులకు, కాంగ్రెస్ సోషలిష్టులకుగల కొద్దిపాటి భేదముల సర్దుకొన లేకపోయారని తేలినది. చివరకు నింబకరు (కమ్యూనిష్టు)కు 21 ఓట్లు, హరిహరధశాస్త్రికి 13 ఓట్లు వచ్చినవి.

ఇది ట్రేడుయూనియన్ కాంగ్రెస్ కమ్యూనిష్టు పంథానే అంగీకరించినదని స్పష్టమగుతున్నది. నేషనల్ ప్లానింగు కమిటీకి యన్. యం. జోషిగారిని యెన్నుకొనిరి,

బొంబాయి కార్మిక బిల్లునుగూర్చి కార్మికులకు అనర్థదాయకమనియు, కంపెని యూనియన్సుకు ఇంకా అనేక రకముల సంఘాల వుత్పత్తికికారణమయి కార్మికోద్యమమునకుప్రతిబంధకము కల్గించుననియు తీర్మానించిరి. నవంబరు 7వ తేదిన తుపాకులు ప్రేల్చినందుకు ఖండించుచూ, కార్మికులను సమ్మె చేసినందులకు యభినందించిరి. అంతే బొంబాయి కాంగ్రెస్ సోషలిస్టుల పాలసీ (Stand)ను అఖిలభారత ట్రేడు యూనియన్ కాంగ్రెస్ నిరాకరించి బొంబాయి ట్రేడు యూనియన్ కాంగ్రెస్ పంథాను యభినందించిన దన్నమాట.

కార్మికులకు అనుగుణ్యమగు శాసనము వివిధ రాష్ట్ర ప్రభుత్వములు తీసుకొని వచ్చుటకుగాను, ఒక చట్టమును తయారుచేసి ప్రచారము చెయ్యాలని తీర్మానించినది.

జనవరి 22 వ తేదిన బొంబాయి కార్మిక చట్టమును నిరసించుచూ, అది ఆచరణలోనికి తీసుకొని రాకుండాలని ఆందోళన జరుపుటకు అఖిలభారత దినముగా జరపాలని తీర్మానించినది. బెంగాలు జ్యూటు అర్డినెన్సును నిరశించుచూ, పనివారలను యభినందించినది. కాంగ్రెసు కొయలిషన్ మంత్రివర్గము యేర్పడిన అస్సాములో కార్మికుల పరిస్థితులను గూర్చి విచారణ కమిటీని నియమించాలని కోరినది.

ట్రేడు యూనియన్ కాంగ్రెస్ నేషనల్ ట్రేడు యూనియన్ ఫెడరేషను మరియొక సంవత్సరము వరకు కలసి వుండుటకు నిశ్చయించిరి.

ట్రేడు యూనియన్సు యైక్యత కల్గిన తరువాత అన్ని రాష్ట్రము లందును కార్మిక పోరాటాలు యభివృద్ధి చెందినవి. ఇప్పుడు కార్మికోద్యమములో చీలికలు లేకపోవుట వలన, యైక్యత యేర్పడుటవలన, యీ పోరాటాలన్నిటిని కేంద్రీకరించి, అఖిలభారత ట్రేడు యూనియన్ కాంగ్రెస్ నాయకత్వము వహించుటకు యెట్టి యడ్డంకులు లేవు. ఈ వర్గపోరాటాలు యభివృద్ధి చెంది క్రోడీకరింపబడిన యడల మరియొక సంవత్సరము వరకు కల్గిన యైక్యత శాశ్వతమగును. నాయకత్వమునకై పెనుగులాడు కొంతమంది స్వార్థపరులు యైక్యతను భేదించవలెనని ప్రయత్నించిననూ, దైనందిన కార్యాచరణ యందు కలసి పనిచేయుచూ కార్మిక వర్గ పోరాటాభివృద్ధి యగుచున్నపుడు ఈస్వార్థపరులు కార్మికవర్గ యైక్యతను భేదింపలేరు. ట్రేడు యూనియన్ కాంగ్రెస్ యైక్యత— శాశ్వత మగుగాక.

సౌత్ ఇండియా రైల్వే కార్మికుల పోరాటం

హిందూదేశము మొత్తము మీద రైల్వే బోర్డువారు అవలంబించిన ఆర్థిక విధానమునకు యస్. ఐ. రైల్వే కార్మికులు కూడా గురి కావలసి వచ్చినది. రైల్వే దొరల దోపిడీ విధానము ఎదుర్కొనేందుకు న్యాయమైన సర్వీసు పరిస్థితులను ఏర్పరచుకొనుటకు రైల్వే కార్మికులు తమ వర్గ సంస్థను రోజురోజుకు వృద్ధి జేసుకుంటూ వచ్చారు.

1927 లో ఇండియా గవర్నమెంటువారు యిద్దరు ఆఫీసర్లను యస్. ఐ. రైల్వే వర్కుషాపులకు పంపారు. ఆ యాఫీసర్ల సూచనల మూలంగా 1928 జులైలో 3,171 రైల్వే కార్మికులను తగ్గిస్తామని ఏజంటుగారు ప్రకటించారు. ఈ రిట్రెంచిమెంటు పెనుఘాతాన్ని ఎదుర్కొనేందుకు కార్మికులు సమ్మె చేయాలసి వచ్చింది. గోల్డెన్‌రాకు, నాగపట్నము, పోదనూరు వర్కుషాపు కార్మికులు సమ్మె ప్రారంభించారు. సమ్మె రైల్వే అంతటికి పాకింది. కార్మికులు చాలా వుత్సాహంగా, పట్టుదలతో తమ న్యాయమైన హక్కుల కొరకు పోరాటము సాగించారు. సమ్మెను అణచివేయటానికి సామ్రాజ్యవాదులు పూనుకొన్నారు. అసమ్మెను పఠిసించిన సర్కారుగాని, సింగారవేలు శెట్టిని అరెస్టుచేసారు, 144 సెక్షను వుపయోగించారు. రెండుసార్లు పోలీసులు కార్మికుల పైన కాల్పులు జరిపారు. బ్రిటిష్ ప్రభుత్వము యస్. ఐ. ఆర్. కుట్రకేసుబెట్టి చాలామంది కార్మిక నాయకులను బంధించారు ఆరోజులలో బ్రిటిష్ పెట్టుబడి విధానమునకు వ్యతిరేకముగా పోరాటం సాగించుచున్న యస్. ఐ. రైల్వే కార్మికులను జాతీయ కాంగ్రెసు తోడ్పడక పోవుచేతనూ, మితవాద రైల్వే కార్మిక నాయకులు సంకుచిత దృష్టితో రైల్వే కార్మికుల పోరాటమునను స్థానికముగానే చేయుటకు ప్రయత్నించుటవల్ల సామ్రాజ్యవాదుల నిరంకుశత్వానికి, పోలీసు అత్యాచారాలకి, రైల్వే కార్మికులు లొంగవలసి వచ్చింది. సమ్మె భగ్నం కాగానే ఏజంటు రిట్రెంచిమెంటు కొనసాగించారు.

సమ్మె అనంతరము యూనియన్ చాలా బలహీనత జెదింది. కార్మికులలో భయం ఎక్కువయింది, అందులో అతివాద, మితవాద భేదాభిప్రాయాలు ఎక్కువయి, రెండు యూనియన్లు ఏర్పడివలసి వచ్చింది. కార్మికుల నిరంతర కృషివల్ల 1938 నుంచి అతివాదుల నాయకత్వం క్రింద వున్న యూనియన్ బలపడటం సాగింది. మీటింగులు, కరపత్రముల ద్వారా వారి కనీసపు కోర్కెలకు ఆందోళన జేయుచున్నారు. రైల్వే కార్మికులను క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన బోవుచున్నవి. ఫెడరల్ రైల్వే అథారిటీకి వ్యతిరేకంగా గొప్ప పోరాటము సాగించడానికి కార్మికులు తయారగుచున్నారు. కాపున ఒకసారి కార్మికుల శక్తికి హడలిపోయిన రైల్వే ఏజెంటు ముందుగా మేల్కొనటం సాగించాడు. మితవాదులను దగ్గరకు రాబట్టుటకు పన్నాగాలు పన్నటం మొదలు పెట్టాడు.

1938 డిశంబరు 12 వ తేదీన యస్. ఐ. ఆర్. ఏజంటు, యస్. ఐ. రయిల్వే లేబరు యూనియనును గుర్తించారు. ఏజంటుగారు పెట్టిన కండిషన్లను లేబరు యూనియన్‌వారు వొప్పుకొన్నారు, ఆ కండిషన్లలో ముఖ్యమైనవి. (1) యూనియన్ రూల్సును, యస్. ఐ. ఆర్. అధికారవర్గము ఆమోదించాలి. (2) రైల్వే అధికారవర్గమునకు యిష్టము వచ్చినపుడు రికగ్నిషను తొలగించవచ్చును. (3) యూనియన్ సభ్యులపేర్లు, జమాఖర్చు లెఖ్ఖలు అధికారులకు పంపాలి. (4) యూనియన్‌ద్వారా జేసే విన్నపాలన్నీ యూనియన్ కేంద్ర కార్యనిర్వాహక వర్గముద్వారా ఏజంటుగారికి పంపాలి. విన్నపాలన్నీ కనీసము ఒక తరగతి పనివారలకైనా జెందియుండాలి. (5) రైల్వే అధికారుల వీలునుబట్టి, రూల్సుప్రకారము పొందవలసిన లీవు, ప్యాసులు, సౌకర్యపు టిక్కెట్టు ఆర్డర్లు పనివారలకు యిస్తారు. యూనియన్ పనిజూడటానికని ఎక్కువసౌకర్యాలియివ్వరు. కొని ఏజంటుగారితో సంప్రదింపుకు వచ్చినప్పుడు మాత్రము స్పెషల్ క్యాజుయలులీవు, స్పెషల్ ప్యాసులు యిస్తారు. (6) యూనియన్ సభ్యులుగా జేరమని యిష్టములేని పనివారల నిర్బంధము చేయకూడదు. (7) యూనియన్ రికగ్నిషను అయిన తరువాత కూడా స్టాఫ్ కమిటీలు వుంటవి స్టాఫ్ కమిటీ సభ్యులను రాజీనామా యివ్వమని బలవంతం జేయకూడదు. (8) అఖిలభారత రైల్వే ఫెడరేషను వారు రైల్వే బోర్డువారితో సంప్రతించుచున్నట్లుగా యూనియన్‌వారు కూడా ఏజంటుతో సంప్రతించాలి (9) యూనియన్ మెమోరాండము మూడు వారాలు ముందుగా ఏజంటుగారికి అందజేయాలి. (10) ఎక్కువ ప్రయోజనం పెట్టకుండా కొన్ని మాత్రమే ప్రతి మూడు నెలలకొకసారి చర్చలు సాగించాలి.

ఈ షరతులతో వున్న రికగ్నిషను వల్ల రైల్వే కార్మికులకు లాభం వున్నదా? లేదని చెప్పక తప్పదు. కార్మికులలో ఐకమత్యమును భగ్నముజేయుటకు ఏర్పరచిన స్టాఫ్ కమిటీలు వుండాలట! వాటిద్వారా కార్మికులు తమ కష్టాలను చెప్పుకోవచ్చునట, పైగా యూనియన్‌ను గుర్తించారట. దీనిలో అర్థంలేదు. రాబోవు రైల్వే కార్మికుల పోరాటమును భగ్నంజేయుటకే యీ రికగ్నిషను ఏర్పడింది. దానికి మితవాద రైల్వే కార్మికనాయకులు దోహదమిస్తూవున్నారు. రైల్వేలన్నింటిని పరిపాలించుచున్నది రైల్వే బోర్డువారు యూనియన్ ద్వారా ముఖ్యమైన హక్కుల కొరకు మెమోరాండము పంపుకుంటే యీ సమస్యలు రైల్వే బోర్డు పరిష్కరించాలని దొరలు జవాబిస్తారు. రికగ్నిషన్ తీసివేయటానికి దొరలు అధికారము ఏర్పరచుకొన్నారు. వ్యక్తిగత కేసులు తీసుకొని రాగూడదనుటలో దొరల వుద్దేశమిదే. వ్యక్తిగతంగా ప్రమోషన్లలో, సెలవలలో, ప్యాసుల విషయములో అన్యాయాలు యధావిధిగా సాగుతవి. జనరల్ సమస్యలు రైల్వేబోర్డువారు దేశులో వున్నవని మంచి మాటలతో జవాబిస్తూ వుండవచ్చును. రికగ్నిషనను బూటకపు మాటలతో కార్మికులలో ఐకమత్యమును నాశనముచేసి, ఫెడరల్ రైల్వే అథారిటీని ఏర్పాటు జేయవచ్చు. జాబు ఏజన్సీ ద్వారా మొబయిల్ గ్యాంగుల ద్వారా క్రొత్త క్రొత్త యంత్రములను దింపుతూ, ఖాళీయున్న స్థానాలలో క్రొత్త వారిని చేర్చుకోకుండా, రిట్రెంచిమెంటును దొడ్డిదోవగుండా దింపవచ్చును. ఇట్టి షరతులతో యూనియన్ రికగ్నిషన్ ఆమోదించుట పొరపాటు, కార్మికులకు ద్రోహము చేయుట తప్ప మరేమిగాదు రైల్వే కార్మికులు మేల్కొని యితర రైల్వేలలోనైన యిట్టి కుతంత్రములకు లోబడకుందురుగాక!

మోటారు డ్రైవర్ల ఇబ్బందులు

కామ్రేడ్ మునిపల్లె రామారావు

కేంద్రశాసనసభలో మోటారుబిల్లుకు యజమానుల హక్కులను, కాపాడుటకు అనేక సవరణలపై సవరణలు తీసికొనివచ్చి హోరాహోరి మాట్లాడిరి. కాని మోటారు డ్రైవర్ల విషయము వచ్చినప్పుడు యన్. యమ్. జోషీ, రంగా మొదలైన కార్మిక శ్రేయోభిలాషులు తప్ప వారి తరపున మాట్లాడేవారే లేరు!

మోటారు కార్మికుల యిబ్బందులు

బీదలు క్లీనరుగా కొన్నిరోజులు పనిచేసి డ్రైవర్లదయ సంపాదించుకొని, వారికి తృణమో పణమో చేతిలోపెట్టి డ్రైవింగు నేర్చుకొనుట ప్రారంభించును. తాత్కాలికపు లైసెన్సు సంపాదించుటకు ఎంతమంది పోలీసుల, సూపరెంటు ఆఫీసు గుమాస్తాలకు లంచాలు పెట్టవలయునో ఆలోచించండి! పర్మెనెంటు (Permanent licence) లైసన్సు సంపాదించుటకెన్ని తంటాలు పడవలయునో ఓద డ్రైవర్లకెరుక! ఇల్లో వాకిలో అమ్మి శ్రీరామా మోటారు స్కూలుబోటి స్కూళ్ళలో డ్రైవింగునేర్చుకొనువారు కొందరు. పోనీ యేదో విధంగా డ్రైవింగు నేర్చుకుంటే ప్రొవిజనల్, పర్మనెంటు లైసన్సులకు రూ. 10 ల, బాడ్జీకి రూ. 3 లు. రిన్యూయల్ లైసెన్సుకు యేటేట రూ. 3 లు ఫొటోలు తీయించుటకు, పోలీసు లంచాలకు క్లీను డ్రెస్సులకు ఎక్కడనుండి డబ్బు తేగలడు?

ఉద్యోగముకొరకు వుతకులాడబోతే తీవ్రమైనపోటీ, వృత్తి చూడబోతే దినదినగండం, యజమానులు, అధికారులు, ప్రయాణీకులు అందరూ దబాయించేవారే. పైన జుల్మానాలు, శిక్షలు.

ఓవరులోడింగు బాధ్యత ఎవరిది?

ఓవరు లోడింగువలన లాభముయజమానికి. కేసులు కండక్టర్లమీద, డ్రైవర్లమీద. డ్రైవర్లపై కేసులుపెట్టుట చాల అన్యాయము ప్రయాణికుల బస్సులలో వారు ఓవరులోడ్ అయినది, లేనిది చూచుట బహుదుర్లభము. వారెంతసేపటికి ముందు చూపుకల్గి దారిలో జాగ్రత్తగా బస్సును నడుపుటవరకే వారి బాధ్యత. ఓవరు లోడింగు చూచుటకు వీలుండదు కూడా. ఓవరు లోడింగుకేసులు వారిపై పెట్టకూడదని అనేక సభలలో తీర్మానించటమైనది.

ఓవరుస్పీడు (Over Speed) ఎందుకని చేయుదురు

బస్సులు, ప్లెజరు కారులు వేగముగా నడపబడుటకు బాధ్యులెక్కువగా యజమానులు, అధికారులు, అధికారు లాలస్యముగా బయలుదేరేది, డ్రైవర్లను తొందరపెట్టేది, బస్సులను రైలు పోటీకి నిలుపుటకు స్పీడు యెక్కువగా పోవునట్లు యజమాను లాజ్ఞాపింతురు. వారి మాటవినకపోతే ఎక్కడ వుద్యోగము నుండి తొలగింతురో! యని భయము, ప్యాసింజర్ల కొరకు ఆలస్యము చేసేది, టైముకు పోవుటకు స్పీడు ఎక్కించేది, అందులకు ఓవరుస్పీడు చేయుదురు కాని డ్రైవర్లు భార్యా బిడ్డలను తొందరగా పోయిచూచుకొనుటకు కాదు. ప్లజరు కార్ల యజమానులు ప్రయాణము చేయునప్పుడు వారి దర్జా అందరు చూడవలయుననియు, అర్జంటు పనివున్నప్పుడు తొందరచేత డ్రైవరు నూపిరి సలుపనీయరు. డాక్టరు జయివుద్దీను అహమద్, సూర్యకుమారసోమగార్లు స్పీడును నిర్ణయము చేయుటకు తెచ్చిన సవరణ ఓడిపోవుట కడు సోచనీయము.

గంటల పరిమితి లేదు.

ప్యాసింజర్లు, బస్సుడ్రైవర్లు తెల్లవారుఝామున మూడు నాల్గు గంటలకు లేచి రాత్రి 12 గంటలవరకు యజమాని పనిలో నుండవలసినదే. ఆదివారము శలవు లేదు. పండుగశలవులంతకన్న లేవు. ఆఖరికి జబ్బు పడినప్పుడైన యింటిలో నెవరైన మరణించిన కూడా జీతము నష్టముమీద పనివానిని అప్పజెప్పి శలవు తీసికొనవలసినదే! వారికి క్యాజుయల్, ప్రివిలేజి లీవులు ఎర్పాటు చేయకపోవుట చాలా అన్యాయము. లారీ డ్రైవర్లు రాత్రింపగళ్లు పని చేయవలసినదే. ప్లజరుకార్ల డ్రైవర్ల సంగతి అసలు చెప్పనక్కరే లేదు! ఇంటిలో కూరకాయలు తెచ్చుట, పిల్లల నెత్తుకొనుట, ఆడించుట మొదలైన పనులుకూడా చేయవలసినదే, ఎప్పుడూ స్టియరింగు పట్టుకొని కూర్చొనవలసినదే!

యన్. యం. జోషిగారు రోజు 1కి 9 గంటల పని ఒకేసారి (at a stretch) 5—30 గంటల నుండి 5 గంటల వరకు పనిచేయు గంటలను తగ్గించుటకై తెచ్చిన సవరణలు నెగ్గుటకు వారుచేసిన కృషికి డ్రైవర్లు కృతజ్ఞులు. వారమునకు పని 54 గంటలనుండి 45 గంటలవరకు తగ్గించు అధికారం రాష్ట్ర ప్రభుత్వములకు వదలవలసినదను సవరణ ఓడిపోవుటకు కాంగ్రెసు పార్టీవారే బాధ్యులు. వారు తటస్థంగా నుండుట విషాదకరము.

డ్రైవర్లపై కేసులు

డ్రైవర్లు కేసులలో పడుబాధ వర్ణనాతీతము వారి జీతము పొట్టకూటికి, కట్ట బట్టకేసరిపోదు! జీతాలు కూడా బకాయిలు. యీ స్థితిలో కోర్టు చుట్టూ తిరుగవలయుననిన యెంత బాధో ఆలోచించండి. ప్లీడరు ఫీజులు, సాక్ష్యల ఖర్చులు. పోలీసు లంచాలకు భార్యల మెడలలోని పుస్తె, పూసలుకూడ అమ్ము స్థితికి పోయారు.

ఓవర్‌లోడు, ఓవర్‌స్పీడు,రాంగుసైడులకు, బజారులలో నిలపరను నేరాలకు పోలీసులకు మామూళ్లు యివ్వకపోతే పెట్టుకేసులకు డ్రైవర్లు గురి కావలసినదే? ప్రమాదములకు కారణము లెక్కువగా బ్రేకులు, లైట్లు సరిగా లేకపోవుట యజమానులు కారులను సరియైన స్థితిలోపెట్టక యేదో విధముగా కాలము నెట్టివేయమని డ్రైవరును బాధించుదురు. మాట వినకపోతే వుద్యోగమూడునని భయముతో ఆ తుక్కు కారుతోనే కాలక్షేపము చేయవలసి వచ్చిన ప్రమాదములు జరుగుతాయి. అధికారులు లంచాలు తిని యెటువంటి కారుకైనా లైసెన్సు లిస్తారు. లాభము యజమానులకు—ప్రమాదము ప్రయాణీకులకు డ్రైవర్లకు.

స్వల్పనేరములకు రూ. 50 నుండి-రూ 20 లకు సర్దారు మంగళసింగుగారి సవరణప్రకారం నిర్ణయించుట గ్రుడ్డిలోమెల్ల, అబ్దుల్ రషీదుగారన్నట్లు, బీద బస్సు డ్రైవర్లు పడు బాధలు చూస్తూ వుంటే రూ. 20 జుల్మానా అయినా ఎక్కడనుండి ఎన్నిరోజులు కష్టిస్తే వస్తుంది? అబ్దుల్ రషీదుగారు కఠినశైదు క్లాజు తీసివేయవలసినదని తెచ్చిన సవరణకు దారిని వేనోళ్ళ పొగడవలయు. కాని అది ఓడిపోయింది, దీనికి కారణం పెట్టుబడిదారీ దృష్టిగలవారు సభ్యులగుటయే కాని, రషీద్‌గారి ప్రయత్నం వల్ల ఓవర్‌స్పీడుకు జుల్మానా రూ. 200 ల నుండి రూ. 100 లకు తగ్గించబడినది ఈకేసులన్నియు అపీలుచేసికో వచ్చునను సవరణ మాత్రం నెగ్గింది. ఎశెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు కార్మికుల విషయము వచ్చినప్పుడు మూగనోము పట్టుట చాల విచారవిచారకరంగా నున్నది.

క్లీనర్లు పశువులా? మానవులా?

క్లీనర్లు పశువుల కంటె హీనముగా చూడబడుదురు. వారికిచ్చునది. వారికిచ్చునది నెల 1కి మూడో, నాల్గో వుంటుంది. చాకరిచూడబోతే బండచాకిరి. కార్లక్రింద బడి దొర్లుతూ వాటిని శుభ్రపరచుట, బాగుచేయుట ఎంతో కష్టము. యజమానుల యిండ్లలో పనిచేయవలయును. ఇంకా ఎంతో వెట్టిచాకిరి చేయవలయును. లేకపోతే కొరడా దెబ్బలు.

కండక్టర్లు

కండక్టర్లు యజమానులే వుండవచ్చు. వారి చుట్టపక్కములు లేక జీతములపై నౌకర్లుండవచ్చును. వారుచేయుపనులు కఠికములు కావు కాని జీతము స్వల్పము (రూ. 10-15) అది కూడా సక్రమముగా ముట్టకపోవుట, శలవులు లేకపోవుట, వుద్యోగము ఖాయముకాకపోవుట మొదలయినవి వారికష్టములు. ఓవరులోడింగు విషయములో ఎక్కువగా యజమానుల కోర్కెపైననే జరుగును కాన ఆ కేసులకు యజమానులే జవాబుదారి అయి వుండవలెను.

ఆంధ్ర రాష్ట్ర మోటారు పనివారల సంఘములు యీ క్రింది కనీసపు హక్కులకై అలజడి కావించవలయును.

1. ఓవర్ లోడింగు కేసులను డ్రైవర్ల మీద కండక్టర్లమీద పెట్టకూడదు.
2. స్పీడు నిర్ణయముచేసి అంతకు మించి బండి పోకుండా వుండునట్లు స్పీడుగవర్నలను ఏర్పాటు చేయవలయును.
3. లైసెన్సు ఉచితముగా నివ్వవలయును.
4. బాడ్జీల ఫీజును రద్దు చేయవలయును.
5. కనీసపు జీతము నెల 1కి 30 రూపాయలుండవలయును.
6. క్యాజుయల్, ప్రివిలేజి సిక్కులీవులు ఒక్కొక్క నెల వుండవలయును.
7. వారమునకు 48 గంటల పని.
8. నిరుద్యోగ భృతి.
9. ప్రావిడెంటు ఫండు నేర్పాటు చేయుట.
10. పిల్లలకు ఉచిత విద్య.
11. స్వల్ప నేరములకు (minor crimes) రూ 5 జుల్మానా మించకూడదు (వీటిని యజమానులవద్ద వసూలు చేయవలయును.)
12. ప్రమాదములకు యజమానులు నష్టపరిహారము ఇవ్వవలయును.

ఆత్మహత్యకు కారణం

(6 వ పేజీ తరువాయి)

క్టరుకోసం సార్జెంటు వెళ్ళారు మరల నన్ను చావగొట్టారు. ఇకనన్ను బ్రతుకనివ్వరు" అని దండముపెడుతూ భార్య యేడుస్తూ వెంటబడ్డా ఆగకుండా తన ఇంటిప్రక్కనున్న భావిలో దూకి చనిపోయినాడు. ఆరాత్రికి సత్తెనపల్లి పోలీసు అధికారులంతా వచ్చిరి. "శరీరము మీద కమిలిన దెబ్బలున్నవి; దెబ్బలు పడలేకనే భావిలో దూకి ఆత్మహత్యచేసుకున్నాడని" సత్తెనపల్లి సబ్‌మేజస్ట్రీటుయెదుట 300 మంది జనసమూహము సమక్షంలో పంచాయితీదార్లందరు యేకాభిప్రాయంతో పంచాయితీ నామా తీర్మానించిరి.

6వ తేదీ టి. గజపతిరావునాయుడు (గుంటూరు డిప్యూటీ కలెక్టరు) మాదలకువచ్చి కేసు విచారణ జరిపిరి. సాక్షులుగా 8 మందిని విచారించిరి. అందులో గ్రామ కరణం తన సాక్ష్యంలో సత్తెనపల్లిస్టేషనులో పోలీసులు కొట్టారా? అని అడుగగా చనిపోయిన లక్ష్మయ్య "కొట్టలేదులేండి" అన్నాడని చెప్పిరి. 7వ తేదీ లక్ష్మయ్య భార్య కోటమ్మ మరికొందరి సాక్షులను విచారించవలసినదిగా 10 మంది సాక్షుల లిష్టును డిప్యూటీ కలెక్టరువద్ద దాఖలుచేసెను. 15 వ తేదీన సత్తెనపల్లిలో యీ సాక్షులను విచారించిరి. విచారణ సమయంలో నరసారావుపేట డిప్యూటీ పోలిసు సూపరింటెండెంటు, సత్తెనపల్లి సర్కిలు యిన స్పెక్టరు, మాదల గ్రామ మునసబు వుండిరి, సాక్షులను క్రాసుపరీక్ష చేసిరి. ఉద్యోగుల దెబ్బలు పడలేక తుపాకుల లక్ష్మయ్య, తుపాకుల రాముడు భార్యలచేత శరీరమంతా కావు కాయించుకుంటున్నప్పుడు చూచినవాండ్లు సాక్ష్యమిచ్చారు. అందరు చెప్పిన దానినిబట్టి పోలీసులు, గ్రామమునసబు కొట్టినట్లున్నూ యీబాధపడలేక లక్ష్మయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుచున్నది. డిప్యూటీ కలెక్టరుగారి రిపోర్టు యింకా ప్రకటింపబడలేదు. పోలీసులను, మునసబును విచారించిరో లేదో తెలియదు. రోజుకురోజు ఆరిపోర్టు వస్తుందేమోనని ఆశిస్తున్నాము. కాని యింతవరకు 3 నెలలు గడచినా దిక్కులేదు.

ఆత్మహత్య జరిగిన తర్వాత 7వ తేదీ ప్రధానమంత్రి గౌ॥ సి. రాజగోపాలాచారిగారికి చనిపోయిన లక్ష్మయ్య భార్య కోటమ్మ సత్తెనపల్లి పోలీసులు, మాదలగ్రామమునసబు కొట్టిన దెబ్బలే తనభర్త ఆత్మహత్యకు కారణమైనదనీ, స్వతంత్ర నిష్పాక్షిక విచారణ జరుపవలసినగా తంతినిచ్చింది. అనాడే సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసుసంఘము తంతినంపింది. వీటి ఫలితమేమో తెలియదు. ఈ ఆత్మహత్య సందర్భంలో మదరాసు అసెంబ్లీకి కల్లూరి చంద్రమౌళి, యం. యల్. ఎ., గారున్నూ, కౌన్సిలుకు ఉప్పులూరి వెంకట పున్నయ్య గారున్నూ ప్రశ్న లుపంపిరి, వాని సంగతి యేమైంది తెలియదు. ప్రజాప్రతినిధులుగా నున్న కాంగ్రెసు మంత్రులు రాజ్యాంగాన్ని నిర్వహిస్తున్న యీ రోజులలో యింత అన్యాయము, ఇట్టి నిర్బంధం, యీ పోలీసు జబర్దస్తీలు జరుగడము చూస్తే దిక్కులేకుండావున్న బీద జనానికి న్యాయంగాని, రక్షణగాని, ప్రశాంతంగాని కలదాయని దిగులేస్తున్నది. ఈ పోలీసు నిరంకుశత్వాన్ని ప్రజలంతా గమనించి నిష్కారణంగా దెబ్బలుతిని భయపడి చనిపోయిన లక్ష్మయ్యకుటుంబానికి సంపూర్ణంగా సానుభూతి చూపిస్తారని కోరుచున్నాము. ప్రజాసంఘాలన్నీ కాంగ్రెసు నాయకులంతా చనిపోయిన లక్ష్మయ్య కుటుంబానికి న్యాయంజరపటానికి తీవ్రాందోళన సాగిస్తారని కోరుచున్నాము.

కాంగ్రెస్ ప్రభుత్వము వెంటనే శ్రద్ధవహించి సమగ్రంగా అధికార, అనధికారులతోకూడిన కమిటీ చేవిచారణ జరిపించి సత్యము బయల్పరచేకరని ఆశిస్తున్నాము.

ఆంధ్రరాష్ట్రమా, తుంగభద్ర ప్రాజెక్టా? ఏదిముందు?

గతమాసం 18—19 తేదీలలో ద్వితీయ రాయలసీమ మహాసభ ప్రొద్దుటూరులోనూ, 24—25 తేదీలలో మరొక రాయలసీమ మహాసభ ఆదోనిలోనూ జరిగాయి. ఆదోని సభ జరుగుతుందని ప్రకటించిన తరువాతనే ప్రొద్దుటూరు సమావేశానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. దీన్నిబట్టే బోధపడుతుంది. రెండుసభల సమావేశ కర్తలలో భేదాభిప్రాయాలున్నవని.

ప్రొద్దుటూరు సమావేశానికి అధ్యక్షులు జాతీయోద్యమంలో, ముఖ్యముగా కాంగ్రెసు ఉద్యమంలో, విశేషానుభవం గలిగిన గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు. ఆదోని సభకు అధ్యక్షత వహించిన ఆర్. సూర్యనారాయణ రావుగారు సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ అనే మితవాద రాజకీయ సంస్థకు చెందిన ఒక దివాన్ బహదూర్. రాయలసీమలో తుంగభద్రా ప్రాజెక్టు మొదలైన నీటివసతుల నిర్మాణము రాయలసీమ యొక్క పారిశ్రామికాభివృద్ధితో బాటు సాగించేవరకూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆపియుంచాలని ఆదోని సభయొక్క ఉద్దేశం. ఇక, ఆసమావేశంలో పాల్గొనదగేవారు శాసన సభాసభ్యులు, జిల్లాబోర్డు సభ్యులు, మదరాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ (పైసభ) ఓటర్లు మాత్రమే. పత్రికలలో కొన్ని విమర్శలు జరిగాక, ఎసెంబ్లీ వోటర్లు కూడా పాల్గొనవచ్చునని అంగీకరించారు. సమావేశంలో ప్రతిపాదింపబడిన ప్రతి తీర్మానం సభయొక్క ఉద్దేశానికి భిన్నము కాకుండా ఉండేలాగు కట్టుదిట్టాలు సభానిర్వాహకులు ముందే చేసుకున్నారు. ఒకపని జరిగే వరకు యింకొకపని ఆపి యుంచవలసినదేనని సభయొక్క ప్రధానోద్దేశమే అయితే, ఎంత మంది ప్రతినిధులు వచ్చినా ఎంతటి విద్యాధికులు వచ్చినా, ఎన్ని విషయనిర్ణయ సభలు జరిగినా ఫలితం ఉండదుకదా! ఓ రామచంద్ర రావుగారి వంటి ప్రతినిధులు ప్రధాన తీర్మానముపై ఉపన్యసించడానికి ఉద్యుక్తులయితే, వీల్లేదని మొట్టమొదట అధ్యక్షులు రూలింగ్ యిచ్చి, ఇతర ప్రతినిధుల ఒత్తిడిపై ఆరూలింగును విరమించుకోవలసి వచ్చింది. కాని, తీర్మానం మాత్రం అధిక సంఖ్యాకులచేత ఆమోదించబడింది.

ప్రొద్దుటూరు సమావేశంలో ప్రముఖులైన చెరుకుపల్లి నారాయణమూర్తిగారు మొదలైనవారు చర్చలో పాల్గొనుటకు సంపూర్ణమైన అవకాశం యివ్వబడింది. దీనినిబట్టి ఒక విషయం తెలుస్తోంది. ఆదోని సభ రాయలసీమ ప్రజాబాహుళ్యానికి ప్రాతినిధ్యం వహించజాలక ప్రజాతంత్ర సూత్రాలకే విరుద్ధంగా నడిచింది. ప్రొద్దుటూరు సభలో మాత్రం ప్రజాతంత్ర సూత్రాలకు అనుగుణ్యమైన కార్యకలాపం జరిగింది.

ప్రొద్దుటూరు సభ

ఐతే ప్రొద్దుటూరు సభానిర్వాహకులలో కూడా లోపం లేకపోలేదు. ఆదోని సభనుగురించి ప్రకటనలు రాగానే యీ సభజరపాలని నిశ్చయించినట్లున్నారు. అంతే, ఒకవైపున ముందు ప్రాజెక్టు తరువాత ఆంధ్రరాష్ట్రం అని తీర్మానం ఒప్పుకుంటూంటే, కాదు ఆంధ్రరాష్ట్రమే ముందు, ప్రాజెక్టు తరువాత అనే అభిప్రాయం ప్రకటించడానికి పట్టుదలవహించారని స్పష్టమైపోయింది. అంతేకాదు, ప్రొద్దుటూరులో అత్యధిక సంఖ్యాకులచే ఆమోదించబడిన తీర్మానం ఈ విధంగా వుంది:—

"రాయలసీమ ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానికాభివృద్ధికిని, భాషాభివృద్ధికిని, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం అవసరమని యీ సభవారభిప్రాయపడుచు, భాషాప్రయుక్తరాష్ట్రమును గురించి మద్రాసు ఎసెంబ్లీ తీర్మానమునకు తమ పరిపూర్ణామోదమును చూపుటయేగాక బ్రిటిషు గవర్నమెంటు వారు ఆంధ్రరాష్ట్రమును, శ్రీభాగ్ ఒడంబడికననుసరించి వెంటనే ప్రత్యేకించవలయునని కోరుచున్నారు."

ప్రజాబాహుళ్యాన్ని సంతృప్తి పరచడానికై రాయలసీమ ఆర్థికాభివృద్ధికి తుంగభద్ర-మరి యితర ప్రాజెక్టులు నిర్మించవలెనని మదరాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం కూడా ప్యాస్ చేయబడింది. శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో, రాయలసీమవాసుల అనుమానాలకు సిద్ధమైన పూర్వకంగా జవాబిచ్చారు. తుంగభద్ర ప్రాజెక్టు నిర్మించడానికి తగిన పరపతి ప్రత్యేకాంధ్రరాష్ట్రానికి ఉండదనే వాదన ఆధార రహితమైనదని ఋజువుచేశారు. కాని, మెకంజీస్కీము స్మాష్టు స్కీమ్-పాలీగారి "ఓ"స్కీమ్ యీ స్కీము లన్నింటినీ వారు చర్చిస్తూ, తుంగభద్ర ప్రాజెక్టు పూర్తికావడానికి 50 లేక 60 సంవత్సరాలు పట్టుతుంది కాబట్టి అంతవరకూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఆపియుంచడం న్యాయమా అని అడిగారు. అంతేగాని, ఇంతపెద్దస్కీమును తలపెట్టనైనా లేని జస్టిస్ మంత్రివర్గాన్ని ఖండించలేదు. ఈ స్కీము ఏమిటి అని కాంగ్రెసు మంత్రివర్గాన్ని సవాలుచేసి అడగలేదు పుంగభద్ర కొరకు ఆంధ్రరాష్ట్రం ఆగడం ఏవిధంగా బాగులేదని హరిసర్వోత్తమరావుగారు అభిప్రాయమిచ్చారో, అదేవిధంగా ఆంధ్రరాష్ట్రం కొరకు వెనకబడియున్న క్షామ బాధిత ప్రజల ఆర్తనాదానికి కూడా ప్రాధాన్యతనివ్వ యుండాల్సింది.

ఆదోని సభ

ఇక ఆదోని సభ వృత్తాంతం చూదాం ఒకవైపున సభానిర్వాహకులు తమ ఉద్దేశం ఆంధ్రరాష్ట్రంపట్ల విరోధం ప్రకటించడానికి కాదనిచెపుతూ, మరొకవైపున సభాధ్యక్షులే అట్టి అభిప్రాయం స్పష్టంగా తెలియజేశారు. (వీరు తమ ఉపన్యాసాన్ని ఆంగ్లభాషలో చదివారు. ఎందువల్లనంటే రాయలసీమలో తెలుగు ఒక్కటే భాష కాదట) వారి అధ్యక్షోపన్యాసంలో యీ క్రింది వాక్యాలు గమనార్హమైనవి:

"అన్నివిధములా వెనుకబడియున్న రాయలసీమ సర్కారులతో చేరిన యెడల ఉన్నదశలో నున్న సర్కారువారు బలహీనులైన రాయలసీమవారిని అణగద్రొక్కుదురనుట సత్యదూరం కాదు.... సర్కారు ఆంధ్రులు అన్నివిధములా మనకన్న ముందు దశలో ఉన్నారు. ధనవంతులు, విద్యావంతులు, వారిలో ఎక్కువగ నున్నారు. వారి అవసరములు తక్కువ."

క్షామదేవత రాయలసీమలో తాండవమాడుతున్నట్లే, ఉత్తర విశాఖ, నెల్లూరు మొదలైన జిల్లాలలోనూ తాండవమాడుతోంది. రాయలసీమలో పంటలు పండక కరువులు వస్తూంటే యీమధ్య నాలుగు సర్కారు జిల్లాలలో సంభవించిన తుపాను బీభత్సంవల్ల రైతులు పన్ను రెమిషన్లు కోరుతున్నారు.

ప్రత్యేకాంధ్రరాష్ట్రం సిద్ధిస్తే, తెలుగుజిల్లాల వల్ల వచ్చే ఆదాయం సాధారణ పరిపాలనా ఖర్చులకే చాలవని శ్రీ సూర్యనారాయణరావు గారు వాదించారు. "వెనుకబడిన జిల్లాలలో అదనంగా ఖర్చుపెట్టవలసిన పరిస్థితుల ట్లుండగా, రాయలసీమ ప్రత్యేకార్థికాభివృద్ధికై వలయు ధనము సేకరించుట దుస్సాధ్యము.కాదు అసాధ్యము" అని పలికారు. ఈరోజున మనకు అవలీలగా వచ్చే ఆదాయంకంటె ఒక్కపైసా కూడా అధికంగా రాదని వారి అభిప్రాయం. కాని,ఇప్పటి భూమిశిస్తు విధానంలో తీవ్రమైన మార్పులుచేసి, ఇన్‌కంటాక్సు పద్ధతిప్రకారం భూస్వాములపైనా, షాహుకార్లపైనా, జమీందార్లపైనా పన్నులు విధిస్తే ప్రత్యేకాంధ్రరాష్ట్రానికి అధికంగా ఆదాయం ఎందుకురాదు? గమనించవలసిన విషయం ఏమంటే, ఆంధ్రజిల్లాల ఆదాయం ఖర్చుకంటే అధికమే. ఈ అదనపు ఆదాయం అరవజిల్లాలలో ఖర్చుపెట్టబడుతుంది రాయలసీమలో ఎందుకు ఖర్చుపెట్టకూడదు?

ఋణము కూడా తగినంతగా లభించదట. ఆంధ్రరాష్ట్రం వస్తే! "మద్రాసు ప్రభుత్వపు ఆర్థిక పరిస్థితి భద్రముగానున్నది. ప్రస్తుతమున్న పరపతితో రాయలసీమాభివృద్ధికై వలయు ద్రవ్యము నంతయు సేకరించవచ్చు" నని సూర్యనారాయణరావుగారు ధీమాగా అంటున్నారు. కాని, ఇన్నియేండ్ల నుంచీ ఎందుకు "సేకరింప"లేక పోయిందో? వచ్చే కొద్దిపాటి ఆదాయంతో ఏవిధంగానైనా పరిపాలనా నిర్వహణ చేయడానికి యిప్పటి కాంగ్రెసు మంత్రులు సంకల్పించు కొన్నారేగాని, ప్రభుత్వపు ఆర్థికస్థితి వీరు అనుకొంటూన్నంత భద్రంగా లేదు. ఇండియా చట్టంలోనే ఈలోపం ఉన్నది.

అయినప్పటికీ, ప్రభుత్వానికి ఆదాయము ఎక్కువగా వచ్చే ప్రాజెక్టులకు అప్పుదొరకదని వాదించడంలో అర్థంలేదు. ప్రభుత్వపు సెక్యూరిటీపై ఎంత పెట్టుబడి అయినా ఋణంగా లభించితీరుతుంది.

ఆదోని మహాసభలో ప్యాసైన తీర్మాన సారాంశం: రాయలసీమ ఆర్థికంగా పేదది; సర్వదా అతివృష్టి, అనావృష్టి వగైరా యీతి బాధలకు లోనై యున్నది; ఇంతవరకూ గవర్నమెంటువారు ఎన్నడూ దాని ప్రత్యేక ఆర్థికోన్నతికై ప్రయత్నించలేదు. ఇప్పుడు, తక్షణము ఆంధ్ర కర్ణాటక రాష్ట్రము లేర్పడితే, అవిరెండూ చిన్నచిన్న రాష్ట్రములుగానే ఉంటవి గనుక రాయలసీమ ప్రజల అభ్యుదయములు కిప్పటికంటె మరీ అధ్వాన్నపుగతియే పట్టకతప్పదు. కాబట్టి, తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం "చాలా భాగం పూర్తి అయ్యేవరకు" ఆంధ్ర కర్ణాటక రాష్ట్రములు నిర్మింపబడ కూడదు.

ప్రధాన సమస్యలు.

ఆదోని, ప్రొద్దుటూరు సమావేశాలలో సమావేశకర్తలు ప్రధాన సమస్యలను మరచిపోవడమో లేక మరుగుపరచడమో చేశారు. రాష్ట్రంవస్తేగాని ప్రాజెక్టురాదని ప్రొద్దుటూరువారు; ప్రాజెక్టు వచ్చేవరకూ రాష్ట్రాన్ని ఆపియుంచాలని ఆదోనివారు ఉపన్యాసాలు-తీర్మానాలుచేశారు. ఈ అంతః కలహంచూచి తమిళులూ, ప్రభుత్వమూ సంతోషిస్తున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు కావాలని యీసారి మదరాసు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకొంటే, ఎట్లాగూ మీ రాయలసీమ ప్రత్యేకాంధ్రరాష్ట్రంలో చేరక తప్పదుకదా; మీలోనే భేదాభిప్రాయములున్నవి గదా; కాబట్టి రాష్ట్రం వచ్చాకనే ప్రాజెక్టుసంగతి చూచుకోవచ్చున"ని మదరాసుప్రభుత్వం జవాబీయవచ్చు. ఆంధ్రరాష్ట్రం మాకు కావాలని విన్నవించుకొంటే, "మీలోనే ఒకభాగం అయిన రాయలసీమవాసులకు తొందరలేదుకదా!" అని జవాబుచెప్పవచ్చు. ఇట్టి సమావేశాలే యిక ముందుకూడా జరిగితే, రాష్ట్రం—ప్రాజెక్టు రెండూ లభించకుండా పోతాయి.

ఎన్ని సంవత్సరాలనుంచి ప్రజలు ఆందోళన చేస్తున్నా, తుంగభద్ర ప్రాజెక్టుగాని - ఆంధ్ర రాష్ట్రంగాని లభించనందుకు అసలుకారణం ఉభయ సమావేశకర్తలు ధైర్యంగా ప్రకటించలేకపోయారు. రెండిటికీ విశేషమైన ఖర్చు అవుతుంది. కాని, నూతన ఇండియా రాజ్యాంగంలో కేంద్రప్రభుత్వానికీ; రాష్ట్రమందలి సివిల్ సర్వీసు-పోలీసు-ఎక్సైజు, జైళ్లు న్యాయ పరిపాలన మొదలైన శాఖలకూ తప్పనిసరిగా మన ఆదాయంలో అత్యధిక భాగాన్ని విడిచి వేయవలసివస్తోంది ఇందువల్లనే ప్రజోపయోగకరమైన పనులకు ధనం సరిపోవడంలేదు. ఆంధ్రరాష్ట్రం వచ్చినా సరిపోదు రాకపోయినా సరిపోవడంలేదు. కాబట్టి, అసలు వేరుపురుగు బ్రిటిషుపరిపాలనావిధానం. దాన్ని ఖండించడానికి ప్రొద్దుటూరులోనూ ఎవరూ పూనుకోలేదు; ఆదోనిలోను పూనుకోలేదు.

ఫెడరేషన్

ఈ నూతన ఇండియా చట్టంలో రెండో భాగం అయిన ఫెడరేషన్‌ను త్వరలోనే ప్రవేశపెట్టడానికి బ్రిటిష్‌వారు సిద్ధముగా ఉన్నారు. అప్పుడు పరిస్థితులు యింకా వెనకబడతాయి. 100 కి 80 వంతుల ఖర్చుపై ప్రజా ప్రతినిధులకప్పుడు ఎట్టి అధికారం ఉండదు. ఇట్టి లోపభూయిష్టమైన ఫెడరల్ రాజ్యాంగాన్ని ఖండిస్తూ తీర్మానం ఏ సమావేశంలోనూ ప్రవేశపెట్టబడలేదు. మరీ విచిత్రం ఏమంటే, ఫెడరేషన్ వస్తే ఆంధ్రరాష్ట్రం తప్పక వస్తుందని వాదించే హేమాహేమీలున్నారు మనలో, యిప్పటికీ ఆంధ్ర పత్రికవంటి సుప్రసిద్ధ జాతీయ పత్రిక "అఫీషియల్ కాంగ్రెసు పాలిసీ"ని అనుసరిస్తాం అని చెప్పుకొంటూ ఆదోని రాయలసీమ సభనుగురించి వ్రాస్తూ 24-12-38 తేదీ సంపాదకీయంలో యీవిధంగా వ్రాసింది. "ఫెడరేషన్ విషయమున కాంగ్రెసుతో నేవిధముగ సమాధానము కుదిరినను ఆంధ్రరాష్ట్ర నిర్మాణము ఫెడరేషనుతోబాటు వచ్చుననుటకు సందియము లేదు." ఒకవైపు బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు ఫెడరేషన్‌లో ఎట్టి మార్పులూ చేయబడవని పార్లమెంటులో మాటిమాటికీ ఖచ్చితంగా చెపుతోంటే, మరొకవైపు కాంగ్రెసు మహాసభ ఫెడరేషన్ ప్రతికూలోద్యమం నేడో రేపో ప్రారంభించడానికి సిద్ధంగాఉంటే, ఆంధ్ర పత్రిక యీవిధంగా వ్రాయడం ఏమీ బాగులేదు

మదరాసు ప్రభుత్వం తుంగభద్ర స్కీమును త్వరలో ప్రారంభించాలని కోరుతూ రెండు స...

(మిగతా 22 వ పేజీలో)

చదుము (మదనపల్లి తాలూకా) గ్రామంలో మహోన్నతమైన సత్యాగ్రహోద్యమం బయలుదేరుచున్నది. పూర్వమునుంచి భూస్వాములు పేద రైతులను కూలీలను నానావిధముల హింసించుచున్నారు. నిర్భీతిగా హత్యలు గావించిన ఉదంతములున్నవి. స్త్రీలను చెరచిన గాథలున్నవి. గుంటుపల్లి రైతుల గుడిసెలను లాగివేసిరి, కుండలను పగులగొట్టిరి. రైతుస్త్రీ (గుగ్గిలపల్లి) మరుపూరి మద్దక్కను నడివీధిలో చంపిరి కరవు రోజులలో రైతుల్ని మోసం చేసి, 6 ముంతల తోకవడ్లు యిచ్చి, భూములను వ్రాయించుకొనిరి. ఈనాము గ్రామములలో సగానికి సగమే పంటను వసూలుచేయుచుండిరి. హరిజనులు సక్రమమైన కూలిఅడిగితే, వారిగుడిశెలన్నీ పెరికివేసిరి.

ఇట్టి ఘోరపరిస్థితులలో, రైతుల రక్షణకై కాంగ్రెసు ఉద్యమాన్ని లేవదీశారు శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారు. రైతుల సేవలోవారు నిమగ్నులైయున్నారు. మదనపల్లి రైతాంగ విద్యాలయంలో తరిఫీతు పొందారు. ఒక కాంగ్రెసు కమిటీని కూడా స్థాపించారు, కాని భూస్వాములు సాహుకార్లు ప్రత్యేక కాంగ్రెసు కమిటీనిపెట్టి అదే సక్రమమైన కమిటీ అని జిల్లాకాంగ్రెసు నాయకులచేత ధృవపరచుకున్నారు. అంతటిలో, కాంగ్రెసుకమిటీఅంటే రైతులకు భక్తినశించింది.

పిమ్మట డి. యస్. వల్లభరావు, కె. నరసింహారెడ్డి యిత్యాదుల తీవ్రకృషివల్ల రైతుసంఘం ఏర్పడింది. రైతుల హక్కులకై ఆ సంఘం పోరాటం ప్రారంభించింది.

ఈ రైతు ఉద్యమాన్ని చంపుటకు భూస్వాములు అనేక కుట్రలు గావించారు. రైతుసంఘంపై దుష్ప్రచారం ప్రారంభించారు. చీటికి మాటికి పోలీసులకు రిపోర్టు, ఉద్యోగస్థులకు రైతులయెడ ద్వేషం పురిగొల్పారు. పోలీసువారిచేత రైతులను బెదరించారు. కాని, రైతు ఉద్యమాన్ని అణచుట వారితరం కాలేదు. కనుక, దౌర్జన్యానికి పూనుకున్నారు. ఉప్పెర వెంకటేసు, హరిజన కదిరప్ప, వెంకటప్ప, వి. నారాయణ, చిన్నప్ప—వీరందరినీ చావగొట్టించినారు. కాని, అహింసామార్గముననే రైతులు తమ ఉద్యమాన్ని విజృంభింపజేయుచున్నారు. సమ్మెలో చేరిన హరిజనుల ఇండ్లను లాగివేసి, బావులలో వారు నీరు త్రాగకుండా హింసించుచున్నారు. పోలీసులను భూస్వాములు స్వాధీనం చేసుకొని, వారిద్వారా సమ్మెను భగ్నం గావించడానికి ప్రయత్నించుచున్నారు.

కాని నిర్విఘ్నముగా సాగుతోంది సమ్మె. రైతులకూ-కూలీలకు మధ్యచక్కనిసామరస్యం ఏర్పడింది. రైతులు కొన్నిభూములను కూలీలకు పంచియిచ్చినారు, రైతుల యీత్యాగమే ఉద్యమాన్ని మహోన్నతము చేయుచున్నది. విప్లవపరిస్థితులలో కూలీ-రైతులు ఏకమగుదురనుటకు చదుము సత్యాగ్రహోద్యమము తార్కాణం.

ఈ ఉద్యమాన్ని పడగొట్టుటకు రైతునాయకులను చంపుట అవసరమని తాటోలు భూస్వాములు రైతునాయకుడయిన పి. సుబ్రహ్మణ్యం గారిని చావమోదిరి. రైతులు చన్నరాయునిపల్లెలో ఉపన్యసింప వని కోరగా, డిసెంబరు 23 వ తేదీ రాత్రి పదిగంటలప్పుడు సుబ్రహ్మణ్యంగారును, డి. యస్. వల్లభరావుగారును బయలుదేరినారు. సుబ్రహ్మణ్యంగారు అర్ధపర్లాంగు ముందున పోవ్కతటస్థించినది. అప్పుడే



భూస్వాముల బృందం వారి మీద పడి చావగొట్టిరి. వెంటనే రైతులు పరుగెత్తుకొనివెళ్లారు కాని ధనిక బృందం పారిపోయారు. రైతు నాయకుడు స్పృహ తెచ్చుకొని, అహింసనే పూజించమని రైతులకు హెచ్చరించాడు, లేనిచో, భూస్వాముల భవనములు ఆనాటితో బుగ్గియై పోవలసినదే కదా!

పోలీసుల వింతచర్య

నేరమును తప్పించుకొనుటకై భూస్వాములు అర్ధరాత్రివేళ ప్రత్యేకబస్సులో పి. టి. ఎం. పోలీసు స్టేషనుకు పోయినారు. ఈ సంగతి విని రైతులు తిరిగి వచ్చుచున్న బస్సును ఆపినారు. అందులో భూస్వామి వెంకట సుబ్బారెడ్డి, యమలూరి నారాయణశర్మ, హిమాన్ సాబు "పెద్దోడు," పోలీసు కానిస్టేబిలు నెం. 902 ఉన్నారు. నేరస్థులను గుర్తుపెట్టి సుబ్రహ్మణ్యంగారు వారిని పోలీసుకానిస్టేబిలుకు అప్పగించిరి. కాని, నేరస్థులను ఎరస్టు చేయలేదు. పోలీసులు మరునాటి ఉదయమే ఈ విషయం రిపోర్టుచేయుటకు పి. టి. యం. స్టేషనుకు పోగా, స్టేషను రైటరు, కానిస్టేబిలు నెం. 902 రైతుల్ని, కాంగ్రెసును దూషించటం ప్రారంభించారు. ఈ కేసును తాము నమ్మడం లేదన్నారు! పైగా సుబ్రహ్మణ్యమును పైసలు చేయనిది ఈ ఉద్యమం ఆగదని మొదటి కానిస్టేబిల్ డి. యస్. వల్లభరావుగారితో బహిరంగంగా అన్నాడు. ఇట్టి పోలీసులు ఉండుట కాంగ్రెసుప్రభుత్వమునకే కళంకము.

సెక్షన్ 144

డిసెంబరు 25-వ తారీఖున పోలీసువారు మరలవచ్చి, రైతునాయకులైన డి. యస్. వల్లభరావు, రేనాటి వెంకట నారాయణగార్లను వెంటనే ఆవూరు విడిచిపెట్టవలెనని ఆజ్ఞాపించారు. లేనిచో సెక్షన్ 144 జారీచేస్తాం అన్నారు. పోలీసులు ధనికులతో చేరి రైతు నాయకులను ఎరస్టుచేయుటకు పూనుకొన్నచో, రైతులందరు 144 సెక్షన్‌ను ధిక్కరించి సత్యాగ్రహం చేయాలని తీర్మానించుకున్నారు. కాని, యింకనూ పోలీసులు ఎవరినీ ఎరస్టు చేయలేదు.

ఈ ఉదంతమునంతా విచారించుటకు చిత్తూరు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణయ్య, కొత్తకోట కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రమణ, మదనపల్లి తాలూకా రైతు సంఘాధ్యక్షులు శ్రీ రేనాటి వెంకట నారాయణగారలు చదుము గ్రామమువచ్చి, భూస్వాములతోను, రైతులతోను మాట్లాడి, సుబ్రహ్మణ్యంగారు ఆదర్శ రైతు సేవకుడనియు, ధనికుల దుర్మార్గమునకు వారు చూపిన అహింస ప్రశంసనీయమనియు, అహింసా—శాంతి పద్ధతితో నడుపబడుచున్న ఈ ఉద్యమాన్ని తాము కొనియాడుచుంటిమనియు చెప్పారు.

(ఒక విలేఖరి)

★ ★ ★

కపిళేశ్వరపురం ఎస్టేటు రైతు మహా సభ.

డిసెంబరు 26 వ తేదీని కపిళేశ్వరపురము (తూర్పు గోదావరి)లో కామ్రేడ్ సి. వి. కృష్ణ రావుగారి అధ్యక్షతనుపై మహాసభ జరిగెను. సుమారు 500 మంది రైతులు సభకు వచ్చిరి. సభలో ప్రకాశం కమిటీ రిపోర్టును బలపరచుచూ రాష్ట్ర రైతు సంఘంవారి సూచనలను అంగీకరించుచూ తీర్మానములు ఆమోదించబడెను. కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్యగారు సదరు జమీందారుగారు, రాణీదారుగారు కమిటీ యెదుట ఇచ్చిన సాక్ష్యమును ప్రభుత్వ నివేదికను ఎదుట పెట్టుకొని విమర్శించిరి. బంజరు భూముల సాగుకు ఎన్నడూ ఒక్క యేగాని కూడా ఖర్చుపెట్టక అందుకై విశేషంగా స్వంత ధనము ఖర్చు వెట్టుచున్నామని సాక్ష్యము చెప్పుట; బకాయిలకై రైతుల వృత్తి—పూస యావత్తు అమ్మించి ఆఖరుపైసవరకూ వసూలు చేయుచు, అవసర సమయములలో రెమిషన్లు యిచ్చుచుంటిమని చెప్పుట — వీటిలో సత్యము ఏమాత్రమూ లేదని నిదర్శన పూర్వకముగా చెప్పిరి. రైత్వారీల భూమిపన్ను నికరాదాయములో సగము అయిఉండగా జమీందారీలలో గవర్నమెంటు రేటుకు తగ్గించుట న్యాయము కాదని ఒకవైపున సాక్ష్యంచెపుతూ, మరొకవైపున నికరాదాయములో మూడవ వంతుకు, రైత్వారీ రేటుకు రెట్టింపుకు, మించకుండా నిర్ణయించబడు శిస్తు న్యాయమైన శిస్తుఅని చెప్పుట పరస్పర విరుద్ధం. రాణీదారుగారు తమ ఎస్టేట్లు ఆదాయం చాలా తగ్గించి చెప్పినప్పటికీ వారు చెప్పినదాని ప్రకారమే కేశనకుర్రు ఎస్టేటులో రూ 12,437-4-3 లున్నూ, కపిళేశ్వరపురం ఎస్టేటులో రూ 28,031-3-8 లున్నూ పెరిగెను. "నా ఖిర్దు" (రైతు స్వాధీనంలో ఉండి పన్ను వసూలగుతూన్నప్పటికీ ఒక్కొక్క సంవత్సరము సాగు చేయబడని భూమి) అంటే పన్ను లేని బంజరు భూమి అని రాణీదారుగారు తప్పు నిర్వచనం యిచ్చి, పై శిస్తు పెరుగుదలకు కారణం లంకలు పెరగగా వచ్చిన 450 3/4 యకరముల "నాఖిర్దు" భూమిని సాగుచేయడం అని ప్రభుత్వ కమిటీ యెదుట సాక్ష్యము యిచ్చారు. వీరే మరొకచోట, లంకల ఆదాయం స్థిరమైనదికాదని చెప్పిరి. చుట్టుప్రక్కల ఉన్న గవర్నమెంటు గ్రామములలో రేట్లే చాలాహెచ్చు చేయబడెనని టేబిల్ I లో చూపిస్తూ, దానికి విరుద్ధంగా టేబిల్ VIII ప్రకారం గవర్నమెంటు రేట్ల ప్రకారం తగ్గిస్తే ఎస్టేటు పేష్కసుచెల్లదని చూపటూనిరి. మనిషి వారీ రేట్లు తమ ఎస్టేట్లలో ఉన్నవని పాపము తెలిసో, తెలియకో అంగీకరించిరి.

స్టేటుమెంటు చివరతన్న ఎపెండిక్సు—సి. ప్రకారం గ్రామసంరక్షణకై ఏటిగట్ల మరమ్మతుకు గత 50 సంవత్సరాలలో ఒక్కపైగానిలైనా ఖర్చుపెట్టలేదనీ పీటిపెట్ల మరియు కాలువలకు చెరువుల మరమ్మతుకు కూడా గత 40 సంవత్సరములనుంచి ఏమీ ఖర్చుపెట్టలేదనీ, వారే సాక్ష్యములో చెప్పుకున్నారు.

ప్రక్కనున్న గవర్నమెంటు గ్రామాలలో గత 30 సంవత్సరములలో ఏమీ రెమిషను యివ్వలేదట. పాపం ఈఎస్టేట్లలోనే 40,000 రూపాయలు రెమిషన్ యిచ్చారట! ("కల్ల పట్టిమాట!! అనిసభలో కేకలు) ఇకసామూహిక భూముల విషయం. స్మశానములు కలుపుకొని, విరిగిపోయే నదిపద్దున 3 గజముల వెడల్పు పీలిక ఒకటివదలి కంచెవేయించారు, పుంతలలో రోడ్లు వేయుటక్కు పంచాయతీబోర్డును కొంతకాలం ఆటంకపరచిరి. చెరువుల ఆక్రమణలో వీరిదే అందెవేసినచేయి. స్వంత శేరీలలో ఆదాయం, ఖర్చులుపోను 8 బస్తాలలగాయతు 10 వరకు మాత్రమే వస్తాయట, మరొకచోట వారే ప్రశ్నలకు జెవాబు చెపుతూ, యకరమునకు 18 లగాయతు 20 బస్తాలవరకు పండుతుందనీ, ఖర్చులు మాత్రం 10 లేక 15 రూపాయలు మాత్రమేననీ, సెలవిచ్చారు. భూమితనఖా బ్యాంకులో రూ 50 వేలు, ఇతర చోట్ల రూ. $1\frac{1}{2}$ లక్షలూ, రైతుల ఋణంఉంటే రూ. 20 వేలు మాత్రమే ఋణంవున్నదనీ రాణీదారు గారు చెప్పారు. స్వంతశేరీల వల్ల రైతులకేమీ యిబ్బందిలేదన్నారు. (వెంటనే సభలోనుండి ఒకముసలిరైతులేచి "బాబూ! నాకు 4 కుంచముల భూమివున్నది. ఎస్టేటు వారు పుంతత్రోవకట్లువదలి చేనుకు మధ్యగా ఒకత్రోవవేసి, తమశేరీ దూడలను తోలుతూ, చేను అంతా పాడుచేయుచున్నా" రని గోలపెట్టెను) రైతుల భూములను అమ్మమని బలత్కారంచేసి, శేరీలో చేర్చుకొన్నారని మరొక రైతుచెప్పెను.

ఇట్టి బూటకపు సాక్ష్యమును అల్లి, జమీందార్లు—వారి ఏజంట్లు ఏవిధంగా కాంగ్రెసు ప్రభుత్వాన్ని దగాచేయదలచికొన్నదీ పట్టాభిరామయ్యగారు వివరించారు.

★ ★ ★

కృష్ణాజిల్లా జమీందారీ ఈనాందారీ రైతు మహాసభ

పై మహాసభ నూజివీడుతాలూకా ఆకిరెపల్లి గ్రామంలో 8—1—1939 వ తేదీని ఉదయం 10 గంటలకు జరుగును. ఆహ్వానంగానూ ప్రారంభోపన్యాసకులుగాను డి. శ్రీనివాసయ్యంగారు చిత్తూరు జిల్లా కాంగ్రెసు సంఘకార్యదర్శి అధ్యక్షులుగాను ఉందురని కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలియజేస్తున్నారు.

★ ★ ★

కృష్ణాజిల్లా రైతులకు హెచ్చరిక.

కృష్ణాజిల్లా కలెక్టరుగారి ఉత్తరువు ప్రకారం 49-వ ఫసలీకి పసుపు, చెరకు వగైరా తోటపైరులకు నీరుకావలసిన రైతులందరూ 15-1-1939-వ తేదీలోగా నీటి దరఖాస్తులు పెట్టుకోవలసినదని హెచ్చరించుచూ, శ్రీ కామినేని వెంకటప్పయ్యగారు (జిల్లా రైతుసంఘాధ్యక్షులు) ప్రకటించుచున్నారు.

★ ★ ★

అగ్రహారందార్ల అక్రమాలు.

నర్సారావుపేట తాలూకా కొప్పవరపుపాలెం అగ్రహారంలో రైతులకూ అగ్రహారందార్లకూ మధ్య 1936 నుంచీ తగాదాలున్నాయి. ఈనాం చట్టం వచ్చిన వెంటనే రైతులపై అగ్రహారందార్లు ఇంజక్షన్ దావావేశారు. ఇప్పటికీ ఆదావా మునసబుకోర్టులో అలాగే వుంది. తరువాత అగ్రహారందార్లు కొందరు తుంటరులను చేరదీసి

(మిగతా 22 వ పేజీలో)

నేటి ప్రపంచం

(13 వ పేజీ తరువాయి)

జపాను తన కోర్కెలను నిరాకరించడం వల్ల యునైటెడ్ స్టేట్సు చైనా విషయము ఆఖరి మాటగా తన కోర్కెలను తెలియ జేసింది.

(1) చైనాలో అమెరికా దేశస్థుల రాక పోకలకు. పనులకు అడ్డంకులు కల్పించడము. అమెరికా లాభాలకు కావలయునని నష్టము కల్గించడమే.

(2) మారకముపై అధికారము. టారిపుల పెంచడము. చైనాలో జపాను పరిశ్రమలకు మోనోపలి (గుత్తాధికారము) ఇవ్వడము. అన్యాయము. తగిన కారణములేదు. అంతర్జాతీయ ఒడంబడికలకు వ్యతిరేకము. ఈవిధంగా చైనాలోని తమ హక్కులను మరేదో దేశము వచ్చి భగ్నపరిస్తే ఒప్పుకోము.

(3) తూర్పు ఆసియాలో నూతనాధికారాన్ని స్థాపించాలన్న జపాను కోర్కెను పూర్తిగా నిరాకరించుచున్నాము. చైనాలో మా హక్కులేవీ వదులుకోము.

(4) జపానుతో రాయబారాలు జరుపుటకు అభ్యంతరములేదు. కాని ప్రతిదేశానికి చైనాలో వర్తక వ్యాపారము చేసుకోవడానికి స్వేచ్ఛ. సమాన అవకాశాలను లేకుండా చేయడానికి పూనుకునేది సహించము.

బ్రిటను ఈలాంటి నోటు ఏమీ జపానుకు పంపించకపోయినా, జపాను విదేశాంగమంత్రి అరితాతో సంభాషణలు సాగిస్తూ వుంది.

జపాను అమెరికా బ్రిటను హక్కులను గౌరవించి అంగీకరిస్తే చైనాతో సంధి కుదరడానికి ఇది రెండుమాసాలలో కావచ్చు. చైనాలో కుమింటాంగ్ అధికారులు రోజుకు రోజుకు ప్రజల మద్దతుకోల్పోతూ కమ్యూనిస్టు పలుకుబడికి లొంగిపోతున్నారు. సాధ్యమైనంత త్వరగా సంధి చేసుకోవాలనే ఆతురత కలుగుతూ ఉంది సోవియటు యూనియను చైనాకు పూర్తిగా సాయము చేస్తున్నా బ్రిటను, అమెరికా లందరూ పైనే చైనాప్రభుత్వము మొగ్గుతూ ఉందని టైమ్సు విలేఖరి వ్రాస్తున్నారు. చైనాను వెళ్ళిన దాదాపు మైళ్ళు దూరములో పోరాటం చేస్తున్నలు ప్రజలు కూడా వ్రాస్తున్నారు. చైనాలో సంధి మాటలు సాగుతున్నట్లు వదంతు లున్నాయి. ప్రజలందరూ దానికి వ్యతిరేకంగా ఉన్నారు. ఐదుగురు చైనా ఉద్యమం. జపానుతో సంధి చేసుకుంటే కమ్యూనిస్టులుమాత్రమూ సహించరు. అప్పుడు చైనాలో అంతర్యుద్ధము ఆరంభ మవుతుంది. ఆ సమయములో నిజంగా చైనా స్వాతంత్ర్యానికి పోరాడుతూవున్న కమ్యూనిస్టులు పెద్దలను వైద్యులతో సహా చేసుకొని దుష్టుడు వైపు ఉంటారు వాంగుచెయ్యిడు ఉద్యమానికి వ్యతిరేకమవుతుంది. అందుచేత ముందుగానే జాగ్రత్తపడవలసి వచ్చింది. తాను కమ్యూనిస్టుల 8 వ రూట్ ఆర్మీలో చేరడానికి వెళ్ళుచున్నానని వ్రాశాడు.

వాంగుచేవు సంధి సంభాషణలు విఫలమవు ప్రకటించాడు. 1½ సంవత్సరము యుద్ధము చేయడము. జపాను లొంగిపోవడానికి. కాదు ప్రకటించాడు. కాని కుమింటాంగువారి ఉపాధ్యక్షుడు వాంగ్‌చింగ్‌వై ఆకస్మికంగా హనాయిగు (ఫ్రెంచిఇండోచైనా)కు వెళ్ళాడు. అక్కడ నుండి వెంటనే జపానుతో సంధి చేయడం మంచిదని ప్రకటించాడు. జపాను పత్రికలన్నీ అతనిని అభినందించాయి. కాని కొమింటాంగ్ అతని పార్టీనుండి వెడలగొట్టింది.

బ్రిటీషు ప్రభుత్వము చైనాలో జపానుకు అనుకూలమైన సంధిని జపాను తన హక్కులను గుర్తిస్తే కుదిర్చటానికే ప్రయత్నిస్తూ చైనాకు, మానవజాతికి ద్రోహము చేస్తూఉంది

కాని చైనా దేశీయులు తమ పోరాటాన్ని సాగిస్తూనే ఉన్నారు షాన్సీ రాష్ట్రములో గోరిల్లాయుద్ధాన్ని కమ్యూనిస్టు సేన సాగిస్తూనేఉంది. బర్మాగుండా చైనాకు విరివిగా ఆయుధాలు పోవుటకు రాస్తాలు, రైలు మార్గాలు వేయబడుతున్నాయి. జపానుకూడ 110 లక్షల సవరనులను యుద్ధానికి మునుపటికన్న అధికంగా ఖర్చుపెట్టుతూ ఉంది. చైనాలో రయిళ్ళ మార్గాలలో తదితర ట్రాఫికును ఆపి సైన్యాన్ని పంపుతూ ఉంది. చుంకింగ్ (చైనాయొక్క ముఖ్య పట్టణము)పై కూడ బాంబుల వేస్తూ ఉంది.

పాలెస్టయిను

బ్రిటనుకు వ్యతిరేకంగా పాలెస్టయినులో కూడ పోరాటము సాగుతూ ఉంది. అరబ్బులు తిరిగి జనరలుస్ట్రయికు చేశారు. సైనిక దళాలు ఇండ్లు సోదాలు చేయడము, అనేక గ్రామాలలో ఇండ్లను నాశనము చేయడము దీనికి కారణము. నాజీ పత్రికలు వ్రాస్తున్నట్లు "పాలెస్టయినులో బ్రిటిషు వారవలంభిస్తూ ఉండే క్రౌర్యము నమ్మ దగనంత ఘోరంగా ఉంది. కేవలము పశుత్వమే తాండవిస్తూ ఉంది. బ్రిటిషు పత్రికలు అప్పటి క్రౌర్య పరిపాలనుగూర్చి ఏమీ వ్రాయడములేదు. ఇంగ్లండుకు అవసరము వచ్చినప్పుడు పవిత్రమైన పత్రికా స్వాతంత్ర్యాన్ని గూర్చి అడిగేవారేలేరు."

అరబ్బులకు ప్రధాన పత్రికలను బ్రిటీషు ప్రభుత్వము ఇప్పుడు మూసివేసింది. యస్సిన్ జహల్లార్, అరబ్బు సంరక్షణ పార్టీకి చెందిన వ్యక్తిని విప్లవకారులు కాల్చి చంపారు. అరబ్బులు బ్రిటిషువారిని ప్రస్తుతం సంరక్షణ పార్టీవారు ఉండను కొన్ని రోజుల్లో జరుపుతున్న ఆందోళన ఖండించేవాడు. "బాయాతిపోవిర్" అనే బ్యాంకుమానేజరును అరబ్బులు పట్టుకుపోయారు డబ్బు తీసుకొని విడిచిపెట్టేశారు. విడుదలయిన పిదప తన్ను అరబ్బులు చాల మర్యాదగా చూచారని ప్రకటించాడు.

పెరూ

శాంతికాముకులకు నూతనోత్సాహమిచ్చే ఘటన మరియొకటి ఈవారములో జరిగింది డిసెంబరు 15-వ తారీఖున దక్షిణఅమెరికాలో పెరూలో వామపక్షపు ప్రభుత్వము వచ్చింది. అనేకమంది ప్రభుత్వోద్యోగులను. సైనిక ఆఫీసర్లను తొలగించివేసింది. ప్రభుత్వ శాఖలకు అధికారులుగా ఉన్నవారినందరిని బదాయించారు. శాశ్వతంగా ఉండే ఉపమంత్రులను తీసివేసి క్రొత్తవారిని పెట్టుతూ ఉంది. విదేశాలలోని రాయబార వర్గాలలోని రాయబారాలలో నూటికి 75 మందిని తొలగించి వేస్తూ ఉంది.

స్పెయినులో పాపులర్‌ఫ్రంటు ప్రభుత్వము వచ్చినప్పుడు వారిప్పుడు ఉద్యోగులను తొలగించక పోవడము వల్లనే నేడు 2½ సంవత్సరాలనుండి అంతర్యుద్ధానికి గురియై ఉంది. దీని అనుభవము పెరూ నేర్చుకుంది. ముందుగనే జాగ్రత్త పడుతూ ఉంది.

ప్రపంచ గొంటికి చైనా, స్పెయినుల స్వాతంత్ర్య రక్షణము. మనముకూడా బ్రిటిషు ప్రభుత్వముతో తీకోవలసి ఉంది. ఫెడరల్ రాజ్యాంగ విధానాన్ని భగ్నము కావించడానికి పోరాటము ఆరంభించాలి. మన మంత్రులు. ఈపరకు బ్యూరాక్రటిక్ అధికారుల తొలగించలేక పోయినా వారిని పొగడడము, సమర్థించడమూ మానడం పెరూ ప్రభుత్వాన్ని చూచైనా నేర్చుకుంటారా?

రైతులోకం

(ప్రక్క పేజీ తరువాయి)

రైతుల చేలలోని పైరులు కోయించారు. కొల్లాట జరిగింది ఆరుగురు రైతులకు కోర్టువారు అన్యాయంగా రు 300 లు జరిమానా విధించారు 1937 డిసెంబరులో రైతులు అగ్రహారందార్లకు పట్టానోటీసు లిచ్చారు. 1938 మార్చిలో ఇద్దరు రైతులు పట్టాదావాలు వేశారు. ఇవి జరుగుతూ ఉండగానే, 40 యకరములలో షుమారు రు 1000 ల విలువగల పైరును కోసుకొని తీసుకు వెళ్ళినారు అగ్రహారందార్లు. రైతులు సబ్ ఇన్‌స్పెక్టరుగారికి రిపోర్టుచేయగా అగ్రహారందార్ల పొలాలు ఊరకనే వచ్చినా అని బెదరించి రైతులను పంపివేశారు. అక్టోబరులో కొందరు రైతులు తమ పొలాలకు వెళ్ళుతూంటే, తుంటరులు వారిని కొట్టారు. పోలీసువారు ఎట్టి విచారణ చేయలేదు. దానిపై, రైతులే కొందరిమీద క్రిమినల్‌కేసులు పెట్టారు.

వీళ్ళలో అగ్రహారందార్లు.

గొడ్లను తోలి, చెట్లుకొట్టి, చట్ట విరుద్ధంగా నడచుచున్నారు. కొంతమంది రౌడీలను అగ్రహారందార్లు పోషించుచున్నారు. పోలీసులు మాత్రం యింతవరకూ ఎట్టి చర్యతీసుకొనలేదు. అని శ్రీ గిరిరాజు సత్యనారాయణగారు వ్రాయుచున్నారు.

* *

ప. గో. జిల్లా జమీన్, ఈనాం, మొఖాసా రైతు మహాసభ,

పై మహాసభ 7-1-1939 శనివారం మధ్యాహ్నం 1 గంటకు చింతలపూడి తాలూకా, ధర్మాజీగూడెంలో జరుగుననీ, శ్రీ ఒడ్డిపూడి వెంకట నారాయణ రెడ్డిగారు, ఎం. ఎల్ ఏ. అధ్యక్షులుగాను, శ్రీ సుంకర సూర్యనారాయణ గారు, బి. ఏ. ప్రారంభోపన్యాసకులుగాను, వస్తారనీ, తెలియజేయ బడినది.

* * *

పిఠాపురం ఎస్టేటులో జబర్దస్తీలు

29-12-38 వ తేదీని పిఠాపురం ఎస్టేటు రాజేదారుగారున్నూ, ఇద్దరు ఎస్టేటు ఇన్‌స్పెక్టర్లున్నూ, సుమారు 20 మంది యితర గ్రామాంజనముతోను, ఇద్దరు పోలీసు కానిస్టేబిల్సుతోను దుళ్ళగ్రామం వచ్చి, యీ సంవత్సరం రైతు లీయవలసిన పన్ను వెంటనే చెల్లించక తప్పదన్నారు. వారంరోజులు వాయిదా యిప్పించమని ఎంత కోరినను, వీలులేదన్నారు. ఇళ్ళ వద్దకువచ్చి, తలుపులు బద్దలుకొట్టి, ఇంటిలో ఉన్న సామాను వీధిలో పారవేయించినారు నోటీసులుగాని, వారంట్లుగాని, ఏవి అడిగినా, చూపించవలసిన అగత్యం లేదన్నారు. తిరిగి మర్నాడు వచ్చెదమని చెప్పి వెళ్ళిపోయినారు. పట్టుమొత్తం యావత్తూ, ఒక్కసారిగా, ఇస్తేనే గాని వీల్లేదని బాధించుచున్నారు. ఈసంగతులు రివెన్యూ మంత్రిగారికిన్నీ, జిల్లా కలెక్టరుగారికిన్నీ, జిల్లా పోలీసు అధికారికినీ, టెలిగ్రాముల ద్వారా తెలియపరచు కొన్నారు. అని శ్రీ చిక్కాల రామస్వామిగారు. యు. వెంకట్రాముడుగారు తెలియజేస్తున్నారు.

రాయలసీమ సభలు

(20 వ పేజీ తరువాయి)

లవారు తీర్మానించారు. కాని, మదరాసు—హైదరాబాదు ప్రభుత్వాల మధ్య యీమధ్య జరిగిన ఒడంబడిక షరతులేవో, ఎప్పుడు స్కీమును ప్రారంభిస్తారో, అందుకై ప్రజలు యిచ్చుకోవలసిన పన్నుభారం ఎంతో—యీ విషయాలు వెంటనే ప్రకటించ వలసిందని ప్రభుత్వాన్ని అడగడానికి రెండు సభలవారికి ధైర్యం చాలక పోయింది. మంత్రులకెక్కడ కోపం వస్తుందోనని ప్రొద్దుటూరువారు, గవర్నరుకు ఎక్కడ కోపము వస్తుందోనని ఆదోనివారు, కాబోలు!

రాయలసీమ కాటకం.

అన్నింటికన్న విచారకరమైన విషయం ఏమంటే, "రాయలసీమ సభల"లో రాయలసీమ ప్రజాబాహుళ్యముయొక్క సమస్యలేవో చర్చించనేలేదు. ఈ యేడు పంటలుపండక రెండు మూడు జిల్లాలలో కరవువ్యాపించిన విషయం అందరికీ తెలిసినదే. చిత్తూరు మొదలైన యితరజిల్లాలలోకూడ యించుమించు అట్టిపరిస్థితులే ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. అట్టి ప్రాంతాలలో, ప్రభుత్వం-జమీందార్లు రైతులకు ఈయేటికి రెమిషను యిప్పించవలసియున్నది. అట్టి తీర్మానం ఏసభలోనూ ప్యాసైనట్టుతోచదు. తరువాత, జమీందారీ విచారణకమిటీవారి నివేదిక ఎంతవరకు రైతులకు అనుకూలమో, ఎంతవరకు కాదో, చర్చించలేదు పోనీ రిపోర్టును ప్రకటించిన ప్రకాశం కమిటీని అభినందించనైనాలేదు. ఈ ఒక్క విషయాన్నిబట్టి తెలుసుకోవచ్చు, ఇట్టి "రాయలసీమసభలు" పేద ప్రజల కష్టాల్ని గురించి ఎంతశ్రద్ధతీసుకొంటున్నాయో!

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం పనికిరాదనే ఆంధ్రుడు నేడు ఉండడు. కాని, ప్రజాసామాన్యానికి కట్టగుడ్డ, తినతిండి, ఉండాలంటే నీటి సదుపాయాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మించాలి. అందుకై నాయకులు ఆందోళన చేయాలి. అంతేగాని, పోటీగా సభలు. సమావేశాలు ఏర్పాటుచేసి ప్రజల దృష్టిని ప్రధానసమస్యల నుంచి మరలించకూడదు.

ఆంధ్ర రాడికల్ లిటరేచర్ సెల్లింగు డిపో,
గుంటూరు

1 రు. రుసుము— డిస్కౌంటు 25%

రాజకీయ గ్రంథాలన్నీ దొరుకును

ఏజంట్లు:—

1 సిటీ స్టూడెంట్సు ఎంపోరియం, గుంటూరు	8 ఎం. ఆర్. మూర్తి, [illegible]
2 సి. హెచ్. రాధాకృష్ణమూర్తి, తెనాలి	9 పి. గోపీనాథం, బాపట్ల
3 ఆర్. మహాదేవ్, హైదరాబాద్	10 ఎం. వీరభద్రరావు, సత్తెనపల్లి
4 ఎం. వి. సుబ్రహ్మణ్యం, నెల్లూరు	11 పి. వి. అప్పలరాజు, నందిగామ
5 వెంకట రంగా & కో, బందరు	12 కె. సుబ్బరాజు, పాలకొల్లు
6 శ్రీ జయలక్ష్మీ ఫ్యాన్సీ మార్టు, బెజవాడ	13 యస్. వి. రావు, విజయనగరం
7 సి. సి. సుబ్బయ్య, [illegible]	14 పి. శ్రీరామమూర్తి, ఏలూరు

సి. వి. సారథి,
మేనేజరు.

గ్యారంటీగల వెండిసామానులు
బంగారువస్తువులు దొరకుచోటు
పెందోట వెంకటరత్నం
తెనాలి.
P.V.R. రిజిష్టర్డు.
స్థాపితము 1920.

విజయసింధూరము
రిజిష్టర్డు
స్త్రీల హిష్టీరియావ్యాధిని, తెల్లబట్ట, ఋతువ్యాధులు క్షయ, నరముల బలహీనత, నడుమునొప్పి, కాళ్లులాగుటను, శీఘ్రకాలములో అద్భుతంగాపోగొట్టి, బలము నుగలుగజేయును.
కేటలాగు, సలహా ఉచితము.
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు

"కొండడు"
ఉంగరములు లోలకులు
FAMOUS FOR EVERLASTING COLOUR
నల్లపడక ఎల్లప్పుడు శౌరివలె యుండును
దొరుకుచోట్లు
సిటీ ఫ్యాన్సీమార్టు, మెయిన్ రోడ్.
స్టేషనరీమార్టు, అరండల్ పేట.
గుంటూరు.

రెండు. మేల్కొలుపును. మోక్షము నిచ్చునవి! తప్పక చదువుడు.

గ్రంథ రాజములు

ఆరోగ్యము ! ఆనందము !! తప్పక ఐశ్వర్యము నిచ్చును !!!

భగవస్మృతి (మూడు భాగములు) బొమ్మలతో	0—7—0
గీతామృతము (వచనము) 164 పేజీలు	0—2—0
జీవిత రహస్యము జీవుని మహిమ (వచనము)	0-5—0
జ్ఞానామృతము (అన్ని మతముల్లోని సారము)	0-6—0
ధ్యానామృతము ([illegible] శ్లోకములు)	0-3—0
భక్త బృందావనము ([illegible])	0-2—0
అంజలి (ప్రార్థన గీతములు) [illegible]	0—2—0
భగవద్గీత పూర్తి శ్లోక తాత్పర్యములతో	0—3—0
భగవద్గీత ప్రతి శ్లోకమునకు పూర్తి వచనము	0—2—0
శ్రీ రమణ మహర్షి జీవితము (వచనము)	0—3—0
శ్రీ వివేకానందస్వామి జీవితము (డిటో)	0—3—0
సంధ్యావందనము (టీకా తాత్పర్యములతో)	0—4—0

డబ్బు ముందుగా పంపువారి పోస్టు ఖర్చులు మేమే భరింతుము పూర్తి కేటలాగుకు యీ క్రింది అడ్రసుకు నేడే వ్రాయుడు.

సుందరరాం అండ్ సన్స్.
బుక్ సెల్లర్సు, తెనాలి.

ఆరోగ్యసుధ

సమస్త రోగ నివారణ [illegible]

[illegible] వ్యాధులను [illegible]

సీసాకు 1 కి రు 4-0-0 లు

సర్వసుధ

[illegible] శ్రీ [illegible]

1 సీసా 60 మాత్రలు రు 10-0-0 లు

N B:- ఇంకను 250 రకముల ఔషధములును. [illegible] ఆయుర్వేద గ్రంథములును [illegible].

శ్రీహరి కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ.

[illegible]

హీట్ కిల్లర్

[illegible]

శ్రీరామకృష్ణా ఆయుర్వేద ఫార్మసీ
విజయనగరము.

[illegible]

20 మా॥ కి 1—0—0

[illegible] ఫార్మసీ, పాలకొల్లు.

చదువ వలసిన హిందీ వార పత్రికలు

నయా హిందూస్థాన్ అలహాబాద్. సం॥ చందా 2—0—0.

జనతా బంకీపూరు, పాట్నా. సం॥ చందా రు 3—0—0.

జమీందారీ
రైతుల హక్కులకై
పోరాడు
నవశక్తి

నవశక్తి

కార్మిక, కర్షక
రాజ్యం
కావాలంటుంది
నవశక్తి

Published by M. Chandrasekhara Rao
Printed by Tummala Venkata Ramiah } **at Navasakti Press, Governorpet, Bezwada.**

END OF ISSUE